తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

8-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 339, పేజీలు : 10+4 వెల : 8.00


మెయిల్ గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

వారణాసి నుంచి డిబ్రూగఢ్‌కి రివర్ క్రూయిజ్ 5లో

జల్లికట్టుకు తమిళనాడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

# ఉపాధి హామీలో నిత్యం పని

## ● రికార్డు స్థాయిలో ఉపాధి హామీ పనులు ● 6,396కుపైగా ప్రాంతాల్లో మట్టిరోడ్లు ● 5,000కుపైగా అంతర్గత రహదారులు ● 500లకుపైగా గ్రామాలో పార్కులు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పేదలందరికి ఉపాధి హామీ పరిధిలో కూలీలకు నిత్యం పనికల్పించేందుకు కృషిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన కాలాల్లో రికార్డు స్థాయిలో నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించింది. స్థానిక ప్రజలకు శాశ్వత అవసరాలకు ఉపయోగపడేలా ఆస్తుల కల్పన దిశగా పేదలకు పనులు కల్పిస్తోందని స్పష్టం చేసారు. ఇప్పటికే ఉపాధి హామీ పనుల కల్పనకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.

ఉపాధి పనుల్లో భాగంగా ఈ ఆర్థిక ఏడాది నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 600లకు పైగా గ్రామాల్లో కొత్తగా ఆట స్థలాలను తయారు చేశామన్నారు. 500కిపైగా గ్రామాల్లో పార్కులు ఏర్పాటు చేశారు. 6,396 పైగా ప్రాంతాల్లో మట్టి రోడ్లు.5,007 చోట్ల అంతర్గత రోడ్డు పనులు చేశారన్నారు. ఉపాధి హామీపథకంద్వారా పనులు చేసుకోవడం ద్వారా 46.71 లక్షల కుటుంబాలు రూ.5,084 కోట్ల మేర వేతనాల రూపంలో లబ్ది పొందారు. ఇంకా అనేక మందికి ఈ పథకంలో వేతనాలు లభిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఈస్థాయిలో ఎప్పుడు పనులు కల్పించలేదని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వెల్లడించారు. లాక్‌డౌన్ సందర్భంలో పెద్ద ఎత్తున పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు తిరిగి వచ్చిన 3,85,625 కుటుంబాలకు చెందిన 6,27,989 మందికి పనులు కల్పించడానికి వీలుగా కొత్తగా జాబ్ కార్డులు మంజూరు చేశారు.ఈ క్రమంలోనే జగనన్న కాలనీలు, ఇళ్ల నిర్మాణ పనుల్లోను ఉపాధి కూలీలకు పనులు కల్పిస్తామన్నారు.

ప్రతి పేదవాడిలోను తనకంటూ ఒక ఆస్తిగా ఇల్లు ఉందనే ఆత్మస్థయిర్యాన్ని ప్రభుత్వం కలిగించాలన్నారు. వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్న నిర్దిష్ట వ్యవధిలో వాటి నిర్మాణం పూర్తి కావాలన్నారు.ఇళ్ళ నిర్మాణం ద్వారా ఉపాధిహామీ కింద కూలీలకు నిత్యం పని ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ గృహవసతి, జగనన్న కాలనీల నిర్మాణ కార్యక్రమాల అమలులో విషయంలో అధికార యంత్రాంగం అంకిత భావంతో పనిచేయాలన్నారు.పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా నమూనా ఇంటిని ప్రభుత్వం ప్రతి జగనన్న కాలనీ దగ్గర అందుబాటులో ఉంచుతుంది. గతంలో న్యాయపరంగా సమస్యల కారణంగా కొన్ని ఇబ్బందులు ఏర్పాడ్డాయి.ఈ క్రమంలో ఇళ్ల నిర్మాణాన్ని ఆదర్శనీయంగా చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి సూచిస్తున్నారు. జగనన్న వసతి గృహ నిర్మాణాల్లో పాలుపంచుకునే క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి డివిజినల్ స్థాయి అధికారుల వరకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను ఈ సందర్భంగా అమలు చేస్తోంది. 'నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు' పథకం కింద రాష్ట్రంలో మొదటి విడత 15.60 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతుంది.ఈ ప్రక్రియలో గ్రామ సచివాలయ సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే పలు సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు. అందుకు అనుగుణంగా ≫2




# పాక్‌లో విద్యుత్ సంక్షోభం

## నానాటికీ క్షీణిస్తున్న ఆర్థిక వృద్ధి

**ఇస్లామాబాద్, జనవరి 7:** పాకిస్థాన్‌నిపుడు కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. విద్యుత్‌ను ఆదా చేయడం కోసం పాక్ ప్రభుత్వం 'త్వరగా నిద్రపోవాలి, త్వరగా మేల్కొనాలి' అనే విధానాన్ని తమ దేశ ప్రజలకు సూచించింది. అందుకు అనుగుణంగానే విద్యుత్ వాడకంపై తీవ్ర ఆంక్షలు విధించింది. సహజంగా లభించే సూర్యరశ్మిపై ఆధారపడి జీవనం సాగించాలని ప్రజలకు సూచిస్తోంది. మంత్రివర్గ సమావేశాల్లోనూ కరెంట్ బల్బు వెలిగించుకోలేని దుస్థితికి ఆ దేశం చేరుకున్నదంటే పరిస్థితిని ఊహించుకోవాల్సిందే.

మార్కెట్లను రాత్రి 8..30వరకు, వెడ్డింగ్ హాల్స్‌ను రాత్రి 10 గంటల వరకల్లా మూసేయ్యాలని పాక్ ప్రభుత్వం ఇటీవలే ఆ దేశ ప్రజలను ఆదేశించింది. ఇలా చేయడం వల్ల రూ.6000 కోట్లు ఆదా అవుతుందని తెలిపింది. అంతేకాదు, ఇన్‌క్యాండెసెంట్ బల్బుల వాడకం వల్ల విద్యుత్ అధికంగా ఖర్చవుతుందని భావించిన ప్రభుత్వం.. వాటి తయారీని ఫిబ్రవరి 1 నుంచి, ఇన్ ఎఫిషియెంట్ ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో మరో రూ.2200 కోట్లు ఆదా అవుతుందని పేర్కొంది. తమ దేశ ప్రజలకు ఈ ఆదేశాలు జారీ చేసిన పాక్ రక్షణమంత్రి ఖవాజా అసిఫ్..తాము కూడాస్వీయనిబంధనలు పాటిస్తున్నామని చెప్పారు. మంత్రివర్గ సమావేశాన్ని సూర్యుని వెలుగులో నిర్వహించామని, విద్యుత్ దీపా ≫2

# విద్యాసంస్థల్లో గంజాయి అమ్మకాలు

## మత్తులో తూలుతున్న విద్యార్థులు



**కందుకూరు(నెల్లూరు), జనవరి7, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కొందరు గంజాయికి బానిసగా మారారు. విక్రయదారులు వారికి ఎరవేసి చిన్న ప్యాకెట్ల ద్వారా విక్రయిస్తున్న విషయం వెలుగు చూసింది. స్కూలు విద్యార్థులు పసితనంలోనే మత్తు పదార్థాలకు బానిస కావడం గగురుపాటు కలిగిస్తోంది. శనివారం ఈ విషయం బయటకు పొక్కడంతో స్వయంగా పోలీసులు రంగంలోకి దిగారు. గత కొన్నేళ్లుగా చెడు వ్యసనాలకు అలవాటు పడిన కొంతమంది విద్యార్థులు సిగిరెట్లు, పాన్‌పరాగ్, గంజాయితో తూలుతున్నారు. ఆటస్థల ప్రాంగణం దుర్వాసనకు నిలయంగా మారింది. ఇదిలా ఉంటే కందుకూరులో ర్యాగింగ్ భూతానికి ఓ విద్యార్థి ఇటీవలే మృతిచెందినట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా చెబుతున్నారు. ఓ విద్యార్థి అనారోగ్యం కారణంగా రోజూ ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నట్లు తెలియవచ్చింది. మరో విద్యార్థి మత్తుకు బానిసై విద్యార్థిని తరుచూ ర్యాగింగ్ చేస్తూ వచ్చారు. ఇది తెలుసుకున్న ఉపాధ్యాయులు మందలించడం కూడా జరిగింది. ఒక రోజు ఆ విద్యార్థి పాఠశాల ఆవరణలో ఉన్నప్పుడు అల్లరిచిల్లరగా వ్యవహరించే ఒకరు ఆటపట్టిస్తున్న సంద ≫2

# ఎపిపిఎస్సీ గ్రూప్-2 సిలబస్, పరీక్ష పేపర్లలో మార్పులు

## గ్రూప్-1లో అదనంగా 19 పోస్టుల భర్తీ

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-2 సిలబస్, పరీక్ష పేపర్లలో మార్పులు చేసింది.ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్క్రీనింగ్ టెస్టును 150,మెయిన్ పరీక్షను 300 మార్కులకు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు స్క్రీనింగ్ టేస్టును 150,ప్రధాన పరీక్షను మూడు పేపర్లుతో నిర్వహించారు. మొత్తం 450 మార్కులు ఉండేవి. ఆర్దిక శాఖ జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి స్క్రీనింగ్ టేస్టులో జనరల్‌స్టడీస్‌కు150 మార్కులు.

మెయిన్స్ పేపరు-1లో ఎపిచరిత్ర, భారత ≫2

# ఢిల్లీ లిక్కర్ స్కాం నిందితుల కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల కస్టడీని ఈ నెల 28వ తేదీ వరకు పొడిగిస్తూ ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. నిందితుల కస్టడీ ముగియడంతో వీరిని న్యాయస్థానం వర్చువల్ ద్వారా విచారించింది. అనంతరం ఈ కేసులో నిందితులుగా వున్న విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రా రెడ్డి, బినోయ్ బాబుల రిమాండును కోర్టు పొడిగించింది. కాగా ఈ కేసులో ఆర్థిక అంశాలపై విచారిస్తున్న ఈడీ శుక్రవారం నాడు 13,567 పేజీల అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. వంద కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలపై ఆధారాలను ఇందులో ఈడీ పొందుపరిచింది. ఇందులో 12 మంది పేర్లను ఈడీ ప్రస్తావించింది.






శనివారం న్యూఢిల్లీలో ఏడోవిడత డిజిటల్ ఇండియా అవార్డులను ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# పాక్‌లో విద్యుత్ సంక్షోభం

లను వెలిగించలేదని ఆయన పేర్కొన్నారు. రాత్రి 8 గంటలకెల్లా మార్కెట్లను మూసేసిన ప్రాంతాల్లో జనాభా పెరుగుదల తక్కువగా ఉన్నదంటూ సరదా కామెంట్లు కూడా చేశారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు స్వయం కృతాపరాధాలతో పాక్‌ను ఈ దుస్థితికి నెట్టాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. 23 కోట్ల జనాభా ఉన్న ఆ దేశాన్నిప్పుడు నిత్యావసరాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రధాన నగరాల్లో గోధుమ పిండి, చక్కెర, నెయ్యి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో నిత్యావసరాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోలేని దుస్థితికి ఆ దేశం నెట్టబడింది.

# సంక్రాంతి సెలవుల్లో మార్పులు

## విద్యాశాఖ తాజా ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం తాజాగా సంక్రాంతి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే ప్రకటించిన సంక్రాంతి శెలవుల షెడ్యూల్లో మార్పులు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.ఏపీ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 12 నుంచి 18వ తేది వరకు శెలవులు అమలులో ఉంటాయి.పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ తెలిపిన వివరాలను అనుసరించి గతంలో 11వ తేదినుంచి 16వ తేది వరకు మాత్రమే శెలువు ప్రకటించారు. ఈ అంశంపై విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది అధి గమనించిన ప్రభుత్వం సెలవుల్లో మార్పులు చేయ నిర్ణయించుకుంది. ఇదే సమయంలో ఉపాధ్యాయ సంఘాలు పాఠశాల విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు విజ్ఞప్తి చేసారు. బొత్స విషయాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సెలవులను 12 నుంచి 18 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాఠశాలలు ఈ నెల 19న పునఃప్రారంభమగుతాయి.సంక్రాంతి అద నంగా ఒక రోజు సెలవు ప్రకటించిన కారణంగా మరో రోజున సెలవుదినాన్ని పని దినంగా వాడుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో శెలవులు రానున్న నేపథ్యంలో పలు పాఠశాలల్లో విద్యార్ధినిలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

# ఉపాధి హామీలో నిత్యం పని

ప్రభుత్వ యంత్రాంగం అన్ని వర్గాలను చేపట్టింది. గ్రామ, వార్డు వాలంటీర్లు, సంక్షేమ, విద్య అసిస్టెంట్, వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వార్డు సౌకర్య (ఎమినిటీస్) కార్యదర్శుల పాత్ర, బాధ్యతలు, విధులపై ప్రత్యేకంగా శిక్షణ ప్రభుత్వం ఇస్తోంది. లబ్ధిదారుని వివరాల నమోదుతో పాటు ఇండెంట్, మెటీరియల్ సరఫరా, ఎం బుక్ రికార్డింగ్, చెల్లింపులు, సిఫార్సు వంటి కీలక బాధ్యతలు వీరికి అప్పగించనున్నారు. క్యూఆర్‌కోడ్‌తో లబ్ధిదారుల వివరాలు తెలిసేలా గృహ నిర్మాణ శాఖ చర్యలు చేపట్టింది. లబ్ధిదారుని ఇంటిపట్టా, లే అవుట్ పేరు, గ్రామ సర్వే నెంబరు, కేటాయించిన ప్లాట్ నెంబర్ వివరాలు ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే మంజూరైన స్కీము, ఇంటివిలువ, హౌసింగ్ ఐడి నెంబరు, జాబ్ కార్డు నెంబర్, లబ్ధిదారుని బ్యాంకు ఖాతాతో పాటు ఎంత బిల్లు చెల్లించారు... బిల్లు అయ్యేవైతే అందుకు గల కారణాలు, ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయనే వివరాలు తెలుసుకోవచ్చు. ఇంటి నిర్మాణానికి దశల వారీగా మంజూరు చేసిన మెటీరియల్‌తో పాటు నగదు చెల్లింపు వివరాలను లబ్ధిదారునికి ఇచ్చే పాసు పుస్తకంలో నమోదు చేస్తారు. బేస్‌మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, ఫినిషింగ్ స్థాయిలో బిల్లులు చెల్లిస్తారు. 90 రోజుల పని దినాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెల్లించే నగదు వివరాలు కూడా పొందుపరుస్తారు. లబ్ధిదారులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత సిబ్బంది ఫోన్ నెంబర్లు కూడా పాసు పుస్తకంలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు గృహ నిర్మాణ, సచివాలయ సిబ్బందికి కెపాసిటీ యూనివర్సిటీలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు గృహనిర్మాణ శాఖ అవసరమైన ఏర్పాట్లు చేసింది. వీటి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని తెలుసుకున్న సిఎం జగన్ మాట్లాడుతూ మనం ఇప్పటికే పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నామన్నారు. మన నిర్మిస్తున్న ఇళ్లు లబ్ధిదారులకు పూర్తి స్థాయి సౌకర్యాలను అందించే దిశలో ఉండాలన్నారు.ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఎటువంటి మాట రాకుండా లబ్ధిదారులు సంతృప్తి పడేవే దిశలో ఉండాలని ఆదేశించారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సహా ఇతర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలన్నారు. కాలనీలు సుందరవంతంగా ఉండే విధంగా లేఅవుట్లు ఉండాలన్నారు.

మనం తీసుకునే ప్రతి చర్యలోను ఒక స్పష్టత ఉండాలన్నారు..బస్ బేతో పాటు, సృజనాత్మకంగా బస్టాప్ కట్టమని గతంలోనే వివరంగా తెలిపినందున ఆ దిశలో అధికారులు చర్యలుండాలన్నారు. పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో దాదాపు 16వేలకు పైగా లేఅవుట్స్ వచ్చాయన్నారు. 17వేల కాలనీలు కడుతున్నామన్నారు. కొన్నిచోట్ల జగనన్న కాలనీ విస్తృతి బట్టి నగర పంచాయతీలుగా కూడా చేస్తున్నామన్నారు.. పార్కులు, గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్ ఇవన్నీ కూడా ఈ కాలనీల్లో తీసుకురావాలన్నారు. ఈ కాలనీల్లో ఆధునిక వాతావరణంతో పాటుగా మార్కెట్, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీలో విద్యా, వైద్య సదుపాయాలు ఉండేవిధంగా శ్రద్ధను తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీలో మనం రూపొందించుకున్న ప్రణాళిక అనుగుణంగా విలేజ్/అర్బన్ క్లినిక్లు ఉండాలన్నారు. పూర్వప్రాథమిక విద్యాకేంద్రాలు, పాఠశాలలు అందుబాటులో ఉండే విధంగా చర్యలుండాలన్నారు.ఆ దిశలో లేఅవుట్లు ఉండాలన్నారు. మనం ఆయా కాలనీల్లో డ్రైయినేజీ సిస్టమ్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు.ఈ వ్యవస్థ సరిగ్గా లేకుంటే కాలనీలు స్లమ్ ఏరియాలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన అధికార యంత్రాంగం కాలనీల రూపుదిద్దేదిశలో లేఅవుట్లును రూపొందించడంతో పాటుగా మంచినీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణం,కాలనీల నిర్మాణం విషయంలో ఎక్కడా రాజీపడకూడ దన్నారు. పేదలకు ఆర్థికంగా పరిపుష్టిని కలిగించే దిశలో ఇళ్లను నిర్మిస్తామన్నామన్నారు.నాకు ఒక సొంత ఇల్లు.తద్వారా ఆస్తి ఉందనే భావన పేదల్లో కల్పించాలన్నారు.



న్యూఢిల్లీలో శనివారం ఎన్‌సిసి రిపబ్లిక్‌డే శిబిరంలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

# పరీక్ష పేపర్లలో మార్పులు

రాజ్యాంగం గురించి 150 మార్కులు, పేపరు-2లో ఆంధ్రప్రదేశ్, భారత ఆర్థిక పరిస్థితి, సైన్స్ అండ్ టెక్నాలజీలో 150 మార్కులకు ఇస్తారు. గ్రూపు-1లో నోటిఫికేషన్‌లో ఇటీవల పేర్కొన 92 పోస్టులకు అదనంగా మరో 19 పోస్టులు భర్తీ చేస్తారు. 27/2018 నోటిఫికేషన్‌ను అనుసరించి నియమించిన వారిలో కొందరు విధుల్లో చేరలేదు, ఆ మిగిలిన 17పోస్టులు, అదనంగా మరో రెండుపోస్టులను ప్రస్తుత నోటిఫికేషన్‌ను కలిపినట్లు ఏపీ ఆర్థికశాఖ భర్తీ చేసింది.ఇప్పటికే ఎపీపీఎస్సీ గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి నివేదికను అందించారు. స్క్రీనింగ్ టేస్టు నుంచి మెయిన్స్ వరకు అత్యంత పారదర్శకంగా అవినీతికి తావు లేకుండా అన్ని పోస్టులు భర్తీ చేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# ఫిబ్రవరిలోనే ఇంటర్ ప్రాక్టికల్స్!

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్ మారుతుంది.ఆ దిశలో ఇంటర్ బోర్డు చర్యలు చేపట్టింది.ప్రస్తుతం థియరీ పరీక్షలు ముందు నిర్వహించే విధంగా ఇంటర్‌బోర్డు పరీక్షల షెడ్యూల్ రూపొందించింది.ఇందుకు అనుగుణంగా నోటిఫికేషన్‌ను జారీ చేసారు. ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్15 నుంచి మే10 వరకు రెండు విడుతలూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఇలా ప్రాక్టికల్ థియరి తరువాత ఉండటం వలన మే వరకు వాటితోనే సరిపోతుందని విద్యార్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాము ఎంసెట్,నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సమయం సరిపోదని విద్యార్ధులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పరీక్షల షెడ్యూల్ మార్చాలని విద్యార్ధులు,వారి తల్లిదండ్రులనుండి ఇంటర్‌బోర్డుకు విజ్ఞాపనలు వెళువెత్తున్నాయి.విద్యామంత్రి బొత్స సత్యనారాయణకు కొన్ని విద్యార్ధి.యువజన సంఘాలు ఈ విషయంపై నేరుగా వినతులు అందజేసారు.ఆయన వాటిని ఇంటర్‌బోర్డు తగిన చర్యలకు పంపించారు.ఈ నేపథ్యంలో ఇంటర్‌బోర్డు థియరి పరీక్షలను ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌లో కొనసాగిస్తూ ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్ నిర్వహించాలని నిర్ణయించింది.

# రూ.4557 కోట్ల రుణాలకు కేంద్రం అనుమతి

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.4557 కోట్లు రుణాలకు కేంద్రం అనుమతినిచ్చింది. రాష్ట్ర ఆర్థిక అధికారులు ఇంకా అదనపు నిధుల కోసం ప్రయత్నించారుగాని ప్రయోజనం దక్కలేదు.జనవరి సహా ఫిబ్రవరి,మార్చి మూడు నెలలు ఏపీ ప్రభుత్వం ఈ నిధులతోనే సరిపెట్టుకోవాలని స్పష్టం చేసింది. జనవరి సహా చివరి త్రైమాసికంతో కలిపి మొత్తం మీద రూ.49,860కోట్లు బహిరంగ మార్కెట్ రుణాలకు ఆంధ్రప్రదేశ్ అనుమతులు ఇచ్చినట్లు కేంద్రం ప్రకటించింది.ఇప్పటకే రాష్ట్రం రూ.45,303 కోట్లు వినియోగించకోవడంతో ఇక మిగిలిన రూ.4557 కోట్లు తాజా అనుమతినిస్తు ఉత్తర్వులు ఇచ్చింది.నిధులు విడుదలయ్యాయంటున్నారు.అయినప్పటికి ఏ ప్రభుత్వ పెన్షనరుకు ఈ నెల 10వ తారీఖు దగ్గర పడుతున్నా పెన్షన్లు లేవు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజులకు ఈ అప్పులు అనుమతులు వర్తిస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.చివరి మూడు నెలలకు కలిపి నడుస్తున్న ఆర్ధిక్ష సంవత్సరంలో రూ.21వేల కోట్లు అప్పు అవసరమని కేంద్ర ఆర్థికశాఖను రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్ధించింది.జనవరి,ఫిబ్రవరి,మార్చినెలలకు రూ.21 కోట్లు బహిరంగ విఫణి రుణం కావాలని ప్రభుత్వం కోరింది.గతంలో నికర రుణ పరిమితిని మించి ఇంతకు ముందు సంవత్సరాల్లో తీసుకున్న అదనపు రుణాలను ఇప్పుడు మినహాయించవద్దని ప్రభుత్వంం కోరింది.అయితే కేంద్రం ఆ దిశలో స్పందించలేదు.

## వారం - వర్జ్యం

8-1-2023 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం

పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాషాఢ

విదియ పూర్తి; పుష్యమి తె.04-32

వర్జ్యం ఉ.10-46 ల 12-32

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** శుభ వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. వాక్చాతుర్యంలో ముఖ్యమైన పనులు పూర్తి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**మకరం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**కుంభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మీనం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇంకా కుంగిపోతున్న జోషిమఠ్!

## 600 కుటుంబాల్ని తరలిస్తున్న చాపర్లు



**డెహ్రాడూన్, జనవరి 7:** ఉత్తరాఖండ్‌లో హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న జోషిమఠ్ ప్రాంతం కుంగిపోతోంది. భూమిలో చోటు చేసుకుంటున్న ఆకస్మిక పరిణామాలతో జోషిమఠ్ కొన్ని రోజులుగా కుంగుతోంది. దీంతో అక్కడి ఇళ్లు బీటలు వారుతున్నాయి. ఇవి మరింత కుంగిపోయి ఇళ్లు కూరుకుపోయి జనం మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. సిఎం పుష్కర్ థామీ శనివారం మరోసారి జోషిమఠ్‌లో తీసుకోవాల్సిన చర్యల్ని సమీక్షించారు. జోషిమఠ్‌లో ఇళ్లు కుంగిపోతున్న వ్యవహారం జాతీయస్థాయిలో కలకలం రేపుతున్న నేపథ్యంలో కేంద్రం కూడా అక్కడికి భూగర్భ పరిశోధన చేసేందుకు శాస్త్రవేత్తల్ని పంపింది. అలాగే జోషిమఠ్‌లో ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా ప్రభుత్వం చాపర్లను రెడీ చేసింది. 600 కుటుంబాల్ని అక్కడి నుంచి తరలించాలని సిఎం పుష్కర్ థామీ ఆదేశించారు. మిగిలిన కుటుంబాలనుకూడా అక్కడి నుంచి తరలించేందుకు చాపర్లు ఎదురుచూస్తున్నాయి. జోషిమఠ్‌లో శుక్రవారం ఓ పురాతన దేవాలయం కూలిపోయింది. అలాగే పలు ఇళ్లు కూడా బీటలు వారాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను వెంటనే అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో 600 కుటుంబాలను వెంటనే తరలించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. మరోవైపు కేంద్రం పంపిన శాస్త్రవేత్తల బృందం అక్కడ భూగర్భ పరిస్థితులపై అధ్యయనం ప్రారంభించింది.

## 25 దేశాల్లో ఒమిక్రాన్

# ఎక్స్‌బిబి వేరియంట్: డబ్ల్యూహెచ్‌ఒ

**న్యూఢిల్లీ, జనవరి 7:** కరోనా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి.1.5కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఈ వేరియంట్ ఇప్పటికే 25 దేశాలకుపైగా విస్తరించిందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితిని తాము నిశితంగా పరిశీలిస్తున్నామని, దీన్ని ముప్పు గురించి తెలుసుకొని పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పింది. ఎక్స్‌బిబి.1.5 వేరియంట్ ప్రపంచానికి కొత్త ముప్పుగా పరిణమించింది. అత్యంత ప్రమాదకరమైన ఈ వేరియంట్ శరవేగంగా విస్తరిస్తోంది. అమెరికాలో గత యేడాది డిసెంబర్‌లో ఈ వేరియంట్ వల్లే అత్యధిక కేసులు వెలుగుచూశాయి. ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ ఈ కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు భారత్‌లో మాత్రం కరోనా వేరియంట్ల ప్రభావం కనిపించడం లేదు. గత 24 గంటల్లో కొత్తగా 24 కేసులు మాత్రమే నమోదయ్యాయి.

# గంజాయి అమ్మకాలు

ర్భంగా కిందపడిపోయాడు. చికిత్సచేయించుకుంటూ చనిపోయాడు. అప్పుడే సంబంధిత పాఠశాల అధ్యాపకుల బృందం ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే మరికొంత మంది విద్యార్థులు కూడా దారితప్పారు. వీరిలో కొందరు ఖాళీ సమయంలో కొందరితో సన్నిహితం ఏర్పరుచుకున్నారు. వారిని చెడువ్యసనాలవైపు తీసుకునివెళ్లారు. పైగా పట్టణంలో గంజాయి విక్రయించేవారు వీరిద్వారా తోటి విద్యార్థులకు అలవాటు చేయడం, బయట వ్యక్తులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. విద్యార్థులు క్లాసులు ఎగ్గొట్టి సిగిరెట్లు, పాన్‌పరాక్, గంజాయితో పాటు సైకిళ్ల పంచర్‌కు వినియోగించే సొల్యూషన్ ట్యూబ్, శానిటైజర్లు, వైట్నర్లు కూడా వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా పార్కు వీధి, స్కూల్ ప్రాంగణాల్లో సాయంత్రం వేళ పిల్లలు ఈవిటీజింగ్‌కు కూడా పాల్పడుతున్నారు. అల్లరచిల్లరగా వ్యవహరించే వారు కొందరు విద్యార్థులను వ్యసనాల వైపు మళ్లిస్తున్నారు. శనివారం పోలీసులు బృందం పాఠశాల ఆవరణకు వెళ్లింది.ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఉపాధ్యాయులతో చర్చించారు. ఇటీవల ఓ విద్యార్థి తరగతి గదిలో కళ్లు తిరిగి పడిపోగా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుని వెళ్తే మద్యం సేవించినట్లు డాక్టర్లు ధృవీకరించడంతో ఉపాధ్యాయులు అవాక్కుపోయారు. ఎవరైనా విద్యార్థులను ఉపాధ్యాయులు మందలిస్తే వారిపైకి దండయాత్రకి వస్తుండడంతో ఉపాధ్యాయులు కూడా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై హెచ్‌ఎం మాట్లాడుతూ కొందరు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడింది వాస్తవమేనన్నారు. గంజాయి సేవిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని,పాన్‌పరాక్,సిగిరెట్లు వినియోగిస్తున్నట్లు తెలిసి ఆ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. తల్లిదండ్రులను కూడా పిలిపించి వారికి వివరించామన్నారు. దీనిపై ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులను మందలిస్తే ఎదురుతిరగడం లేదా కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తాము ఏమి చేయలేమని వాపోయారు. గంజాయి విక్రయాలు కందుకూరులో ఇటీవల జోరుగా సాగుతున్నాయి.రెండు నెలల క్రితం పోలీసులు పలుకూరు రోడ్డు వద్ద పెద్దఎత్తున పట్టుకోవడం జరిగింది.ఆ సందర్భంలో 20మందిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు.ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.ఇదే అదునుగా చిన్నపిల్లలకు కూడా గంజాయిని విక్రయించి వారిని ఆ వ్యసనానికి బానిసలు చేయడం కందుకూరులో కలకలం రేపింది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.81 కోట్లు

మరణాలు-67.10 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 212

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 3

మృతులు -0

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - SINGAM SERIES Dr No:168 | DAY - KUIL SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 255483 | 1st Prize Rs.100000/- 736548 |
| 2nd Prize Rs.7000/- 81392 | 2nd Prize Rs.7000/- 87333 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01889 08215 08689 14370 17402 | 39016 39429 39703 39905 44291 |
| 26372 45239 60136 63321 93269 | 51588 54338 62865 70749 98594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2645 3334 3991 7064 7256 7656 7819 | 0377 0597 2131 2713 3036 3641 3702 |
| 8847 8923 9303 | 5445 5845 8827 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1404 1614 1658 3402 3908 4985 6030 | 0322 1259 3192 3443 3540 3903 4564 |
| 8269 8329 9125 | 7775 9640 9792 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1347 2776 5635 7086 8560 9401 | 0082 1117 2320 3630 5460 7250 9205 |
| 0043 1441 2793 5773 7140 8661 9436 | 0186 1150 2370 3797 5723 7268 9223 |
| 0073 1540 2826 5818 7315 8688 9467 | 0297 1211 2384 3923 5736 7392 9268 |
| 0118 1541 3133 5833 7509 8750 9504 | 0314 1444 2627 4322 5808 7531 9293 |
| 0140 1665 3711 5871 7564 8822 9564 | 0433 1513 2653 4352 6003 7733 9361 |
| 0148 1959 3785 6221 7582 8850 9610 | 0538 1660 2721 4383 6023 7869 9519 |
| 0184 2200 4040 6321 7882 8917 9671 | 0634 1842 2849 4669 6081 8071 9583 |
| 0190 2243 4086 6363 8005 8918 9739 | 0638 1904 2896 4777 6249 8304 9808 |
| 0325 2385 4405 6427 8246 8958 9934 | 0644 1918 2969 4836 6390 8355 9811 |
| 0472 2388 4453 6538 8247 8980 9998 | 0699 1923 3052 4901 6539 8503 9938 |
| 0680 2431 4686 6586 8314 9152 | 0700 2095 3269 4906 6574 8613 |
| 0992 2462 4914 6623 8408 9227 | 0878 2180 3339 4947 6856 8648 |
| 1016 2666 5177 6854 8433 9235 | 0996 2212 3470 5240 7011 8854 |
| 1030 2685 5280 7000 8519 9389 | 1020 2252 3475 5313 7082 9110 |
| 1303 2691 5554 7050 8526 9392 | 1089 2303 3606 5411 7185 9134 |

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:07/01/23

| DAY - ROSA SERIES Dr No:168 | DAY - DEER SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 562164 | 1st Prize Rs.100000/- 724692 |
| 2nd Prize Rs.7000/- 33246 | 2nd Prize Rs.7000/- 20956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21019 43306 47529 54620 61028 | 43588 57439 61305 62796 63168 |
| 67982 75252 78258 84041 97893 | 69004 70613 74619 88575 91636 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0819 2124 2238 2331 4516 5954 5987 | 1687 1987 3315 4429 4917 5044 5961 |
| 6858 9004 9305 | 6560 6607 7780 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0700 2491 3210 3826 4564 4832 5172 | 1640 1842 3408 6194 6360 6375 6551 |
| 5417 6181 8735 | 7409 9001 9594 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1116 2802 4618 5947 7434 8944 | 0013 1656 2788 4443 6868 8295 9276 |
| 0020 1240 3117 4738 6018 7508 8994 | 0249 1668 2854 4608 6963 8363 9292 |
| 0033 1317 3533 4793 6053 7650 9021 | 0276 1859 2990 4954 6996 8386 9320 |
| 0082 1383 3576 4894 6108 7704 9401 | 0282 1875 3077 5233 7093 8416 9441 |
| 0142 1781 3621 4996 6351 7759 9428 | 0293 1907 3157 5361 7187 8421 9468 |
| 0170 1929 3710 5107 6705 7778 9637 | 0333 2158 3160 5439 7450 8456 9476 |
| 0221 1972 3917 5210 6735 8038 9739 | 0620 2173 3210 5586 7521 8617 9498 |
| 0343 2118 3956 5267 6781 8088 9878 | 0636 2279 3397 5632 7617 8704 9799 |
| 0393 2274 4081 5284 6919 8120 9939 | 0923 2299 3495 5683 7625 8761 9887 |
| 0507 2412 4165 5301 7020 8149 9947 | 0943 2394 3656 5791 7629 8832 9975 |
| 0587 2493 4168 5488 7175 8162 | 1082 2434 3837 6283 7723 8910 |
| 0673 2519 4251 5566 7260 8214 | 1229 2542 3838 6348 7864 8956 |
| 0968 2550 4279 5569 7302 8295 | 1401 2552 3971 6351 7869 8967 |
| 0990 2595 4346 5765 7396 8333 | 1413 2564 3980 6424 7900 9122 |
| 1023 2787 4370 5884 7405 8514 | 1434 2665 4163 6589 7975 9171 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - THANGAM SERIES Dr No:168 | DAY - VAIRAM SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.100000/- 174446 | 1st Prize Rs.50000/- 469237 |
| 2nd Prize Rs.7000/- 53258 | 2nd Prize Rs.7000/- 22329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00380 34152 39860 43578 69066 | 18039 22977 41660 50996 51985 |
| 76829 78261 82890 90984 94212 | 56783 70311 75414 90212 95974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2839 2997 2999 3716 3759 4893 5825 | 2002 2990 4275 4652 4750 5651 8214 |
| 6089 7654 9586 | 8861 9355 9903 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1893 3865 4323 7057 7369 7844 7921 | 0785 1982 2365 2639 5377 5731 6206 |
| 9460 9773 9852 | 6631 9234 9672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1770 3364 4428 6213 7669 8741 | 0194 2055 3767 4731 5767 7146 8957 |
| 0237 2061 3374 4501 6386 7732 8791 | 0203 2214 3768 4769 5786 7191 8996 |
| 0253 2362 3503 4804 6488 7798 8829 | 0264 2284 3817 4814 5973 7243 9052 |
| 0385 2419 3508 4811 6557 7882 8853 | 0934 2498 3859 4863 6118 7363 9060 |
| 0470 2430 3546 4848 6617 7929 9114 | 1183 2751 3885 4868 6149 7509 9072 |
| 0512 2555 3621 4886 6811 7982 9724 | 1195 2844 4074 4912 6202 7602 9322 |
| 0645 2680 3622 5024 6937 8106 9818 | 1275 3034 4173 4913 6226 7675 9431 |
| 0674 2721 3637 5111 6960 8140 9846 | 1429 3163 4219 4914 6403 7777 9624 |
| 0748 2732 3638 5123 7175 8323 9881 | 1532 3230 4328 5056 6544 7782 9750 |
| 0918 2863 3719 5154 7219 8344 9983 | 1646 3285 4337 5060 6671 7807 9956 |
| 0925 2968 3733 5381 7235 8409 | 1698 3293 4408 5179 6734 7925 |
| 1136 2989 3823 5484 7395 8414 | 1833 3401 4542 5262 6847 8082 |
| 1495 3074 4006 5665 7507 8444 | 1908 3580 4563 5348 7030 8138 |
| 1607 3268 4168 5789 7621 8475 | 1915 3587 4649 5467 7042 8669 |
| 1655 3319 4275 5846 7626 8679 | 1928 3747 4658 5565 7112 8800 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:168 | DAY - MANI SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635942 | 1st Prize Rs.50000/- 984195 |
| 2nd Prize Rs.7000/- 34509 | 2nd Prize Rs.7000/- 02155 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01688 08774 10521 22670 29968 | 01750 10459 19101 25460 35167 |
| 36826 51526 62563 83851 84309 | 52837 66277 76071 78226 93367 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0575 0902 3370 4652 6217 6711 8143 | 0436 1519 2221 3162 3802 4534 5516 |
| 9040 9702 9971 | 7569 8391 9933 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 0617 1696 2025 5204 5374 6570 | 3750 3861 4636 5452 5962 6030 6722 |
| 6782 7366 8075 | 7304 7424 9083 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1690 3260 4540 5783 7158 8983 | 0019 1599 3752 5257 6552 7566 9309 |
| 0186 1743 3288 4585 6088 7214 9124 | 0164 1882 3780 5360 6654 7590 9461 |
| 0305 1875 3301 4748 6125 7364 9185 | 0226 2064 4042 5508 6726 7663 9480 |
| 0370 1969 3413 4749 6186 7404 9306 | 0337 2141 4056 5551 6957 7664 9534 |
| 0406 2089 3659 4819 6207 7551 9412 | 0580 2563 4153 5743 6964 7852 9609 |
| 0518 2126 3697 4869 6360 7639 9479 | 0621 2580 4183 5745 7009 8258 9728 |
| 0587 2406 3858 4902 6657 8133 9749 | 0701 2875 4288 5887 7023 8275 9737 |
| 0789 2414 3859 4917 6718 8249 9774 | 0731 2977 4305 5924 7054 8570 9847 |
| 0831 2701 3909 5158 6739 8284 9914 | 0753 3161 4510 6062 7086 8692 9860 |
| 1052 2735 3946 5245 6813 8387 9915 | 0805 3182 4589 6065 7152 8749 9882 |
| 1132 2956 4058 5362 6840 8448 | 0950 3218 4599 6146 7203 8793 |
| 1304 2980 4106 5504 6903 8454 | 1155 3362 4992 6239 7257 8905 |
| 1486 3026 4314 5541 6967 8665 | 1173 3505 5164 6253 7375 9012 |
| 1540 3066 4428 5653 7039 8784 | 1301 3535 5197 6450 7470 9063 |
| 1615 3173 4502 5776 7083 8786 | 1514 3592 5241 6527 7511 9146 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - KUMARAN SERIES Dr No:168 | DAY - VISHNU SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.50000/- 867933 | 1st Prize Rs.50000/- 946732 |
| 2nd Prize Rs.7000/- 52131 | 2nd Prize Rs.7000/- 63801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13869 21039 36984 37115 55355 | 02285 05458 19170 28733 56256 |
| 84284 86699 89975 91990 91998 | 58875 71972 80340 82351 87843 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1154 2744 3960 4177 5170 6822 7088 | 0104 0865 1881 2553 2745 4173 4987 |
| 7588 7660 8693 | 5579 8173 8568 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0225 2069 3367 4624 5054 5617 5944 | 1968 3634 3712 3979 4229 5851 5938 |
| 8313 8395 8676 | 8945 9625 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1881 3372 4640 5638 6820 9275 | 0038 0937 2475 3964 5669 7096 8943 |
| 0145 1915 3435 4642 5759 6991 9305 | 0166 1033 2492 4066 5752 7162 9093 |
| 0182 2331 3554 4646 5839 7024 9325 | 0255 1120 2696 4078 5884 7749 9125 |
| 0184 2336 3572 4700 5841 7026 9485 | 0262 1167 2755 4294 6059 7756 9295 |
| 0229 2415 3573 4757 5859 7239 9509 | 0304 1212 2800 4409 6079 8061 9315 |
| 0416 2437 3839 4937 6116 7252 9722 | 0386 1242 2835 4483 6109 8094 9411 |
| 0798 2496 3905 4966 6244 7400 9737 | 0390 1439 3007 4696 6131 8166 9707 |
| 0857 2561 3922 5110 6317 7618 9819 | 0463 1440 3129 4896 6138 8208 9834 |
| 0902 2598 4034 5227 6322 7686 9895 | 0480 1555 3148 5129 6153 8216 9913 |
| 0951 2803 4086 5241 6436 8155 9990 | 0581 1767 3281 5175 6298 8374 9954 |
| 1101 2824 4123 5374 6539 8705 | 0815 1774 3412 5422 6573 8435 |
| 1156 2880 4213 5440 6540 8820 | 0866 1900 3441 5454 6702 8506 |
| 1169 3148 4228 5459 6617 8985 | 0889 2193 3797 5511 6760 8797 |
| 1244 3165 4435 5548 6793 9100 | 0901 2334 3906 5629 6796 8886 |
| 1692 3201 4493 5589 6802 9221 | 0918 2407 3953 5634 7017 8898 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:07/01/23

| SWARNALAXMI SERIES Dr No:168 | DAY - LION SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 262820 | 1st Prize Rs.50000/- 126754 |
| 2nd Prize Rs.7000/- 73812 | 2nd Prize Rs.7000/- 61185 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16329 27124 38129 38216 49231 | 15572 26305 37340 48467 59742 |
| 51418 62313 73529 84719 95102 | 61858 72830 83400 94146 94777 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1259 1322 4498 4502 5478 6324 6895 | 0259 1345 1808 2910 3787 8119 8347 |
| 7260 7818 8909 | 8881 8920 9304 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0867 0936 1844 2026 5390 6063 6103 | 1142 1641 1944 2235 4659 5640 6902 |
| 7419 9511 9750 | 7793 8116 9203 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1498 2752 4235 6046 7834 9177 | 0058 1806 3024 4046 6497 7732 9295 |
| 0062 1604 2843 4322 6145 7861 9193 | 0132 1964 3042 4123 6708 7794 9341 |
| 0284 1660 3145 4431 6292 8008 9222 | 0208 1998 3048 4196 6775 7827 9362 |
| 0335 1724 3161 4463 6422 8033 9329 | 0240 2038 3285 4485 6794 7834 9439 |
| 0347 1853 3209 4625 6460 8091 9479 | 0486 2068 3318 4664 6844 7875 9522 |
| 0547 1944 3491 4688 6476 8292 9534 | 0655 2143 3387 4749 6944 7946 9677 |
| 0896 2060 3508 4692 6553 8308 9550 | 0670 2272 3402 4901 6975 8235 9772 |
| 0899 2195 3670 4737 6605 8427 9763 | 0694 2428 3571 4903 7017 8315 9889 |
| 0963 2218 3695 4961 6620 8489 9944 | 0714 2457 3622 4916 7402 8351 9906 |
| 1139 2335 3753 4973 6788 8611 9982 | 0800 2477 3672 4977 7405 8391 9995 |
| 1245 2358 3800 5261 6917 8713 | 1017 2484 3759 5042 7495 8452 |
| 1279 2424 3815 5454 7403 8717 | 1135 2530 3767 5473 7500 8512 |
| 1348 2500 3823 5819 7437 8740 | 1219 2670 3803 5867 7509 8739 |
| 1357 2505 4027 5860 7528 8993 | 1564 2690 3944 6447 7511 9002 |
| 1367 2706 4136 5992 7609 9033 | 1565 3002 3948 6463 7585 9086 |



# వైభవంగా స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు


## శాస్త్రోక్తంగా ప్రణయ కలహోత్సవం

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి ఆరవరోజు ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా శనివారంసాయంత్రం వేడుకగా జరిగింది. సాయంత్రం 4 గంటలకు శ్రీమలయప్ప స్వామి వారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇందులో అమ్మవార్లు వేరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలబడి పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జియ్యంగార్లు పూల దండలతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమీ తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లుశాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూర హారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్న జీయంగారు. ఆలయ డిప్యూటీ ఇఓ, విజిఓ బాలిరెడ్డి పాల్గొన్నారు.

# అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారి దర్శనంలో మాజీ సిజెఐ జస్టిస్ రమణ

**తిరుమల,జనవరి 7ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. దైవనామస్మరణతోనే అందరికీ మంచి జరుగుతుందని, ఆయురారోగ్యాలతో వర్థిల్లుతారని అన్నారు. వైకంఠద్వార దర్శనం కోసం జస్టిస్ ఎన్‌వి రమణ దంపతులు శనివారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు విచ్చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి మహద్వారం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు,అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన జస్టిస్ రమణ దంపతులు ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠద్వారంలో దర్శనం చేసుకుని ఆధ్యాత్మికానుభూతి వ్యక్తం చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలను అందజేశారు.



# గదుల్లో అత్యాధునిక సౌకర్యాలు !

## - అద్దె పెంపుపై టిటిడి సమర్ధింపు

**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే కొన్ని విశ్రాంతి భవనాల్లోని గదులను ఆధునకరించడం, అత్యాధునికంగా మెరుగైన సౌకర్యాలు కల్పించడం...గదుల్లో గీజర్లు ...వేడినీటి సదుపాయం,ఏసి, చెక్కతో తయారుచేసిన మంచాలు, నాణ్యమైన




పరుపులు వంటివి అదనంగా ఏర్పాటుచేయడంతోనే గదులఅద్దెను పెంచడం జరిగిందని టిటిడి వివరణ ఇచ్చింది. అంతేగాక ఈ అదనపు సౌకర్యాలు కల్పించడంతోనే భక్తులు కూడా సంతోషంగా అద్దె చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని టిటిడి వర్గాల వెల్లడి. పాత గదులను అలాగే ఆధునీకరిస్తే సదుపాయాలు లేకపోవడం భక్తులు అసహనం వ్యక్తం చేసేవారని, అలాంటి అసౌకర్యాలు లేకుండా గదులను పూర్తిస్థాయిలో ఆధునీకరించి అద్దె పెంచడం జరిగిందని టిటిడి వాదన. ఈ నేపథ్యంలో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల గదులు 50రూపాయలు, 100 రూపాయల గదులు ఆధునీకరించినా అద్దె పెంచలేదని వెల్లడించింది. అనవసరంగా విమర్శలు చేయడం కాదని, భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని టిటిడి ముందుకు వెళుతుందన్నారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం 6వేల వరకు గదులు అందుబాటులో ఉన్నాయని, వీటన్నిటినీ 90శాతం గదులు 119కోట్ల రూపాయల వ్యయంతో ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. గదులు ఆధునీకరణకు సంబంధించి అతిధిగృహాలు, విశ్రాంతి గృహాల్లోనే కొన్నిటి ధరలు పెంచాల్సిన అవసరం వచ్చిందనేది టిటిడి వర్గాల వాదన . అందుకోసమే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి భవనాలు 1,2,3లోని అద్దె గదులను కూడాఆధునీకరించి, నారాయణగిరి విశ్రాంతి భవనాలు (ఎన్‌జిజిహెచ్)గదుల అద్దె 150 రూపాయలు నుంచి జిఎస్టీతో కలిపి 1,700 రూపాయలు, నారాయణగిరి విశ్రాంతి భవనం -4లో 750 రూపాయలు అద్దె ఉన్న ఒక్కోగది 1,700 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఇందులోనే కార్నర్ సూట్ గదులు 2,200 రూపాయలు అద్దెగా నిర్ణయించడం జరిగిందన్నారు. కొంత ప్రత్యేకత ఉన్న , ఐఏఎస్, ఐపిఎస్ అధికారులుతో బాటు ప్రముఖులుబసచేసే స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దెలను కూడా 750 రూపాయల నుంచి 2,200రూపాయలకు టిటిడి అద్దె పెంపు నిర్ణయం తీసుకుంది. వీటిల్లో వసతులకు అనుగుణంగానే గదులఅద్దె నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. దాదాపు 30 సంవత్సరాల క్రిందట అప్పటి వసతులకు అనుగుణంగా గదుల అద్దెను టిటిడి నిర్ణయించిందని, అప్పటి నుంచి అదే అద్దెను వసూలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తుల అభిప్రాయం, వారి సూచనల మేరకు అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించడంతోనే అద్దె పెంపు జరిగిందని టిటిడి వివరణ ఇచ్చింది. ఈ అంశంపై శనివారం ఉదయం తిరుపతిలో టిటిడి పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ కూడా మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని, ఎస్టేట్‌కమిటీ సూచనలతో గదుల వసతి ఆధునీకరణ, అద్దె పెంపు జరిగిందన్నారు. నందకం, కౌస్తుభం, పాంచజన్యం, వకుళమాత విశ్రాంతి గృహాలన్నీ సాధారణ గదుగా ఉన్నవాటిని ఆధునిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.

# తిరుపతి గంగమ్మకు అద్భుతమైన రాతి ఆలయం

## దేవాదాయశాఖ స్థపతి: పరమేశ్వరప్ప



అర్ధనారీశ్వరాలయాన్ని పరిశీలిస్తున్న స్థపతి పరమేశ్వరప్ప, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకుప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్రదేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప తెలిపారు. శనివారం ఆయన శ్రీకాళహస్తిలోనిపలు ఆలయాలను పరిశీలిలించారు. ఇక్కడి శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులకు పలుసూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిజిల్లాలోని తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో చాలా పురాతనమైన ఆలయాలు,మండపాలు ఉన్నాయని వాటి స్థితి గతులను పరిశీలించి పున: నిర్మాణానికి ప్రతిపాదన అంచనాలు తయారు చేస్తున్నట్లు వివరించారు. ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ తిరుపతిలోని గంగమ్మ ఆలయ నిర్మాణానికి సంబంధించి వివరిస్తూ అతి పురాతనమైన గంగమ్మ గుడికి రోజూ వేలాది మంది భక్తులు వస్తున్నట్లు రికార్డులున్నాయన్నారు. ఈ ఆలయాన్ని భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాతి కట్టడంతో సర్వాంగ సుందరంగా ఆలయాన్ని నిర్మించుటకు నిర్ణయించి ప్రతిపాదన అంచనాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. రాబోవు తరాలకు ఈ ఆలయ ప్రాశస్త్యం తెలిసే విధంగా నిర్మాణాలను చేపట్టనున్నట్లు పరమేశ్వరప్ప వివరించారు.

**అనుబంధ ఆలయాలకు మహర్ధశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పలు ఆలయాలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జీర్ణోద్ధారణకు కోరారని వాటిని పరిశీలించుటకు తాము వచ్చామని పరమేశ్వరప్ప వివరించారు. తాను శ్రీకాళహస్తికి సమీపంలో స్వర్ణముఃఖీ తీరాన వెలసిన అర్ధనారీశ్వరాలయాన్ని పరిశీలించామని ఇక్కడి ఆలయంలో మూలవిరాట్టు శివలింగం రెండు రంగుల్లో ఉందని అంతేకాకుండా ఇక్కడ ఆలయానికి సుమారు 13 ఎకరాల స్థలాన్ని శాసనసభ్యుడు సేకరించారని తనకు సమాచారం ఇచ్చారని ఇక్కడ ఆలయంతో పాటు పరిసరాలను ఆధ్మాత్మికత వెల్లి విరిసేటట్లు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.

**ఏడుగంగమ్మల ఆలయానికి మంచిరోజులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాలకు మహర్ధశ వచ్చిందని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీసివాసులు మాట్లాడుతూ పట్టణంలోని పలుపురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతిని పరిశీలించుటకు ఆహ్వానించినట్లు వివరించారు. శనివారం ఆయన ఏడుగంగమ్మల ఆలయాన్ని పరిశీలించారని ఇక్కడ ఆలయం అభివృద్ధి చేయాలంటే పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించాలని సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు తాను గృహయజమానులతో చర్చిస్తానని వివరించారు. కాగా ప్రసన్న వరదరాజస్వామి ఆలయంను పరిశీలించారు. అయితే ఇక్కడి ఆలయానికివాడి ఉన్న రాతి వయస్సు మీరి శిధిలమైందని అయితే ఇక్కడ ఆలయ పునర్నిర్మాణానికి కొత్త రాయి వాడాలనే తమ అభిప్రాయంతో స్థపతి ఏకీభవించారని తెలిపారు. అర్ధనారీశ్వరాలయం అభివృద్ధిలో భాగంగా అక్కడ చక్కగా గ్రీనరితోపాటు ఏక కాలంలో సుమారు 200మంది భక్తులు స్వామి వారి అభిషేకంలోపాల్గొనేటట్లు ఏర్పాట్లు చేసామన్నారు. నూతన డిజైన్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఈ పరిశీలనకార్యక్రమాల్లో పరమేశ్వరప్పతో పాటు డిఇఇలు శ్రీనివాసులురెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఏఇఇలు వేణుగోపాల్, పవన్, స్థపతి కుమార్, వర్క్ఇన్స్ పెక్టర్ సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

# కాసులు కురిపిస్తున్న కారడవి

# అరణ్యమే మా రాజ్యం అంటున్న స్మగ్లర్లు

**కడప, జనవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాల్లో అరుదైన ఎర్రచందనం సంపద రాయలసీమ సొంతం. గత నలభై యేండ్లుగా ఈ సందపై స్మగ్లర్ల కన్ను పడింది. కాకులు దూరని కారడవిగా పేరుగాంచిన శేషాచలం, లంకమల్ల, పెంచల నరసింహస్వామి అభయారణ్యాలు. ఎటు చూసిన భారి వృక్షాలు జలజల పారే సెలయేర్లు పకృతికి అహాల్లాదకంగా ఉంటుంది ఈ ప్రాంతం. పర్యాటకుల చూపులకు ఆకట్టుకునే ప్రాంతం అటవీ ప్రాంతాల్లో ఉండే శివాలయాల్లో భక్తుల కోలాహాలంతో ఓం నమ:శివయా నామస్మరణతో మారు మ్రోగే ప్రాంతాలు. నేడు కారడవి కాస్త కాసులు కురిపించే అడవులుగా మారిపోయాయి. ఈ ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రావాణ నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం, అధికారులు ఎంత కట్టుదిట్టం చేసిన ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్న అక్రమ రవాణ ఏమాత్రం అగలేదని చెప్పవచ్చు. చిత్తూరు, తిరుపతి, అన న్నమయ్య, కడప, జిల్లాలతో పాటు నెల్లూరు, నంద్యాల జిల్లాలో ఎంతో విలువైన ఎర్రచందనం వృక్షాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఎర్రచందనంకు ప్రపంచ దేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. దీంతో ఎర్రచందనం స్మగ్ల ర్లు అడవులను అడ్డాగా చేసుకొని చెట్లలను అడ్డంగా నరికేసి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల నుంచి కూలీలను తరలించి చెట్లను నరికి రవాణ చేస్తుండేవారు. ప్రత్యేక టాస్కుఫోర్స్, అటవీ అధికారులు, పోలీసులు, విపరీతంగా దాడులు చేయడంతో ఇక్కడ కూలీల సంఖ్య భారీగా తగ్గింది. అరణ్యమే మా రాజ్యం అంటూ రెచ్చిపోయిన స్మగ్లర్లు తమిళనాడు రాష్ట్రం నుండి కూలీలను రంగంలోకి దింపారు. వీరికి పగలు,రేయి తేడా ఉండదు ప్రాణభయం అసలే ఉండదు కష్టపడడం సంపాదించుకోవడమే వీరి ధ్యేయం వీరు పని మొదలు పెట్టారంటే ఎదురు ఎవరు వచ్చిన తీవ్రమైన దాడులకు కూడా వెనకాడరు. గతంలో శేషాచలం అటవీ ప్రాంతంలో అటవీ అధికారులపై దాడులు చేసిన చంపిన ఘటనలు జరిగాయి. ఇటీవలే లంకమల్ల , శేషాచలం, రాజంపేట ఫారెస్టు డివిజన్ పరిధిలో ఫారెస్టు అధికారులపై రాళ్ళ దాడులు చేసిన సంఘటనలు కోకొళ్ళలుగా చెప్పవచ్చు. కూలీలను తమిళనాడుకు తరలించకుండా ప్రభుత్వం గట్టి చర్యలు



## ఎక్కడ ఎర్రచందనం ఉంటే అక్కడే మా అడ్డా

## కేసులకు, పిడీ యాక్టులకు బయపడని వైనం

చేపట్టిన ఏదో ఒక రూపంలో స్మగ్లర్లు వారిని తరలించుకొని వస్తున్నారు. వచ్చిన వారిని అటవీ ప్రాంతం దగ్గర్లో ఉన్న గ్రామంలోని స్మగ్లర్లకు అనుకూలంగా ఉంటే అటవీ ప్రాంతానికి తరలిస్తున్నారు. వీరికి స్మగ్లర్లు భారిగానే ముడుపులు ముట్టజెప్పుతున్నారు. కూలీలకు కావాల్సిన అన్ని సరుకులను సమకూరుస్తూ ఎప్పటికప్పుడు అధికారుల సమాచారాన్ని వీరు చేరవేస్తారు. దీంతో ఎర్రచందనం అక్రమ రవాణా మూడు దుంగలు అరు లారీలుగా వర్ధిల్లుతుంది. ఇప్పటి వరకు వందల మంది కూలీలను అరెస్టు చేసి జైలుకు పంపినా తగ్గేదేలేదు అంటు తమిళనాడు నుంచి కూలీలు భారీ సంఖ్యలో వస్తూనే ఉన్నారు. ప్రతి కూలీకి యాభై నుండి లక్ష వరకు ఇంటి వద్దనే స మ్మగ్లర్లు ఇచ్చి వారిని అక్కడి నుండి తీసుకొస్తారని సమాచారం. వీరు రాత్రి సమయంలో ఎర్రచందనం వృక్షాలను అడ్డంగా నరికేసి తెల్లవారు జామున అడవి నుండి క్రిందికి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. కడప జిల్లాలో అడవి విస్తీర్ణం 2.98, 078,27 హెక్టార్లు, అన్నమయ్య జిల్లాలో 2.57,527,60 హెక్టార్లలో అటవీ విస్తరణ కలిగి ఉంది. జిల్లాల పునర్వ్యభజన ముందు ఐదు లక్షల తొమ్మది వేల నూట ఆరు హెక్టార్లు ఉండేది. సుమారు 60 శాతంలో ఎర్రచందనం వృక్షాలు కలిగి ఉండేవి. నేడు అటవీ ప్రాంతం ఎక్కడ చూసిన అడ్డంగా నరికిన మొండి మొద్దులు దర్శనం ఇస్తున్నాయి. కారడవి కాస్త పలచబడి పోయింది. ఇటీవలే కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో అక్రమ రవాణాపై పోలీసు అధికారులు అటవీ అధికారులు గట్టిచర్యలే చేపట్టారు. 2021లో 37 కేసులు, 2022లో 22 కేసులు 130 మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. పిడీ యాక్టు కింద నాలుగు కేసులు నమోదు చేశారు. అక్రమ రవాణ చేస్తున్న 48 గ్రామాలను గుర్తించారు. 16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు, 356 మంది కూలీలను గుర్తించి అన్నమయ్య పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. అక్రమ రవాణాపై అన్నమయ్య, కడప జిల్లాల ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కెకెఎన్ అన్బురాజన్ ఉక్కు పాదం మోపుతున్నారు. డిసెంబర్ నెలలో కడప జిల్లాలోని సిద్దవటం, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట డివిజన్ పరిధిలో మదనపల్లె డివిజన్ రేంజిలో ఎర్రచందనం అక్రమ చేస్తున్న వారిపై అధికారులు ప్రణాలకు తెగించి తమిళనాడుకు చెందిన కూలీలను పట్టుకోవడం జరిగింది.

ఒక సందర్భంలో కూలీలు అధికారులపై రాళ్ళు, గొడ్డళ్ళతో తెగబడ్డారు. ఎర్రచందనం అక్రమ సంపద ద్వారా కొంత మంది బడా వ్యాపారస్తులుగా, ప్రజాప్రతినిధిలుగా, భూస్వాములుగా మారిపోయారు.

కోట్లాది రూపాయలను ఎర్రచందనం అక్రమ రవాణా ద్వారా సంపాదించారు. పట్టుబడేది కొంత అయితే హద్దులు దాటిపోయేది ఎక్కువగా ఉంది. ఎన్ని చర్యలు తీసుకున్న ఎర్రచందనం అక్రమ రవాణా ఆగలేదని చెప్పవచ్చు. అక్రమ రవాణా ఆగేదెప్పుడు తిరిగి కారడవి అయ్యేదెప్పుడో వేచి చూడాల్సిందే.

# కోల్డ్ స్టోరేజ్, డార్క్ రూమ్ లీడర్లా ఉత్తరాంధ్రపై చర్చించేది?

**విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:** కోల్డ్ స్టోరేజ్ నాయకులు, డార్క్ రూమ్ లీడర్స్, చంద్రబాబును ఎంత వేగంగా ముఖ్యమంత్రిని చేయాలన్న తపనతో ఉన్న నేతలంతా కలిసి ఉత్తరాంధ్ర చర్చా వేదిక సమావేశం నిర్వహించడం హాస్యాస్పదంగా, విడ్డూరంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడుతూ ఈ చర్చా వేదికలో ఉత్తరా ంధ్రకు సంబంధం లేని నేతలు, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడితో కలిసి పోటీ చేయాలనుకునేవారే ఎక్కుగా ఉన్నారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే వీరు నిజంగా చర్చించి ఉంటే విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని కావాలని ఎందుకు కోరలేదని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ఈ వేదికపై ఉన్న నాయకులు ఎవరికీ పట్టనట్లు కనిపిస్తోందని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సభకు అధ్యక్షత వహించిన కొణతాల రామకృష్ణ, అయ్యన్నపాత్రుడు, నాదెండ్ల మనోహర్, రుద్రరాజు, చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు రామకృష్ణ ఉత్తరాంధ్రపై ప్రేమ కురిపిస్తూ మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్రలో మనుగడ కోల్పోతున్నామని భావిస్తున్న ఈ నాయకులంతా ఈ చర్చా వేదికలో మళ్లీ జనంలోకి వెళ్లి చంద్రబాబుని అధికారంలోకి తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలోని కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీ కండువా వేసుకోకపోయినా ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికి పరోక్షంగా సహకరించాలని అమర్నాథ్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొణతల రామకృష్ణ తన అభిప్రాయాన్ని ఎప్పుడు బహిర్గతం చేయరని, అయ్యన న్న పాత్రుడు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అయ్యన్నపాత్రుడు భావోద్వేగానికి గురి అయినట్టుగా కూడా కొన్ని ఛానళ్ల చూపిస్తున్నాయని, ఇది మరీ విడ్డూరంగా ఉందని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. 45 వేల కోట్ల రూపాయల ప్రైవేటు భూమిని ప్రభుత్వం కబ్జా చేసిందని అయ్యన్నపాత్రుడు చెప్పిన కార్యక్రమాలు చేశారని, ప్రతిపార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు చర్యలు తీసుకుంటున్నారని అమర్‌నాథ్ వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ఇటువంటి ఆలోచన చేశాడా? అని అమర్‌నాథ్

## చర్చా వేదికలో పాల్గొన్న వారంతా చంద్రబాబు పల్లకి మోసేవారే!

## - విశాఖ రాజధాని కావాలని ఎందుకు చర్చించలేదు?

## - మంత్రి అమర్నాథ్ ఘాటైన విమర్శలు

దాంట్లో ఏ మాత్రం నిజం లేదని ఆయన అన్నారు. ఏ ప్రైవేటు వ్యక్తి అయినా వచ్చి తమ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు ఇచ్చారా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో భూ దోపిడి ఎంత పెద్దఎత్తున జరిగిందో. ఆ పార్టీకి చెందిన పేపర్లే రాశాయని, హుద్ హుద్ తుఫాన్‌లో రికార్డులు తడిసిపోయాయని, పుస్తకాలు పోయాయని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జనాన్ని నమ్మించి మోసం చేయలేదా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన 450 ఎకరాల భూమిని కాపాడామని, 4వేల కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 1983 నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఆయ్యన్న పాత్రుడు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశాడో చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు చేసిన మేలు ఏంటన్నది చెప్పాలని అమర్‌నాథ్ కోరారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో హెల్త్ సిటి, బిఆర్‌టిఎస్ రోడ్డు, ఐటి సెజ్ ఏర్పాటు చేశారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక ప్రశ్నించారు. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు వద్దంటూ గిరిజనులు నినదించినా, దానిని ఏ మాత్రం పట్టించుకోకుండా బాక్సైట్ తవ్వకాలకు చంద్రబాబు నాయుడు జీఓ జారీ చేయలేదా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకించిన జగన్మోహన్ రెడ్డి ఏజెన్సీకి వెళ్లి తను ముఖ్యమంత్రి అయిన తర్వాత బాక్సైట్ తవ్వకాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట నిలబెట్టుకున్నారని అమర్‌నాథ్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, 350 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే, చంద్రబాబు నాయుడు ఆ డబ్బంతా తీసుకువెళ్లి అమరావతిలో తాత్కాలిక భవనాలకు, ఫర్నిచర్‌కు ఖర్చు చేశాడని, మళ్లీ నిధులు కావాలని చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరితే, ఇచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు చేశారో తెలియజేస్తూ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరడంతో, చంద్రబాబు నాయుడు ముఖం చాటేశారని అమర్‌నాథ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేకపోగా ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ పటంలో విశాఖ నగరాన్ని ప్రముఖంగా నిలబెట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే అభివృద్ధిపై ఏమాత్రం అభిమానం లేని వారు చర్చా వేదికల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రపై ఏ మాత్రం అభిమానం ఉన్నా వీళ్ల విశాఖ రాజధానిపై తీర్మానం చేసి ఉండేవారని, సీ క్రెట్ ఎజెండాతో వచ్చిన వీరంతా చంద్రబాబు అజెండానే చర్చించారు తప్ప, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలపై మమకారంతో కాదని ఆయన అన్నారు. చౌకబారు చర్చలతో లేనిపోని అబద్దాలు చెప్పి నాయకులకు ఉన్న ఆ పాటి పేరు కూడా పోగొట్టుకోవద్దని అమర్నాథ్ హితవు పలికారు. జీవో నెంబర్ ఒకటి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్‌నాథ్ సమాధానం చెబుతూ, చంద్రబాబు రక్తదాహాన్ని, రక్తపు మరకలను తుడిచేయడానికి ఆ జీవో జారీ చేశామని చెప్పారు. రోడ్డు షోలు, నిర్వహించుకోవద్దని జీవోలో ఎక్కడా పేర్కొనలేదని, అపాయం లేని చోట మాత్రమే బహిరంగ సభలు ఏర్పాటు చేసుకోవాలని జీవో చెబుతోందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న హత్యా రాజకీయాలను చూస్తూ ఊరుకోమని మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఏ క్షణం నుంచి అయినా విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని మంత్రి అమర్‌నాథ్ పునరుద్ఘాటించారు. జగన్మోహన్‌రెడ్డి రేపటి నుంచే విశాఖ నుంచి పరిపాలన సాగిస్తే బాగుంటుందని తన వ్యక్తిగత అభిప్రాయమని అమర్‌నాథ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గురించి మంత్రి అమర్‌నాథుని మాట్లాడమని విలేకరులు కోరగా, కెఎ పాల్‌తో కేసీఆర్ పోటీ పడుతున్నారని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.




# టిటిడికి రూ.25లక్షల అంబులెన్స్ విరాళం

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు అనారోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తినపుడు అవసరమైన అంబులెన్స్‌ను ఎస్‌బిఐ అందజేసింది. విరాళంగా 25లక్షల రూపాయలు విలువైన ఈ అంబులెన్స్‌ను బ్యాంకు ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖార టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి శనివారం అందజేశారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ అంబులెన్స్‌ను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి వినియోగించనున్నట్లు టిటిడి తెలిపింది.

ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌ఓ నరసింహ కిశోర్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, డిఐ జానకి రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధుల మళ్లింపుపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏస్సీ కార్పోరేషన్ నిధుల మళ్ళింపుపై విచారణ సందర్భంలో ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ కేసులో ఫిర్యాదు తరపు న్యాయవాదులు మీడియాకు పంపిన సమాచారాన్ని అనుసరించి ఎస్సీ కార్పోరేషన్ నిధులు నవరత్నాలను ఎలా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు మళ్ళిస్తారని హైకోర్టు వా ఖ్యానించినట్లు సమాచారం. రుపాయి దారి మళ్ళించినా సంబంధిత అధికారిపై హైకోర్టును ఆశ్రయించవచ్చునని హైకోర్టు చెప్పినట్లు ఫిర్యాది దారులు న్యాయవాదులు చెబుతునా ఓనరు. రూ, 7వేల కోట్ల బడ్జెట్‌లో స్వయం ఉపాధికి ఏమీ ఖర్చుచేయలేదా ? అని హైకోర్టు ప్రశ్నించింది. ఎస్సీ కార్పోరేషన్ ఉద్దేశం నేరవేరనప్పుడు దాన్ని మూసేయడం మంచిదని హైకోర్టు అభిప్రాయపడినట్లు న్యాయవాదులు వెల్లడించారు. కార్పోరేషన్ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం కుడా వృధా అని హైకోర్టు అభిప్రాయ పడింది. బిల్లుల చెల్లింపు వివరాలతో అదనప అఫిడవిట్ వేయాలని ఎస్సీ కార్పోరేషన్ ఎండికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది

బిఆర్ఎస్ ఎపిలో కాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలుప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపిని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపినుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపి లేకపోయినా సాంప్రదాయ ఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లు ఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యం



తో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేరదీయడంవల్ల వైసీపీకి బిజెపి నుంచి మద్దతు జారి పోయే పరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగా సాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందనకొని కాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణ ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలు రేపుతోంది.

# ఆంధ్రాలో ముందే మొదలైన రాజకీయ అలజడి

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగానే గడువు ఉన్నప్పటికీ ఆంధ్రాలో ఎన్నికల అలజడి ప్రారంభమైంది. అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార గోదాలో దిగారు. పరస్పర ఆరోపణలు, దూషణలతో పాటు ఒకరిపై మరొకరు ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రకటించినట్లు ముందుకు సాగుతున్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధిస్తూ తెచ్చిన జీవో ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం కోసం ప్రజల ముందుకు వెళ్లి రోడ్‌షోలు, ర్యాలీలు, లోకేష్ పాదయాత్రలు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావడంతో అధికారపార్టీ అప్రమత్తం అయ్యింది. చంద్రబాబు సభల్లో తొక్కిసలాటలు జరగడం, ప్రజలు మృతి చెందడంతో దీనిని పరిగణనలోకి తీసుకుని రోడ్లపై ర్యాలీలు, రోడ్‌షోలు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్ల కుండా కట్టడిచేసే ప్రయత్నం చేస్తోంది. కుప్పంలో జరిగే సభను సైతం పోలీసులు ఈ ఉత్తర్వులను చూపించి అడ్డుకున్నారు. చంద్రబాబు ప్రచార రథాన్ని, చివరకు ఆయన చేతిలోని మైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఆరేడు గంటలు పాటు ఉద్రిక్తపరిస్థితుల్లో పాదయాత్ర కొనసాగింది. ఈ ఘటనతో తెలుగుదేశం పార్టీకి విస్తృత ప్రచారం లభించింది. కాని భవిష్యత్తులో సభలు, సమావేశాలు నిర్వహించడం ప్రతిపక్షాలకు ఒక సవాల్‌గా మారింది. ప్రభుత్వం అనుమతి ఇస్తేనే సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది. దీనితో ప్రతి అంశాన్ని ప్రభుత్వ అనుమతితో ముందుకు తీసుకువెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కొంతవరకు ప్రతిపక్షాలకు ఇబ్బందికరంగా పరిణమించే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రతిసారి ప్రతిపక్షాలు ముందుగానే రోడ్‌షోలు, ర్యాలీలు ప్రకటించడం దానికి ప్రభుత్వం అడ్డు తగిలి నిలిపివేయడం వంటివి ఇకపై ఆంధ్రాలో తరచూ కనిపించే సన్నివేశాలుగా మారనున్నాయి. ఈ సమయంలో ఇలాంటి నిబంధనలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకుని రోడ్డెక్కి హంగామా చేయడం, అరెస్టులు కావడం వంటివి చేయడం ద్వారా ప్రజల నుంచి సానుభూతిని పొందే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహారిస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితి ఉంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో లేకపోవడంతో దూకుడుగా వెళుతున్న వైసీపీ ప్రభుత్వానికి ఎదురుచెప్పలేని స్థితిలో ఉంది. తెలుగుదేశం క్యాడర్‌ను, నేతలను పోలీసులు వెతికి



పట్టుకుని మరీ కేసులు నమోదు చేస్తున్నారు. దీనితో కొందరు కేడర్ రోడ్డెక్కేందుకు భయపడుతున్నారు. తాము దాడి చేసినా చేయకపోయినా పోలీసు కేసులు నమోదు కావడంతో కొంత కాలం వేచిచూసే ధోరణిని కొందరు నేతలు అనుసరిస్తున్నారు. ఇక జనసేన పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆంక్షలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు పవన్ కల్యాణ్ నటించిన సినిమాల విడుదల సమయంలో కూడా ఆంక్షలను అమలుచేసి నిర్మాతలకు చుక్కలు చూపిస్తున్నారు. దీనితో పవన్ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పవన్‌కు అభిమానులు అధికసంఖ్యలో ఉండటం, బిజెపికి మిత్రపక్షంగా ఉండటంతో కొంత ఊపిరిపీల్చుకునే అవకాశం కలుగుతోంది. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటం, ఆ పార్టీతో జగన్ మైత్రీపూర్వక వైఖరిని అనుసరించడంతో కొంతవరకు ఈ పార్టీ నేతలు, క్యాడర్ పోలీసు కేసుల నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇప్పటికైతే బిజెపీ వైసీపీకి మిత్రపక్షంగా కొనసాగుతోంది. పార్లమెంటులో బిజెపీ ఏ బిల్లు పెట్టినా బేషరతుగా జగన్ వర్గఎంపీలు మద్దతు ఇస్తున్నారు. చివరకు రాష్ట్రపతి ముర్మకు తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ మద్దతు తెలపకపోగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమెను కనీసం పట్టించుకోలేదు, తమ నిర్ణయాలకు మద్దతు పలుకుతున్న వైసీపీ పట్ల బిజెపి కూడా చూసీచూడనట్లు వ్యవహారిస్తోంది. ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో వైసీపీ ఎటువంటి అభ్యంతరం తెలపలేకపోయింది. ఈ కారణాలు బిజెపికి కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. అయితే దక్షిణాదిలో పట్టు సాధించాలన్న తాపత్రయంతో ఉన్న బిజెపి వైసీపీతో సఖ్యత కొనసాగించే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఇక ప్రస్తుతం కొత్తగా బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రాలో కాలు మోపే ప్రయత్నం చేస్తోంది. పవన్ ఈసారి సీరియస్‌గా రాజకీయాల్లో కొనసాగుతున్న తరుణంలో సహజంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన కాపులు ఆయనకు అండగా నిలవాలని భావిస్తున్నారు. జనసేన లెక్కలు వేస్తున్న స్థాయిలో కాపులు ఆ పార్టీకి అండగా నిలిస్తే అధికార పార్టీ వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ఈ తరుణంలో బిఆర్ఎస్ ఎపిలోకాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపీని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపి నుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపీ లేకపోయినా సాంప్రదాయఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లుఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యంతో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేరదీయడంవల్ల వైసీపీకి బిజెపినుంచి మద్దతుజారిపోయేపరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగాసాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందని కాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణఎన్నికలకు ఇంకాసంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలురేపుతోంది. ఉద్యమాలు, ర్యాలీలు, బహిరంగ సభలతో ఎన్నికల వాతావరణంలోకి వచ్చిన భావన కలుగుతోంది. సాధారణంగా ఎన్నికల ప్రభావం సుమారు ఆరేడు నెలలముందు నుంచి మాత్రమే కనిపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా ఏకంగా రాష్ట్రంలో యుద్ధ వాతావరణం నెలకనొడటంతో అభివృద్ధి కుంటుపడే అవకాశాలున్నాయి. అన్ని పార్టీలు సమన్వయంతో వ్యవహరించి ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగాఎన్నికల ప్రచారం కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సి ఉంది. ●

ఉత్తరప్రదేశ్

# మారుతున్న 'హస్త' రేఖలు!

**ఎ.వి.వి ప్రసాద్**

చిన్న విరామం తర్వాత రాహుల్ నడక మళ్లీ మొదలయింది. మధ్యలో కొత్త సంవత్సరం వేడుకలు రావడం, మరో రెండు అవాంతరాలతోతొమ్మిది రోజుల విరామం తర్వాత గత మంగళవారం (3,జనవరి) ఢిల్లీలోని కాశ్మీరీ గేటు వద్ద ఉన్న హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై ఉత్తర ప్రదేశ్‌లోకి అడుగు పెట్టింది. తర్వాత హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లో సాగి జమ్ము-కాశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది. ఈ నెల 30న జోడోయాత్ర ముగియడానికి ముందు ఇంకా 500 కి.మీ నడక యాత్ర సాగవలసి ఉంది. తమిళనాడు లోని కన్యాకుమారిలో గత సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర ఒకటి, రెండు చిన్న విరామాలతో నిర్విఘ్నంగా సాగిందనే చెప్పాలి. యాత్ర 21వ రోజుకు కేరళలో రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్ నియోజకవర్గంలోకి ప్రవేశించినప్పటి నుంచి కొంతవేగం పుంజుకొంది. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కొందరు మాజీ ఉన్నతాధికారులు, సినీనటులు మార్గమధ్యంలో రాహుల్‌ను అనుసరిస్తూ ఆయన యాత్రకు సంఘీభావం ప్రకటించారు. భారత గూఢచార సంస్థ రిసెర్చి అండ్ అనాలసిస్ వింగ్ మాజీ చీఫ్ అమర్‌జిత్‌సింగ్ దులత్, అంతకుముందు డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, పూజాభట్, కమల్ హాసన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా రాహుల్‌తో కలిసి అడుగులు వేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే, రాహుల్ సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంక గాంధీ కూడా యాత్రలో అప్పుడప్పుడు పాల్గొనడం మరో ఎత్తు. యుపిలో ప్రవేశించిన యాత్రకు గత మంగళవారం ఆమె స్వయంగా స్వాగతం చెప్పడమేగాక, సోదరునితో కలిసి చాలా దూరం నడిచారు కూడా. యాత్రకు ఇది మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుపిలో సాగే 120 కి.మీ యాత్రలో ప్రియాంక గాంధీ పాల్గొనడం మీడియాలో కవరేజిని బాగా పెంచింది. రాహుల్ ఇంత విస్తృతమైన పాదయాత్ర చేపట్టడానికి ప్రధాన కారణం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరిగి అధికారాన్ని సంపాదించాలనే తాపత్రయమే. ఆయన యాత్ర సాగుతుండగా జరిగిన ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక విశేషం. కానీ అదే సమయంలో గుజరాత్‌లో మరింతగా నష్టపోయింది. కనీసం ప్రతిపక్ష హోదానైనా నిలబెట్టుకోలేక పోయింది. అంటే మిశ్రమ ఫలితాలు లభించాయి గాని కాంగ్రెస్ ఎక్కువగా సంతోషించవలసిందేమీ లేకపోయింది. దేశం మొత్తం మీద కాంగ్రెస్ తన ఓట్ల శాతాన్ని అదనంగా పెంచుకోలేకపోయింది.



రాహుల్, ప్రియాంక

కొద్దిగా పెరిగినా, దానిని ఇంకా యేడాదిపాటు కాంగ్రెస్ కాపాడుకోవలసి ఉంటుంది. ఓ ఐదుశాతం ఓట్లు పెరగవచ్చునుకుంటే, దాని వల్ల సీట్లు 20 నుంచి 35 దాకా పెరగ వచ్చు. అంటే ఇప్పుడున్న 53 సీట్లకు అదనంగా మరో పాతిక లేదా 30 వచ్చినా 100కు దిగువనే ఉంటుంది. ఏదైనా ఒక అద్భుతం జరిగితే చెప్పలేం కానీ, ఇప్పుడున్న పరిస్థితి నుంచి చూస్తే పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కష్టమే. మిత్రపక్షాల మద్దతు ఏ మేరకు ఉం టుందనే విషయంలో ఇంకా స్పష్టతలేదు. 15 నెలల లోపునే లోక్‌సభకు ఎన్నికలు జరిగే అవకాశం ఉండ డంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నా, అవి ఎంతవరకు కాంగ్రెస్‌కు ఉపయోగపడతాయన్నది ఇంకా తేలవలసి ఉంది. జోడో యాత్ర ఉత్తరప్రదేశ్ లోకి వస్తున్న సందర్భంగా యాత్రలో పాల్గొనవలసిందిగా యుపిలోని పలు రాజకీయ పార్టీల నేతలకు రాహుల్ స్వయంగా ఆహ్వానం పలికారు. రాహుల్ పంపిన ఆహ్వానాలు తమకు అందినట్లుగా సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బిఎస్‌పి అధ్యక్షురాలు మాయావతి కూడా ప్రకటించారు. యాత్ర విజయ వంతం కావాలని వారిద్దరూ ఆకాంక్షించారు గాని, పాల్గొనడానికి మాత్రం ముందుకు రాలేదు. ములాయంసింగ్ అనంతరం ఎస్‌పికి పూర్తి సారథ్యం వహిస్తున్న అఖిలేష్ వైఖరి ఎలా ఉంటుందన్నది దీనితో ప్రశ్నార్థకంగా మారింది. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చేయాలంటే ఎస్‌పి, బిఎస్‌పిలు కాంగ్రెస్‌తో కలిసి నడవాల్సి వస్తుంది. ఇతర ప్రతిపక్షాలను ఒక్క తాటిపైకి తేవాలన్నది కూడా జోడోయాత్ర మరో లక్ష్యం. కానీ రాహుల్ దారి పొడవునా కాంగ్రెస్ కార్యకర్తలను తనవెంట నడిపి స్తున్నట్లుగా ఇతర ప్రతిపక్షాల నాయకులను తనవైపు తిప్పుకొనలేకపోతున్నారు. ఇతర రంగాల మాజీ ప్రముఖులు ఎందరు కలిసి నడిచినా అవి మెజారిటీ సీట్లకు కావలసిన ఓట్లశాతాన్ని పెంచ లేవు. అది జరగకపోతే యాత్రవల్ల రాజకీయ ఫలితం తగినంత ఉండదనే చెప్పాలి. కొందరు వామపక్ష నేతలకు కూడా కాంగ్రెస్ నుంచి ఆహ్వానాలు వెళ్లాయిగాని వారి నుంచి కూడా అనుకూల స్పందన ఏదీరాలేదు. జోడోయాత్రలో పెద్దరాష్ట్రాలు ఇప్పటికే పూర్తయ్యాయి. రాహుల్ వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి ఫొటోలు మీడియాలో బాగానే కనిపిస్తున్నాయి గాని యాత్ర లక్ష్యానికి అవి తోడ్పడవనే చెప్పాలి. రాహుల్ జనంలోకి వచ్చారనే అభిప్రాయంతో కెమెరాలు ఆయనపై ఫోకస్ చేసినట్లుగా, ఆయన అప్పుడప్పుడు చేసిన ప్రసంగాలపై వారి దృష్టి అంతగా పడలేదనే చెప్పాలి. నడక వ్యూహాన్ని రూపొందించినట్లుగానే, ప్రసంగాల వ్యూహాన్ని కూడా మరికొంచెం పకడ్బందీగా రూపొందించి ఉంటే మెరుగైన ఫలితాలకు అవకాశం లభించేది. ఇంకా మూడు వారాల యాత్ర మిగిలి ఉన్నది గనుక ఆకట్టుకునే ప్రసంగాల వైపు ఆయన దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నించవలసి ఉంది. జోడోయాత్ర వల్ల ఎన్నికల్లో ఫలితం లభించాలంటే తమ పార్టీ కార్యకర్తలనేగాక, ఇతర పార్టీల నాయకులను కూడా ఆయన తనవెంట నడిపించవలసి ఉంటుంది. ●

అమెరికా

# అంతర్గతపోరును అధిగమించిన కొత్తస్పీకర్!

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలను తనదైన శైలి, ఆధిపత్య ధోరణులతోశాసిస్తున్న అగ్రరాజ్యంలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక అత్యంత అనిశ్చితితో కొనసాగిందంటే విస్తుపోయే పరిస్థితి ఎదురవుతోంది. 12సార్లు ఓటింగ్ జరిగినా అభ్యర్థి ఎన్నిక కాకపోవడం అమెరికా 160 ఏళ్ల చరిత్రలో గత వందేళ్లతో పోలిస్తే మొట్టమొదటిసారి అనిఈ స్పీకర్ ఎన్నిక తిరుగుబాట్లతో నడిచిందని చెప్పాలి. ప్రతినిధుల సభలో తమకు ఉన్న స్వల్ప ఆధిక్యతను కూడా కాపాడుకోడానికి రిపబ్లికన్లు పదవీ దాహంతో తిరుగుబాట్లకు పాల్పడినట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. రిపబ్లికన్ల పట్టులో ఉన్న హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రతినిధుల సభ)కు నాన్సీ పెలోసీ తర్వాత జరగాల్సిన ఎన్నిక అనివార్యంగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఇందుకు సంబంధించి అధికారంలో ఉన్న డెమొక్రాట్లనుంచి గట్టిపోటీయే ఎదురయింది. మైనార్టీ అభ్యర్థిగా హాకీమ్ జెఫ్రీకి సుమారుగా 212 ఓట్లవరకూ వచ్చాయంటే రిపబ్లికన్లకు గట్టిపోటీ ఎదురయినట్లే. ఎన్నికపరంగా ఎన్నడూలేనట్లు ఈసారి రిపబ్లికన్లలో అంతఃపోరు అభ్యర్థికి సమస్యలు తెచ్చింది. కేవలం రిపబ్లికన్లలో ఉన్న అంతర్గతపోరే స్పీకర్ ఎన్నిక నిర్వహణ వాయిదాపడుతూ వచ్చిందనేది నిర్వివాదాంశం. వాస్తవానికి స్పీకర్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లోఅభ్యర్థిగా ప్రకటించిన కెవిన్ మెక్‌కార్తీకి మెజార్టీ వచ్చేదే. అయితే 20మంది సభ్యులు ఆయనపై తిరుగుబాటును ప్రకటించడంతో ఎన్నికలో తాత్సారం కొనసాగుతూ వచ్చింది. 15రౌండ్లపాటు జరిగిన ఓటింగ్‌లో చివరకు మెక్‌కార్తీ ప్రతినిధుల సభకు స్పీకర్‌గా ఎన్నిక కాగలిగారు. రిపబ్లికన్ల పట్టులో ఉన్న ప్రతినిధుల సభలో మెక్‌కార్తీ ముందునుంచీ ఆధిక్యంలోనే కొనసాగుతున్నా ఇతరులెవ్వరూపోటీలో ఆయనకు సరితూగలేదు. దీనితో అంతర్గతపోరు ప్రారంభం అయిందని చెప్పాలి. సభలో ఎన్నికైన రిపబ్లికన్లలో 20 మందికిపైగా మెక్‌కార్తీపై తిరుగుబాటు ప్రకటించడం వల్ల రిపబ్లికన్ పార్టీలో అంతర్గత ముసలం జోరందుకుంది. కాలిఫోర్నియా నుంచి సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మెక్‌కార్తీ చివరకు తన వ్యూహాత్మక వైఖరితో ముందుకుపోవడంతో ఎన్నికకాగలిగారు అదే సెనేట్‌లో అయితే ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ చీఫ్‌గా వ్యవహరిస్తారు. మెక్‌కార్తీకి ఎన్నికకు ముందు 200 మందివరకూ రిపబ్లికన్లు మద్దతు ప్రకటించినా తర్వాత 20మంది రెబెల్స్‌గా మారడంతో ఆయన ఎన్నికలో తీవ్ర అనిశ్చితి ఏర్పడింది. ప్రతినిధులసభకు స్పీకర్ స్వతహాగానే విపక్షం నుంచి ఎన్నికవుతుండటంతో ఈసారి రిపబ్లికన్ల నుంచి కావాల్సిన ఎన్నిక 14వ రౌండ్‌లో ఎన్నిక జరిగినా మెజార్టీ స్వల్పంగా



మెక్‌కార్తీ


తగ్గుదల కనిపించడంతో ఇక అభ్యర్థి ఎన్నిక కష్టమేనని భావించారు. ఇక మెక్‌కార్తీ తన పార్టీ నాయకత్వం కంటే తానేస్వయంగా రంగంలోకి దిగి తన ఎన్నికకు ముగింపు పలికే లక్ష్యంతో తనవ్యూహాలు అమలు చేసాడు. అలబాబా నుంచి మైక్‌రోజర్స్, గేట్జ్, రిచర్డ్ హడ్సన్ వంటివారు ఈ ఎన్నికల్లో బాహాబాహీకి దిగి చివరకు ఒకరినొకరు తోసుకోవడం కూడా జరిగింది. హుందాగా వ్యవహరించడం నేర్చుకోండి అంటూ పెద్ద పెట్టున నినాదాలు కూడా చేసుకున్నారు. ఓటింగ్ ప్రారంభించిన మూడోరోజు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థికి తిరుగుబాటు అభ్యర్థుల ఓట్లే తగ్గాయి. 430 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలోస్పీకర్‌గా ఎన్నిక కావాలంటే 218ఓట్లు రావాలి. రిపబ్లికన్లకు సభలో స్వల్ప మెజార్టీ ఉంది. దీనితో కెవిన్ మెక్‌కార్తీ సులువుగానే ఎన్నికవుతారని భావించారు. 20మంది తిరుగుబాటు కారణంగా స్పీకర్ ఎన్నిక మూడురోజులుగా తాత్సారం జరుగుతూ వాయిదాలుపడుతూ వచ్చింది. 12సార్లు ఓటింగ్ జరిగినా మెక్‌కార్తీ గెలవలేకపోయారు. 11వ రౌండ్ ఓటింగ్‌కు ముందు ఆసక్తికర సంఘటనలు అనేకం జరిగాయి. మెక్‌కార్తీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న బృందానికి చెందిన నేత మాట్‌గేట్జ్ స్పీకర్‌పదవికి ట్రంప్‌పేరును నామినేట్ చేసారు. బైడెన్‌కు ముందు అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన డొనాల్డ్‌ట్రంప్ పేరును ప్రకటించడంతో సభలో అందరూ విస్తుపోయారు. తీరా ఎన్నికల్లో చూస్తే ట్రంప్‌కు ఒక్క ఓటుమాత్రమే పడింది. అదికూడా ఆయన్ను బలపరిచిన గేట్జ్ వేసిన ఓటు మాత్రమే కావడంతో సభలో అందరూ ఘొల్లున నవ్వారు. తదనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో స్పీకర్ పదవి చివరకు మెక్‌కార్తీని వరించింది. అమెరికా చరిత్రలో ప్రప్రథమంగా మొదటిసారి ఓటింగ్‌తో ఎన్నికకాకుండా పలుదఫాలుగా ఎన్నికలు నిర్వహించుకోవాల్సివచ్చింది. చివరకు మెక్‌కార్తీ 222 ఓట్లుసాధించారు. తన ప్రత్యర్థి మైనార్టీ అభ్యర్థికే 212 ఓట్లు లభించడంతో మెక్‌కార్తీ ఎన్నికయినట్లు ప్రకటించారు. వీటిలో 19 నో ఓట్లు వచ్చాయని యుఎస్ హౌస్‌క్లర్క్‌ప్రకటించింది. మొదటి రెండురౌండ్లలో వచ్చిన 19 నోఓట్లు మూడో విడత వచ్చేసరికి 20కి పెరిగాయి. ఒకదశలో ఎన్నిక కావడం కష్టమేనన్న భావన కూడా వ్యక్తం అయింది. 2015లో కూడా మెక్‌కార్తీ ఇదేవిధంగా అతివాదుల తిరుగుబాటుతో పోటీ నుంచి తప్పుకున్నారు. మళ్లీ ఈసారి కూడా ఆయన అభ్యర్థిత్వానికి వ్యతిరేకత వచ్చినా పోటీలో నిలిచి తన వ్యూహాలకు పదును పెట్టి గెలుపును సాధించారు. గతంలో 1855లో ఒకసారి ప్రతినిధుల సభకు స్పీకర్‌ను ఎన్నుకునేందుకు రెండునెలలపాటు ఓటింగ్ జరిగింది. సుమారుగా 133 రౌండ్లు ఎన్నిక నిర్వహించినట్లు చరిత్ర చెపుతోంది. అదేవిధంగా 1923లో ఒకటికంటే ఎక్కువ రౌండ్లతో స్పీకర్ ఎన్నికను నిర్వహించారు. గడచిన వందేళ్లలో స్పీకర్ ఎన్నిక వాయిదాలు పడుతూ పూర్తి చేయడం అనేది ఇదే మొదటిసారి అని చెప్పకతప్పదు. మొత్తంగా చూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల తరహాలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక జరిగిందని చెప్పాలి. అంతర్గతపోరు రిపబ్లికన్లలో కూడా ఎక్కువేనని మరోసారి ఈ ఎన్నిక రుజువుచేసింది. ●

# ప్రతిపక్షాల బలహీనతే అధికార పక్షాల బలం



డాక్టర్ తిరునావారి శేషు

మరొక పది మాసాలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకి మూడవసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు ఎన్నికలలో అధికా భారత రాష్ట్ర సమితి గెలిచి అధికారంలోకి వచ్చింది 2014, 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌తో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహాకూటమితో తలపడి భారత రాష్ట్రసమితి సునాయాసంగానే అధికారంలోకి వచ్చింది. రెండు ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్‌కి ఇప్పటి బిఆర్ఎస్‌కి ప్రతిపక్షాల నుండి పెద్దగా పోటీ ఎదురుకాలేదనే చెప్పాలి. కానీ 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధానరాజకీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ జరిగే రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. అలాగే గత రెండు ఎన్నికలలో ప్రధానమైన పోటీ టిఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య ఉంటే రాబోయే ఎన్నికలలో మూడోపక్షంగా భారతీయ జనతా పార్టీ కొత్త పార్టీగా షర్మిల నాయకత్వంలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎంఐఎం టిడిపితోపాటు ప్రస్తుత శాసనసభలో ప్రాతినిధ్యం లేని వామపక్షాలు బిఎస్‌పి లాంటి పార్టీలు కూడా బలమైన రాజకీయ వ్యూహంతో శాసనసభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. రెండు పర్యాయాలు విజయం సాధించి రాజకీయంగా బలంగా ఉన్న అధికార బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎంతవరకు ఎదుర్కొని మరొకసారి గెలవకుండా నిలువరిస్తాయి. ఈసారి ఏ పార్టీ తెలంగాణలో గెలిచి అధికారంలోకి రాబోతుంది. మూడోసారి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందా లేక ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే యేయే పార్టీలు పొత్తుపెట్టుకుని సంకీర్ణ సర్కార్‌ని ఏర్పాటు చేస్తాయనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున జరుగుతుంది. 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థి ఎవరనే చర్చ జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ టిఆర్ఎస్‌ని ఎదుర్కొని ఓడిపోయింది. తెలంగాణలో ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ బిజెపి ఎవరు అధికారం బిఆర్ఎస్ పార్టీని బలంగా ఎదుర్కొని ఓడించగలుగుతారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతుంది. 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ రెండోసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జరిగిన ఐదు శాసనసభ ఉపఎన్నికలలో ఏ ఒక్క ఎన్నికలో గెలవకపోగా తన ఓటు బ్యాంకుని గణనీయంగా కోల్పోయింది స్థానికసంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన పేలవంగానేఉంది. మూడోసారి జరిగే ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ తన అధ్యక్షుడిని మార్చి కొత్త అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినా తీరుమరని కాంగ్రెస్ కలిసికట్టుగా ఐక్యంగా పనిచేయకపోవడం కాంగ్రెస్ నాయకులు తమలో తామే కలహించుకుంటూ మరింత బలహీన పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన తర్వాత జరిగిన హుజురాబాద్ మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ దారుణమైన ఓటమినే మూటగట్టుకుంది. ముఖ్యంగా మునుగోడు తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయినా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఓడిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకి కల్పించలేకపోతుంది. అంతేకాదు పులిమీద పుట్రాల రాష్ట్రంలోని ఏ రాజకీయ పరిణామం జరిగినా అది ఢిల్లీ లిక్కర్ స్కామ్ అయిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారమైనా బిఆర్ఎస్ బిజెపిల మధ్య వ్యవహారంగానే మారిపోవడం వలన కాంగ్రెస్ రాజకీయంగా మరింత బలహీనమై మూడోపక్షంగా చేష్టలు ఉడిగి చూస్తుంది. మరొకవైపు బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో తన ఓటు బ్యాంకుని 7.1 శాతం నుండి 19.4శాతానికి పెంచుకొని నాలుగులోక్‌సభ స్థానాలు గెలవటమే కాదు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలిచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గణనీయమైన ఫలితాలు సాధించడంలో బిజెపి పార్టీశ్రేణులలో ఆత్మవిశ్వాసం పెరగటం, బిజెపి జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెట్టడంతో బిఆర్ఎస్‌కి బలమైన పోటీదారుగా బిజెపి పార్టీ నిలబడుతుంది. మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి పార్టీ గెలవక



పోయినా బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థిగా నిలిచి రెండవస్థానంలో నిలవటం రాబోయే శాసనసభ ఎన్నికలు నాటికి మరింత బలం పుంజుకొని తానే బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థులు కాగలమని బిజెపి ఆశిస్తుంది. కానీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కి ఉన్నట్లుగా బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం గెలిచే బలమైన అభ్యర్థులు దొరకకపోవడం ఆపార్టీ బలహీనతను తెలియచేస్తుంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలహీనతలను అధిగమించి ఎవరు బిఆర్ఎస్‌ని ఓడించి అధికారంలోకి రాగలుగుతారనేది తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ విజయం సాధించింది కానీ రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడిన ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని బలం పుంజుకుంటున్న ప్రతిపక్షాల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకొని మూడోసారి విజయం సాధించడటం అధికార పక్షానికి అంత సులభం కాదనే అభిప్రాయం రాజకీయవిశ్లేషకుల నుండి వ్యక్తమవుతుంది. సంక్షేమ కార్యక్రమాల అండతో కెసిఆర్ చరిష్మాతో మూడోసారివిజయం సాధించాలని అధికార బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంటే అంతర్గత సమస్యలతో కాంగ్రెస్‌సంస్థాగత బలహీనతతో బిజెపి బిఆర్ఎస్‌కి దీటైన ప్రత్యామ్నాయంగా ప్రజలలో ఇప్పటికీ నమ్మకం విశ్వాసం కల్పించలేక పోతున్నాయి. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిల రాష్ట్ర నాయకత్వాలు రాజకీయాలలో తలపండిన కెసిఆర్‌ని ఏమేరకు ఎదుర్కొని బిఆర్ఎస్ విజయాన్ని ఆపగలుగుతారనే ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం దొరకటం లేదనే చెప్పాలి. ఇప్పటికీ బిఆర్ఎస్ రాష్ట్రంలో 20నియోజకవర్గాలలో సునాయాసంగా గెలిచే అవకాశాలు స్పష్టంగాకనిపిస్తున్నాయి. 51 నియోజకవర్గాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్‌కి అపజయమే ఎదురు కాలేదు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలమైన పార్టీగా కనిపిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. కానీ మునుగోడు ఉపఎన్నికలో గెలుపు కోసం బిఆర్ఎస్ చెమటోడ్చిన తీరు చూస్తుంటే ఆపార్టీదుర్భేద్యమైన కోట ఏమీకాదు అనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కంటే ప్రతిపక్షాలు రాష్ట్రంలో బలం పుంజుకున్నాయని భావిస్తున్న కెసిఆర్ హ్యాట్రిక్ విజయంసాధించి జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పడానికి మూడోసారి గెలవటం కోసం అటు ఎంఐఎం సహకారం, ఇటు వామపక్షాలమద్దతు తీసుకోవాలని భావిస్తున్నారు. 1994 నుండి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కాంగ్రెస్‌పార్టీలు వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటే తెలంగాణరాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా బిఆర్ఎస్ రెండు పర్యాయాలు వరుసగా గెలిచి అధికారం నిలబెట్టుకుంది. అదే సంప్రదాయం పునరావృతం అయితే టిఆర్ఎస్ అధికారానికి దూరంగా జరగాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రంలో ప్రధాన పార్టీలు బలంపుంజుకుంటే ఏపార్టీకి మెజార్టీ రానిపరిస్థితి ఏర్పడి సర్కారు ఏర్పడే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్‌కి 104 మంది ఎమ్మెల్యేలు మిత్రపక్షం ఎంఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేలుంటే రాష్ట్ర శాసనసభలో ఈ రెండుపార్టీల ప్రాతినిధ్యం 93శాతంగా ఉంది. అయితే రాబోయే శాసనసభ ఎన్నికలలో ఎంఐఎం తన పట్టు నిలుపుకునే అవకాశం ఉంది. కానీ బిఆర్ఎస్ అసెంబ్లీలో తన ప్రాతినిధ్యాన్ని ఈ స్థాయిలో నిలుపుకోలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ గత రెండు ఎన్నికలలో గెలిచిన 20అసెంబ్లీ స్థానాలకంటే మెరుగైన ఫలితాలు సాధించినా బిజెపి ప్రస్తుతం తనకున్నముగ్గురు శాసనసభ్యుల బలాన్ని పెంచుకున్నా వైయస్సార్ తెలంగాణ పార్టీ బహుజన సమాజ్ పార్టీ తెలుగుదేశం పార్టీలు బోణికొట్టినా టిఆర్ఎస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అయిన 60 అసెంబ్లీ స్థానాలు గెలవలేని పక్షంలో రాష్ట్రంలో మొదటిసారి సంకీర్ణ సర్కారు ఏర్పడే అవకాశంలేకపోలేదు. టిఆర్ఎస్ గత రెండు ఎన్నికలలో ఏకపక్ష విజయాలు సాధించడం వలన పూర్తిస్థాయి మెజార్టీ సాధించింది. పశ్చిమబెంగాల్ తరహాలో మమతా బెనర్జీ మూడోసారి గెలిచి అధికారంలోకి వచ్చిన విధంగానే బిఆర్ఎస్ కూడా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని కెసిఆర్ నమ్ముతున్నారు. ఎలక్షన్ ఇంజినీరింగ్ సోషల్ ఇంజినీరింగ్‌తో ప్రతికూలతను కూడా అనుకూలంగా మార్చుకొని గుజరాత్‌లో విజయం సాధించిన విధంగానే తెలంగాణలో కూడా పాగా వేయాలని బిజెపి చూస్తుంది. అలాగే ఎలాంటి ప్రయత్నం, కష్టం పోరాటం లేకుండా హిమాచల్‌ప్రదేశ్‌లో విజయం సాధించిన విధంగానే చాపకిందనీరులాగా తెలంగాణలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ ఆశిస్తుంది. అయితే మరొకసారి బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిస్తే ఆ గెలుపు టిఆర్ఎస్ బలం కంటే ప్రతిపక్షాల బలహీనతగానే భావించాలి. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 212, మృతులు-2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,79,761

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 212 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,761 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,534 మంది కోలుకోగా 2509మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,718కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,780కి చేరగా,79,88,228 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,800కి చేరింది. అందులో 67,55,814మంది కోలుకున్నారు.71,565మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,232 చేరింది.అందులో 40,31,646మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,494కి చేరింది.అందులో 35,56. 366 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారు

### రామజన్మభూమిపై ఆర్‌జెడి నేత వివాదాస్పద వ్యాఖ్యలు



**పాట్నా, జనవరి 7:** ఆర్‌జెడి బీహార్‌శాఖ అధ్యక్షుడు జగదానంద్‌సింగ్ అయోధ్య లోని రామజన్మభూమిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్వేష భూమిలో రామాలయాన్ని నిర్మిస్తున్నారని జగదానంద్‌సింగ్ అన్నారు. ఆలయాన్ని నిర్మించే స్థలాన్ని ఉద్దేశిస్తూ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము హేరామ్‌ను నమ్ముతామని, జై శ్రీరామ్‌ని కాదని ఆయన అన్నారు. కేంద్ర హోంమంత్రి ఇటీవల త్రిపురలో మాట్లాడుతూ రామాలయం వచ్చే ఏడాది జనవరి 1నాటికి సిద్ధమవుతుందని చెప్పిన నేపథ్యంలో జగదానంద్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారని, అంత:పురంలో ఖైదీని చేస్తున్నారని, రాముడు ఇప్పుడు ప్రజల హృదయాలను వదిలేసి ఆల యంలో కూర్చుంటాడా? అని జగదానంద్‌సింగ్ ప్రశ్నించారు. రాముడు దేశమం తటికీ చెందినవాడు కాదా? భారత దేశ ప్రజల హృదయాల నుంచి రాముడిని ఎవరూ లాక్కోలేరు, రాళ్లతో నిర్మించిన విలాసవంతమైన భవనానికి పరిమితం చేయలేరు, శ్రీరాముడు అయోధ్యలోగానీ, లంకలోగానీ లేడు. శబరి గుడిసెలో ఉన్నాడు అని జగదానంద్‌సింగ్ అన్నారు.

## పార్లమెంట్‌కు వెళ్లేందుకు భయమేస్తోంది

### ప్రధాని మోడీ గతంలో చేసిన ఓ వ్యాఖ్యపై

### ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ ఛలోక్తి



**పూణె, జనవరి 7:** శరద్ పవార్ నా చేతిని పట్టుకొని రాజకీయాల్లోకి నడిపిం చారని అంగీకరించడానికి నాకు ఎలాంటి సందేహం లేదు అని 2016లో ఒకరు తన గురించి వ్యాఖ్యానించారని, ఆ మాటలు గుర్తొస్తే తనకు పార్లమెంట్‌కు వెళ్లేందుకే భయమేస్తోందని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని మోడీ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ఆయన అన్న మాటల్ని పరోక్షంగా గుర్తు చేస్తూ పవార్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మహారాష్ట్రలోని పింప్రిలో జరిగిన ప్రపంచ మరాఠీ సదస్సులో పవార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సదస్సులో పాల్గొన్న కేంద్ర మాజీ హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండే మాట్లాడుతూ...తాను పవార్ స్కూల్‌లోనే రాజకీయ పాఠాలు నేర్చుకున్నానన్నారు. పవార్ మరాఠీలంటే ఎంతో ప్రేమ అని, వారి కోసం ఎప్పుడు ఏ పక్షంతో వస్తారో ఊహించలేక పోయేవాళ్లమని షిండే అన్నారు. షిండే తనను పొగడ్తల్లో ముంచెత్తడంపై ఆ తర్వాత ప్రసంగించిన పవార్ స్పందించారు. నా దగ్గర పాఠాలు నేర్చుకున్నానని షిండే అన్నారు.నాకు భయం వేస్తోంది. ఎందుకంటే...రాజకీయాల్లో ప్రవేశించడానికి నా చేతిని పట్టుకున్నానని ఒకరు గతంలో అన్నారు. అప్పటి నుంచి పార్లమెంట్‌లో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉంది అని పవార్ ఛలోక్తి విసిరారు. ప్రధానిమోడీ 2016లో పూణెలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ శరద్‌పవార్ తన చేతిని పట్టుకొని రాజకీయ జీవితంలో నడిపించారని అంగీకరించడానికి తనకు ఎలాంటి అనుమానం లేదని అన్నారు.


## కాంగ్రెస్‌నేత కూడా జరిమానా కట్టారు

### బిజెపి నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ, జనవరి 7:** విమానంలో ఓ మహిళపై సహ ప్రయాణికుడొకరు మూత్ర విసర్జన చేసిన ఘటన దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఇప్పుడు బిజెపినేత ఒకరు కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న ఓ నేతనుద్దేశిస్తూ చేసిన విమర్శలు చర్చనీయంగా మారాయి. కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న నేతల్లో రెండో స్థానంలో కన్నయ్యకుమార్ ఉన్నారని, ఆయన 2015లో జెఎన్‌యులో చదివేటపుడు బహిరంగ మూత్ర విసర్జనకు పాల్పడి రూ.3000 జరిమానా కూడా కట్టారని బిజెపి నేత అమిత్ మాలవీయ ఆరోపించారు. 2015, జూన్ 10నఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. ఆ సమయంలో కన్నయ్య కుమార్ ఎఐఎస్‌ఎఫ్ అనే విద్యార్థి సంఘం నేతగా ఉన్నారు. ఆ సమయంలో కన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో బహిరంగ మూత్ర విసర్జన చేయగా, ఓ విద్యార్థిని గుర్తించి నిలదీశారని, అందుకు ఆమెపై కన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరించారని మాలవీయ తెలిపారు. జరిగిన ఘటనపై ఆ విద్యార్థిని జెఎన్‌యు అధికారుల దృష్టికి తేగా, జరిమానా విధించారని మాలవీయ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఆ విద్యార్థిని కన్నయ్యను నకిలీ విప్లవ కారుడని విమర్శించారని మాలవీయ గుర్తు చేశారు. కాగా, ఈ ఆరోపణలను గతంలో కన్నయ్య ప్రాతినిధ్యం వహించిన ఎఐఎస్‌ఎఫ్ ఖండించింది. కన్నయ్య ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే బిజెపి నేత ఈ ఆరోపణ చేశారని ఆ సంస్థ పేర్కొంది. మరోవైపు కాంగ్రెస్‌లో కన్నయ్యకున్న ప్రజాదరణ గురించిన తన వ్యాఖ్యలపై మాలవీయ వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఓ సందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీలో అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతల్లో రాహుల్‌గాంధీ మొదటి స్థానంలో ఉండగా, కన్నయ్యది రెండో స్థానమని పేర్కొన్నారని మాలవీయ గుర్తు చేశారు.

## పంజాబ్‌లో కీలక పరిణామం.. మంత్రి పదవికి ఆప్ నేత ఫౌజా సింగ్ రాజీనామా



**ఛండీగఢ్, జనవరి 7:** పంజాబ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఆహారశుద్ధి, ఉద్యానవన శాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారీ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే వైదొలుగుతున్నట్లు తెలుపుతూ తన రాజీనామా లేఖను సమర్పించారు సరారీ. తాను పార్టీకి నమ్మకమైన సైనికుడినని, పార్టీలోనే కొనసాగుతనని స్పష్టం చేశారు.

అయితే తనపై అవినీతి ఆరోపణలు వచ్చిన కొన్ని నెలల్లోనే రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. మంత్రి ఫౌజా సింగ్ సరారీపై నాలుగు నెలల క్రితం అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన ఓఎస్‌డి తర్సెమ్ లాల్ కపూర్‌తో మాట్లాడిన ఓ ఆడియో వెలుగులోకి రావడం మంత్రిని ఇరుకునపెట్టింది. ఆహారధాన్యాల కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు తీసుకునే విషయంపై ఇరువురు మాట్లాడుత కున్నట్లు ఆ ఆడియోలో బయటపడింది. దీంతో మంత్రితో పాటు ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఫౌజాను మంత్రివర్గం నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. అయితే ఆ ఆరోపణలను ఖండించారు ఫౌజా.

# నిరుద్యోగానికి ఛాంపియన్‌గా హర్యానా



**న్యూఢిల్లీ, జనవరి 7:** బిజెపి ప్రభుత్వ పాలనలోని హర్యానాలో నిరుద్యోగం ఛాంపియన్‌గా మారిందని నిరుద్యోగానికి ఛాంపియన్‌గా ఇపుడు హర్యానా నిలుస్తోందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి వంటివే చిన్న, మధ్యతరగతి వ్యాపారులను ఛిన్నాభిన్నం చేసాయన్నారు. హర్యానాలో భారత్‌జోడో యాత్ర సందర్భంగా రాహుల్ అధికార బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం మోడీపై విమర్శల దాడిచేసారు. హర్యానాలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వంపై విమర్శలు సంధించిన రాహుల్ నిరుద్యోగం ఛాంపియన్‌గా హర్యానా అందరినీ అధిగమించిందని ఎద్దేవాచేసారు. సోషల్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాలకు సంబంధించిన పలువురుప్రముఖులు రాహుల్ జోడో యాత్రలో పాల్గొన్నారు. 2022లో హోల్‌బర్గ్ పురస్కారం పొందిన ప్రొఫెసర్ శీలాసెన్ జాస్నాఫ్, ప్రొఫెసర్ జే హెచ్ జాసనాఫ్,

### జోడోయాత్రలో రాహుల్ గాంధీ

వారణాశి చరిత్ర ప్రొఫెసర్ డా.మహ్మద్ ఆరిఫ్ వంటిప్రముఖులు ఈ యాత్రలో రాహుల్‌గాంధీ వెంట నడిచారు. హర్యానానుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపీందర్‌సింగ్ హుడా, కుమారి సెల్జా, దీపేందర్‌సింగ్ హుడా, కరణ్‌సింగ్ దలాల్, ఉదయ్‌భాన్, కుల్దీప్‌శర్మ తదితరులు రాహుల్ యాత్రలో కలిసి నడిచారు. వచ్చే మరికొన్నిరోజులపాటు కర్నాల్, కురుక్షేత్ర, అంబాలాజిల్లాల్లోపర్యటించి తదనంతరం పంజాబ్‌లోప్రవేశిస్తుంది. రాహుల్‌భద్రతా ఏర్పాట్లపై లోపాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ ఎత్తిచూపించారు. దీనితో హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ వెంటనే స్పందించి రాహుల్‌యాత్రకు భారీ బందోబస్తుఏర్పాట్లుచేసామని రాష్ట్రం మొత్తం కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసినట్లు తెలి పారు. ఇప్పటివకూ 3122 కిలోమీటర్లు కవర్ చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. 108 రోజులపాటు నడిచిన ఈయాత్ర 49జిల్లాలను తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాన్ని కవర్ చేసింది. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ హర్యానా మొదటిదశ, ఢిల్లీల్లో పూర్తి చేసుకుంది.

# వారణాసి నుంచి దిబ్రూగఢ్‌కి రివర్ క్రూయిజ్

### 13న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**లక్నో, జనవరి 7:** ఉత్తరప్రదేశ్‌లోని పుణ్య క్షేత్రం వారణాసి నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని డిబ్రూగఢ్ వరకు 4వేల కిలోమీటర్ల సుదీర్ఘ రివర్ క్రూయిజ్‌ను జనవరి 13న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. గంగా విలాస్ క్రూయిజ్ పేరుతో ఈ నౌక వారణాసి నుంచి బంగ్లా మీదుగా అస్సోంలోని దిబ్రూగఢ్‌కు 3200 కిలోమీటర్లు ప్రయాణిస్తోంది. ఈ విలాసవంతమైన నౌకా ప్రయాణాన్ని జనవరి 13న ప్రధాని మోడీ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. 50 రోజుల పాటు 27 నదులగుండా ఈ లగ్జరీ క్రూయిజ్ సాగనుంది. అంతేకాకుండా ఈ క్రూయిజ్ షిప్ పర్యాటకులకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలతో సహా 50 వారసత్వ సంపదలుగా భావించే ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తోంది. దాంతో పాటు అదనంగా సుందర్బన్స్ డెల్టా, కజిరంగా నేషనల్ పార్క్‌తో పాటు జాతీయ పార్కులు, అభయారణ్యాల గుండా కూడా ఈ షిప్ వెళ్లనుంది. గంగా విలాస్ క్రూజ్ గాజీపూర్, బక్సర్, పాట్నా మీదుగా కోల్‌కతా చేరుకుంటుంది. ఈ నౌక గంగ, బ్రహ్మపుత్ర నదులపై సాగుతుంది. సంగీతం, సాంస్కృతం కార్యక్రమాలు, జిమ్, స్పా, అబ్జర్వేటరీ మొదలైనవి ఈ క్రూయిజ్ జర్నీని ఆస్వాదించడానికి అందుబాటులో ఉంచారు. ప్రపంచ వారసత్వ ప్రదేశాలు, వన్యప్రాణులు అభయారణ్యాలు, కాజిరంగా, సందర్బన్ నేషనల్ పార్కులలో కూడా ఒడ ఆగుతుంది. క్రూయిజ్ షిప్‌లో అపార్ట్‌మెంట్‌ను మెటా ఉద్యోగి12యేళ్ల పాటు లీజుకు తీసుకున్నాడు . ఈ నౌక 20వ తేదీన ఫరక్కా, ముర్షిదాబాద్ మీదుగా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశించి 15 రోజుల పాటు బంగ్లాదేశ్‌లో ప్రయాణిస్తుంది. తర్వాత మళ్లీ శివసాగర్ సమీపంఒల భారత సరిహద్దులోకి ప్రవేశిస్తుంది. జనవరి 13న ప్రారంభించనున్న డ్రైవింగ్ కార్యక్రమానికి అన్ని సన్నాహాలు చేసినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# జల్లికట్టుకు తమిళనాడు ప్రభుత్వం పచ్చజెండా



**చెన్నై, జనవరి 7:** సంక్రాంతి పండుగ అంటేనే సంస్కృతి, సంప్రాదాయలు, సరదాలు సంబురాలు..దక్షిణాది రాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. తాజాగా తమిళనాడుకు చెందిన సాంప్రదాయ క్రీడ జల్లికట్టుకు స్టాలిన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జల్లి కట్టు అంటేనే ఎద్దులను మచ్చిక చేసుకోవడం, ఇందుకు ఏ ఆయుధాన్ని ఉపయోగించకుండా తమ నేర్పుతో ఎద్దులను లొంగదీసుకుంటారు. అయితే ఈ సాంప్రదాయ జల్లికట్టుని తమిళనాడుతో పాటు ఎపిలోని చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో కనుమ పండుగ నాడు నిర్వహిస్తారు. వాస్తవానికి ప్రతియేటా జనవరి మొదటి రోజు నుంచే పుదుక్కోటై నుంచి జల్లికట్టు సందడి మొదల వుతుంది. అయితే జల్లికట్టు నిర్వహణకు అధికారుల నుంచి అనుమతులు నిరాకరణ కారణంగా ఇప్పటి వరకూ జల్లికట్టు పోటీలు మొదలు కాలేదు. సుప్రీంకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉన్న కారణంగా జల్లికట్టు పోటీల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. జల్లికట్టు కసం రాష్ట్రంలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలతో జల్లికట్టు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. నేటి నుంచి జరుగనున్న జల్లికట్టు పోటీలు జరుగనున్నాయి. పోటీలను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు కొన్ని సూచనలు చేశారు. తప్పనిసరిగా కొవిడ్ వ్యాక్సినేషన్,నెగెటివ్ సర్టిఫికెట్‌లు ఉండాలని పేర్కొంది. అంతేకాకుండా వీక్షకుల సంఖ్యను కూడా పరిమితం చేసింది ప్రభుత్వం మూడు వందలకు మించకుండా ఆంక్షలు విధించింది. జల్లికట్టు పోటీల నిర్వహణకు తప్పనిసరిగా కలెక్టర్ అనుమతి ఉండాలని పేర్కొంది. తమిళనాడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే జల్లికట్టు పోటీలకు ప్రాధాన్యతుంది. జనవరి 15న అన్న్యాపురం, 16న పాలమేడు, 17న అలంగా నల్లూరులో పోటీలను నిర్వహించడానికి నిర్వాహకులు రెడీ అవుతున్నారు. అయితే ఈ మూడు చోట్ల మరింత జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిది. తొలిసారిగా చెన్నైలో జల్లికట్టు పోటీలకు ప్రయత్నాలు చేస్తున్నారు ప్రముఖ నటుడు రాజకీయ నేత కమల్ హాసన్. ఎంఎంఎం తరపున చెన్నైలో జల్లికట్టు పోటీలు నిర్వహించాలని కమల్ హాజన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని అనుమతులు కోరారు.ఒకవేళ స్టాలిన్ ప్రభుత్వం కనుక అనుమతులు ఇస్తే, తొలిసారిగా జల్లికట్టు పోటీలు చెన్నై మహానగరంలో జరుగనున్నాయి.

# జమ్ముకాశ్మీర్‌లో ఆజాద్‌కు షాకిచ్చిన కీలక నేతలు



**శ్రీనగర్, జనవరి 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన' భారత్ జోడో యాత్ర' జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ముంగిట ఆ పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది. గతేడాది అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్‌ను వీడి జమ్మూకశ్మీర్‌లో కొత్త పార్టీ పెట్టిన సీనియర్ నేత గులాం నబీ ఆజాద్‌కు షాక్ తగిలింది. ఆజాద్ స్థాపించిన డెమొక్రటిక్ ఆజాద్ పార్టీ (డిఎపి)లో చేరిన ఆయన విధేయులు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. జమ్మూకశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్, మాజీ మంత్రి పీర్జాదా మొహమ్మద్ సయీద్ సహా 17 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చారు. చాంద్, బల్వాన్ సింగ్ గులాం నబీ ఆజాద్‌కు విధేయులు. ఆజాద్‌తోపాటు కాంగ్రెస్‌ను వీడిన వీరు ఆయన నెలకొల్పిన డిఎపిలో చేరారు. అయితే రాష్ట్రంలో డిఎపి సెక్యులర్ ఓట్లను చీల్చే ప్రమాదం ఉందని, దానివల్ల బిజెపి బలోపేతం అవుతుందని భావించిన నేతలు తిరిగి సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వీరంతా ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు కేజి వేణుగోపాల్, జైరాం రమేశ్, ఎఐసిసి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రజనీ పాటిల్ సమక్షంలో తిరిగి సొంత గూటికి వచ్చారు. ఆజాద్‌తో స్నేహంవల్లే కాంగ్రెస్‌ను వీడి తాము తప్పు చేశామని నేతలు ఈ సందర్భంగా పేర్కొ న్నారు. భారత్ జోడో యాత్ర మరి కొన్ని రోజుల్లో జమ్మూకశ్మీర్‌లో ప్రవేశిస్తున్న నేప థ్యంలో ఈ పరిణామం కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. నేషనలిస్ట్ కాంగ్రెస్, పిడిపి అధి నేతలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, శ్రీనగర్‌లో ఈ యాత్రలో రాహుల్‌తో కలిసి నడుస్తామని ప్రకటిం చారు.దాంతో, జమ్మూకశ్మీర్‌లో రాజకీయ పరిణామాలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారబోతున్నాయి. కొత్త పార్టీతో ముందుకెళ్లాలని చూసిన ఆజాద్‌కు, అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపికి ఇది మింగుడు పడబోదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీహార్‌లో కులాలసర్వే ప్రారంభం

### రెండుదశల్లో కులగణనకు ప్రణాళిక మార్చినాటికి పూర్తి సర్వే నివేదిక



**పాట్నా, జనవరి 7:** బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం కుల గణనను చేపట్టింది. శనివారం నుంచే ప్రారంభించిన ఈసర్వే ఒక చరిత్రాత్మక సర్వే అని డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అందుతున్న సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆయన అన్నారు. బీహార్‌రాష్ట్రం మొత్తం ఈ సర్వే ప్రారంభం అయింది. మహాఘట బంధన్‌ప్రభుత్వం ఆధ్వర్యంలో బీహార్‌చరిత్రలో మొట్టమొదటిసారి కులగణన జరుగుతోంది. ఈ సర్వేద్వారా ప్రభుత్వం మొత్త ఒశాస్త్రీయ వివరాలను సేకరిస్తోంది. ప్రజలకు చేపట్టే అభివృద్ధి, సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆర్‌జెడి అదినేత చెప్పారు. భారతీయ జనతాపార్టీ పేదల వ్యతిరేకపార్టీ అని నిరంతరం కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చిందని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ చొరవతోనే ఈ సర్వే ప్రారభం అయిందని ఆయన అన్నారు. కులగణనను సత్వరమే చేపట్టాలని కూటమిలోని మిత్రపక్ష పార్టీలు కూడా నితీష్‌కుమార్‌పై ఒత్తిడి తెచ్చాయి. బీహార్‌లో రెండుదశల్లో ఈసర్వే పూర్తిచేస్తారు. మొదటిదశలో అన్ని కుటుంబాలను కూడా సర్వేలో చేరుస్తారు. ఈనెల 21వ తేదీ వరకూ ఈ సర్వే చేస్తారు. రెండోదశ సర్వే మార్చిలో ప్రారంభిస్తారు. అన్ని కులాలు ఉపకులాలసర్వే ఇందులో జరుగుతుంది. ఈసర్వేతో వివిధ వెనుకబడిన తరగతుల ఆర్థికస్థితిగతులు కూడా తెలుస్తాయని చెపుతున్నారు. తొలివిడతగా పాట్నాలోని బ్యాంక్‌రోడ్‌ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు సర్వేనిర్వహించారు. మొత్తం పాట్నా జిల్లాలోని 12,696 బ్లాక్‌లలోను ఈసర్వేను పూర్తిచేస్తామని పాట్నా కలెక్టర్ చంద్రశేఖర్‌సింగ్ తెలిపారు. మార్చినాటికే ఈ కులాల సర్వే పూర్తిచేస్తామని, రాష్ట్రప్రభుత్వం ఈ కసరత్తు కోసం 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వంలోని సాధారణపరిపాలనశాఖ ఈ సర్వేను పర్యవేక్షిస్తోంది. నోడల్ ఏజెన్సీగా కూడా వ్యవహరిస్తోంది.

# ఎన్నికల బాండ్లతోనే టిఎంసికి భారీ విరాళాలు!



**కోల్‌కత్తా, జనవరి 7:** తృణమూల్‌కాంగ్రెస్ పార్టీకి వస్తున్న రాబడుల్లో 96 శాతం ఎన్నికల బాండ్లద్వారానే సమకూరింది. పార్టీ ఎన్నికల సంఘానికి ఇచ్చిన వార్షిక ఆడిట్ నివేదికలోనేఈ అంశాన్ని స్పష్టంచేసింది. బాండ్లద్వారా వచ్చిన రాబడులు గత ఏడాది 42 కోట్లుగా ఉంటే 2022లో ఆ మొత్తం 528.14 కోట్లకుపెరిగింది. ఎన్నికల బాండ్లరూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. పార్టీ విడుదలచేసిన ఈ నివేదికప్రకారంచూస్కేత టిఎంసి మొత్తం ఆదాయం గత ఏడాది 545.74 కోట్లరూపాయలుగా చూపించింది. వీటిలో 528.14 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారానే సమకూరింది. 14.36 కోట్లు ఫీజులు, చందాలు, పార్టీ క్రియా శీలక, ప్రాథమిక కార్యకర్తలనుంచి సేకరించిన వసూళ్లనుంచి వచ్చింది. టిఎంసి పరంగా 42కోట్లు ఎన్నికల బాండ్లనుంచి వస్తే ఈ ఏడాది భారీ మొత్తం వచ్చింది. టిఎంసి వ్యయం 132.52 కోట్లుగా ఉంది. ఆ మొత్తం గత ఏడాది 268.33కోట్లుగా ఉంది.



## నిత్యావసరాలపై అధిక ధరల మోత

### ఆందోళనలో పాకిస్తాన్ ప్రజలు

### వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, జనవరి 7:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నట్లు తాజా వార్తా కథనాల ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ లెక్కల ప్రకారం వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదైంది. ఇప్పటికే చికెన్, గోధుమ పిండి ధరలు విపరీతంగా పెరగగా, తాజాగా వంటనూనెలు, నెయ్యి ధరలు అధికమయ్యాయి. మార్చి మూడో వారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుండటంతో ఆ దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆ సమయంలో వంట నూనెలు, నెయ్యికి 25 శాతంమేర అధిక డిమాండ్ ఉంటుంది. ఆలోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశ ఆర్థికనిపుణులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. ఇప్పటికే వంట నూనెలు, నెయ్యి ధరలు లీటర్‌కు సగటున రూ.26 చొప్పున పెరిగాయి. రానున్న రోజుల్లో మరో రూ.20 వరకూ పెరగవచ్చునని అంచనా. దిమాండ్‌కు తగినంతగా సరఫరా లేకపోవడం వల్లే నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. పాకిస్థాన్ ప్రజలు వినియోగించే వంటనూనెల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడ్డారు. ప్రస్తుతం ఆ దేశాన్ని నిధుల కొరత వేధిస్తుండటంతో అవసరానికి సరిపడా దిగుమతి చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతమున్న నిల్వలు మూడు, నాలుగు వారాలకు మాత్రమే సరిపోతాయని సరఫరాదారులు చెబుతున్నారు. ఈలోగా దిగుమతులు రాకపోతే ధరలు మరింత పెరగనున్నట్లు వారు తెలిపారు. పాకిస్థాన్ కస్టమ్స్ గోదాముల్లో 3,58,000 టన్నుల వంటనూనె ఉన్నది.అయితే, దానిని మార్కెట్లోకి విడుదల చేయాలంటే బ్యాంకులు లెటర్ ఆఫ్ క్రెడిట్స్ క్లియర్ చేయాలి. పాకిస్థాన్‌లో ఈ వారం ధరల పెరుగుదలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చికెన్ 16.09శాతం,బాస్మతి బియ్యం 5.16శాతం, గోధుమ పిండి 4.87, అరటిపళ్లు 2.97, ఉల్లిగడ్డలు 2.65, రొట్టెలు1.24, ఉప్పు 1.07 శాతం పెరిగాయి.

## గుజరాత్‌లో చెక్ డ్యామ్‌కు మోడీ తల్లి పేరు



**అహ్మదాబాద్, జనవరి 7:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ మోడీ ఇటీవల కన్నుమూసిన విషయం విదితమే. ఆమెకు నివాళిగా గుజరాత్‌లోని ఓ చెక్ డ్యామ్‌కు ఆమె పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. దాదాపు రూ.15 లక్షలతో రాజ్‌కోట్-కలావడ్ రోడ్డులోని వాగుదాడ్ గ్రామ సమీపంలో న్యారీ నది వద్ద ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్ ఈ డ్యామ్ నిర్మాణ బాధ్యతలను చూసుకుంటోంది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే దర్షితాషా, రాజ్‌కోట్ మేయర్ ప్రదీప్ దావ్ సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. ప్రధాని మోడీ తల్లికి నివాళిగా ఈ చెక్ డ్యామ్‌కు హీరాబా స్మృతి సరోవర్ అని నామకరణం చేయనున్నట్లు ప్రకటించారు గిర్‌గంగా పరివార్ ట్రస్ట్ వాళ్లు. తద్వారా అయిన వాళ్లు దూరమైనప్పుడు ఓ మంచి పని చేయాలనే ఆలోచన మరికొందరిలో కలుగుతుదని ఆశిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్, పూర్తిగా విరాళాల సేకరణతోనే గత నాలుగునెలల్లో 75 చెక్ డ్యామ్‌లు కట్టించింది. ప్రస్తుత డ్యామ్ నాలుగు వందల ఫీట్ల పొడవు, 150ఫీట్ల వెడల్పు ఉంటుందని, ఒక్కసారి డ్యామ్ నిండితే తొమ్మిది నెలల వరకు నీరు ఎండిపోదని, చుట్టుపక్కల గ్రామాలకు నీటి సమస్య తీరనుందని ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు.




## అమెరికాలో టీచర్‌పై ఆరేళ్ల విద్యార్థి కాల్పులు

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికాలోని ఓ ఎలిమెంటరీ స్కూల్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల వయసున్న విద్యార్థి ఒకరు గన్‌తో తన టీచర్‌పై కాల్పులు జరిపాడు. దీంతో తీవ్రగాయాలపాలైన టీచర్‌ను మిగతా టీచర్లు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఈ టీచర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వివరించారు. ఈఘటనలో విద్యార్థులు ఎవరికీ ఏమీ కాలేదని టీచర్లు తెలిపారు. వర్జీనియా రాష్ట్రంలోని రిచ్నెక్ ఎలిమెంటరీ స్కూలులో శుక్రవారం నాడు ఈ దారుణం చోటు చేసుకుంది. కాల్పులు జరిపిన కుర్రాడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ప్రాథమిక విచారణలో తేల్చారు. ఆ కుర్రాడి చేతికి గన్ ఎలా వచ్చిందనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సిటీలోని స్కూళ్ల సూపరింటెండెంట్ జార్జి పార్కర్ స్పందిస్తూ, ఆరేళ్ల బాటు గన్‌తో కాల్పులు జరిపాడన్న వార్త తనను షాక్‌కు గురిచేసిందని అన్నారు. టీనేజ్ పిల్లలకు తుపాకులు అందుబాటులోలేకుండా చూడాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా గతేడాది అమెరికాలో జరిగిన తుపాకీ కాల్పుల ఘటనల్లో 44వేల మంది చనిపోయారని అధికారులు చెప్పారు. ఇందులో దాదాపు సగం హత్యలు, ప్రమాదాలు, ఆత్మరక్షణ కోసం జరిగినవి కాగా, మరో సగం ఆత్మహత్యలని పేర్కొన్నారు.

## 66.81 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 67.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,జనవరి 7:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ మహమ్మారిగానే విస్తరిస్తోంది. శనివారం నాటికిమొత్తం 66.81 కోట్లమందికికరోనాసోకినట్లు తేలింది. వారిలో చికిత్స పొందుతూ 67.10 లక్షలమందిచనిపోయారు. మరో 44,684 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.86లక్షలమంది చనిపోయారు. మరో 7429 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.19 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.82 లక్షల మందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.66 కోట్లవరకూ ఉన్నాయి. మరో 37.74 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 20.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.15 లక్షలమందిచనిపోయారు. మరో 15,6896 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.44కోట్లకుపైగా ఉంటే మరో 1.30 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 6.71 కోట్లకుపైగా నమోదుకాగా 13.43 లక్షలమంది చనిపోయారు. మరో 10,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,371 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,588 మంది ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.37 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,701 మంది చనిపోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,56,684 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందుతున్నాయి.

# ఇసుక బండిని ఢీ కొట్టిన వాహనం

## ఇద్దరు అక్కడికక్కడే మృతి - మరొకరికి తీవ్ర గాయాలు

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయిజిల్లా అగళి మండల పరిధిలోని కసాపురం సమీపంలో కసాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇసుకను నింపుకోవడానికి ఎడ్ల బండి ద్వారా పోతుండగా వెనుక నుంచి ఐచర్ వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో గోవిందప్ప(35), తిమ్మేగౌడ(34) అక్కడికక్కడే మృతి చెందారు. ఎడ్ల బండిని తోలుతున్న శివన్నకు తీవ్ర గాయలు కావడంతో అతన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. శనివారం తెల్లవారు జామున 5 :30 ప్రాంతంలో సువర్ణ ముః నది నుంచి ఇసుకను తీసుకురావడానికి ఎడ్ల బండి ద్వారా వీరు బయల్దేరగా ఆ సమయంలో మంచు ఆవరించిన కారణంతోపాటు వాహన చోదకుల అజాగ్రత్త వల్ల మూడు నిండు ప్రాణాలు అంటే అందులో ఇద్దరు మనుషులు, ఒక మూగ జీవి అక్కడికక్కడే మృతి చెందడం మండల ప్రజలను కలచివేసింది. రోజు కూలి చేసుకుని జీవనం సాగించే వీరు యదా ప్రకారం ఉదయాన్నే ఇసుకను తోలడానికి తీసుకురావడానికి ప్రశాంతంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో ఎడ్ల బండి ద్వారా బయల్దేరగా వారిని మృత్యువు కబలించింది. విషం తెలుసుకున్న ఎస్ఐ లావణ్య, పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను ఆరా తీశారు. ఐచర్ వాహన చోదకుడు పరారయ్యాడు. అగళి మండలంలో కసాపురం సమీపంలో 544 హైవే రోడ్డు నూతనంగా ఏర్పాటైన విషయం పాఠకులకు విధితమే. హైవే రోడ్డు హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లాంటివి ఇంకా ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదాలు తరచూ జరగడానికి ఆస్కారం ఉంది. గత మూడు నెలల క్రితం రామనపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆ సమీపంలోనే ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన విషం తెలుసుకున్న జడ్పీటిసి ఉమేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తనవంతుగా రూ.10వేల ప్రకారం 20వేలను అందజేశారు. ఎప్పుడూ జడ్పీటిసి ఉమేష్ మానవ త్వాన్ని చాటుకుంటుంటారు. ఏ ప్రమాదాలు జరిగినా, ఎవరికి ఆసుపత్రి సమస్య వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేస్తుంటారు. అదే విధంగా అగళి చెరువు మరువ పారుతుండటంతో అక్కడ కల్వర్టు ధ్వంసమై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మూడు నెలల క్రితమే రామాపురం వద్ద ఇనుప కడ్డీలను వేయించి తాత్కాలికంగారోడ్డు నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కల్పిస్తున్నారు.

జడ్పీటిసి ఉమేష్ సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు సేవలు అందిస్తుంటారని అక్కడికి వచ్చిన ప్రజలు మాట్లాడుకున్నారు.

ప్రమాదం జరిగిన చోటుకి తండోపతండాలుగా ప్రజలు వచ్చి మృతులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.

# మండల్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలి



శనివారం తెనాలిలో ర్యాలీ నిర్వహించి బిసిసంఘం నేతలు

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** అసమానతలు, హెచ్చు తగ్గులు, అణచివేతలు, న్యాయం, ధర్మం లేకుండా అధికారాలు, అవకాశాలు అన్ని కొద్ది మంది చేతుల్లో బందీ అయ్యాయని వాటికి విముక్తి కల్పించేందుకు బిపి మండల కమీషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. శనివారం బిసి సంక్షేమ సంఘం దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక చినరావూరు పార్కు వద్ద నుండి బోసురోడ్డు, నెహ్రూ రోడ్డు, మీదుగా బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తొలుత జ్యోతిరావు పూలే, అంబేద్కర్ బిపి మండల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసన శంకరరావు మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల ప్రజల యొక్క తలరాతను మార్చే చట్ట సభల్లో ఓబిసికు పార్లమెంట్‌లో దమాషా ప్రకారం రిజర్వేషన్‌లో అన్యాయం జరుగుతుందన్నారు. దమాషా ప్రకారం తాము ఎప్పటినుంచో సీట్ల రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నామని, ఎస్సీలకు 84, ఎస్టీలకు 47 మొత్తం 543సీట్లు ఓబిసి జనాభా ప్రకారం 272సీట్లు లోక్‌సభలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో స్త్రీల యొక్క ప్రాధాన్యతను గుర్తించి చట్ట సభల్లో వారికి సీట్లు కల్పించాలన్నారు. 1996లో అప్పటి హెచ్‌డి దేవే గౌడ్ ప్రభుత్వంలో సిఫార్సులను లోక్‌సభలో ప్రవేశపెట్టారని నేటికి పెండింగ్‌లోనే ఉందన్నారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు. క్రిమిలేయర్‌ను తొలగించకపోవడం వల్ల అన్యాయం జరుగుతుందని దీనిని తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్‌లో కూడా పూర్తి అన్యాయం జరుగుతుందని సుప్రీం కోర్టు తీర్పు బిసిల గుండెల్లో గుణపం దించినట్లు అయ్యిందన్నారు. ప్రధాన మంత్రి మోదీ బిసి అని చెప్పుకుంటూ బిసిలకు వలగపెట్టింది ఏమీ లేదని రాష్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిమగ్న వర్గాల ప్రజా వ్యతిరేకను ఎండగతామని, రాజ్యాధికార దిశగా తాము ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర నాయకులు కె.క్రాంతికుమార్, తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పారేపల్లి మహేష్, గుర్రం ద్వారకా శ్రీను, కొల్లూరి హనుమంతరావు, కందుల సాంబశివరావు గౌడ్, కుర్రా శ్రీను, జిల్లా వ్యాప్తంగా కదలివచ్చిన బిసి సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పథకం లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాల పనులపై అధికారుల ఆరా

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం లే ఔట్లలో ఇళ్ళ నిర్మాణాలు వేగ వంతంగా జరిగేలా మున్సిపల్, హౌసింగ్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా తెనాఇ నియోజకవర్గంలోని బుర్రిపాలెం పేదలందరికీ ఇళ్ళు పదకం లే ఔట్‌లో ఇళ్ళ నిర్మాణాలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బుర్రిపాలెం, పెదరావూరు, నేలపాడు, లే ఔట్లలో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి హౌసింగ్, మున్సిపల్, పబ్లిక్, హెల్త్, ఇంజనీరింగ్ అధికారులతో ఆప్షన్ త్రీ ఇళ్ళ నిర్మాణాల ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. లే ఔట్ల వారీగా ఇళ్ళ నిర్మాణాలను వేగ వంతం చేయడానికి ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికి ఇళ్ళ పథకం ద్వారా దాదాపు 70,000ఇళ్ళు నిర్మాణాలు జరుగుతున్నాయని, తెనాలి నియోజకవర్గం పరిధిలోని పదివేల వరకు ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. లే ఔట్లలో నిర్మాణ పనులు వేగ వంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవల వర్షాలకు పాడైపోయిన రహదారులకు సైతం మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మానానికి రానున్న నాలుగైదు నెలలు అనుకూలంగా ఉండటంతో లే ఔట్ల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 75సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో ఎప్పుడు లేని విధంగా పేదలందరికి ఇళ్ళ పథకం ద్వారా పెద్ద ఎత్తున ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణాలు చేస్తున్నారన్నారు. తెనాలి నియోజకవర్గంలో మంజూరు అయిన ఇళ్ళను నిర్ధేశించిన సమయానికి పూర్తి చేసేలా అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు సైతం ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సాయినాధకుమార్, తెనాలి మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, మున్సిపల్ ఛైర్మన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, హౌసింగ్ ఇఇ భాస్కరరావు, తహాశీల్దార్ రవిబాబు, మున్సిపల్ పబ్లిక్ హెల్త్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మలో డ్రెడ్జర్ యంత్రంపై కలెక్టర్‌తో వైవి

### తమ్మవరం వద్ద డ్రెజర్‌ను పరిశీలించిన ఇరిగేషన్ అధికారి

### యంత్రాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేయాలన్న ఇరిగేషన్ అధికారులు

### కొరిశపాడు తహాశీల్దార్, ఎస్.ఐ.లకు ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు

**అద్దంకి , జనవరి , 07 ప్రభాతవార్త :** గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అయిన మణికేశ్వరం సమీపంలో ఇసుక తోడే భారీ డ్రెజర్ యంత్రాన్ని గత వారం రోజుల క్రితం అక్కడ ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై మణికేశ్వరం, అనమనమూరు గ్రామ ప్రజలు, ఆ ప్రాంతానికి చేరుకొని ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న వైవి సుబ్బారెడ్డి సోదరుడు వైవి భద్రారెడ్డి రైతుల అందోళన చేస్తున్న గుండ్లకమ్మ ప్రాంతానికి చేరుకొని ఈ యంత్రం విషయమై రాష్ట్రమంత్రి మేరుగ నాగార్జునకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్‌డి.ఒ ఆ ప్రాంతానికి చేరుకొని నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అయితే ఆ యాంత్రాన్ని అక్కడ నుంచి తొలగించే విషయాన్ని జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తూ పట్టించుకోక పోవడంతో వైవి భద్రారెడ్డి, మణికేశ్వరం, అనమనమూరు గ్రామానికి చెందిన ముఖ్యమైన నేతలు వైవి బంధువులు నేరుగా వైవి సుబ్బారెడ్డికి డ్రెజర్ యంత్రం విషయమై ఫోన్‌లో తెలియజేశారు. వైవి సుబ్బారెడ్డి స్పందిస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్‌తో గుండ్లకమ్మ నదిలో మణికేశ్వరం సమీపంలో ఇసుకతోడేందుకు భారీ యంత్రాన్ని తెచ్చి పెట్టిన విషయంపై మాట్లాడారు. అయితే ఎవరికి ఎటువంటి ఆదేశాలు జారీ అయ్యాయో కాని, డ్రెజర్ యంత్రం మణికేశ్వరం వద్ద నుండి గుండ్లకమ్మలోనే మల్లవరం వైపు తరలిస్తూ శనివారం రాత్రి వరకు కొరిశపాడు మండలంలోని తమ్మవరం సమీపంలో గుండ్లకమ్మ నదిలో నిలిపి వుంచారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ అధికారి ఎ.ఇ.ఇ. నసింహారావు శనివారం తమ్మవరం వద్ద గుండ్లకమ్మ నదిలో నిలిపివుంచిన డ్రెజర్ యంత్రాన్ని పరిశీలించారు. అక్కడ ఎవరు లేకపోవడంతో కొరిశపాడు తహాశీలర్ లక్ష్మీనా రాయణకు, కొరిశపాడు ఎస్.ఐ వెంకటేశ్వరావులకు ఫిర్యాదు చేసారు. డ్రెజర్ యంత్రాన్ని సీజ్ చేసి, సంబంధిత బాధ్యులపై కేసు నమోదు చేయాలని ఎ.ఇ.ఇ. నరసింహారావు ఫిర్యాదు చేశారు.



## పార్కింగ్ లేకుండా షాపింగ్ మాల్స్: సామాన్య ప్రజల తిప్పలు పోలీసులకు ముచ్చెమటలు

**శ్రీకాళహస్తి,జనవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని నాలుగు మాడావీధులు వాణిజ్య,లాడ్జిల సముదాయాలుగా ఉన్నాయి. తేరువీధిలో లాడ్జిల వ్యాపారం సాగుతుండగా నెహ్రూవీధిలో బట్టల షాపులు, చెప్పుల షాపులు, నగరివీధి, బజారువీధుల్లో బంగారు నగల షాపులు ఉన్నాయి. అయితే ఇటీవల నెహ్రూవీధిలో ఓ నూతన బట్టల షాపు షాపింగ్‌మాల్‌గా ప్రారంభించారు. పట్టణంలో ఏ దుకాణానికి కాని పార్కింగ్ సదుపాయం లేదు. అయితే భవననిర్మాణాల సమయంలో ఇటు మున్సిపాలిటి అటు తుడా పట్టణప్రణాళికా విభాగం అధికారులు కళ్ళు మూసుకొని అనుమతులిస్తున్నారు.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. నాలుగు రోజులుగా నెహ్రూవీధిలో కొత్త దుకాణం ప్రారంభించటంతో శ్రీకాళహస్తినియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు,ముఖ్యంగా మహిళలు పోలోమని వచ్చారు.దాంతో ద్విచక్రవాహనాలతో ఈ ప్రాంతం నిండింది. వన్‌వే పార్కింగ్ కావటంతో వాహనాలన్నీ అక్కడ ఒక దాని వెనుక ఒకటి పార్కింగ్‌చేసారు. దాంతో రోడ్డు కడ్డంగా ఏర్పాటు చేసారు.దాంతో రాక పోకలకు అంతరాయం కల్గుతుంది. శ్రీకాళహస్తిలోని నెహ్రూవీధిలో నాలుగు రోజులుగా పోలీసులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా మారింది. వన్ సైడ్ పార్కింగ్ కావటంతో పోలీసులకు నిర్వహణ కష్టంగా మారింది.ముఖ్యంగా సాయంత్రం వేళల్లోపరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.సాయంత్రం 4 గంటల నుంచిరాత్రి 9గంటల వరకు ఇక్కడ నలుగురుపోలీసులు పర్యవేక్షించాల్సి వస్తుంది. పెద్దషాపింగ్‌మాల్‌ను ఏర్పాటు చేసుకున్న వారు ఇక్కడ కనీసం సెక్యూరిటిని కూడా ఏర్పాటు చేసుకోలేదు.దాంతో జనం రాజకీయ పలుకుబడితో పోలీసులేపర్యవేక్షిస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. బహుళ అంతస్థుల భవనాలకు అనుమతించే సమయంలో ప్రణాళికా విభాగం గుడ్డిగా అనుమతించక పార్కింగ్ ఉందా? లేదా? పరిశీలించి అనుమతించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యేను కలసిన హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ విజయలక్ష్మి

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ హ్యాండి క్రాఫ్స్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ బడిగించల విజయలక్ష్మి శనివారం తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలసి కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అంకిత భావంతో పని చేసి ప్రజానీకానికి అండగా ఉండాలని కోరారు.

## 27వ వార్డులో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** స్థానిక 27వ వార్డులో 2వ రోజు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని సంక్షేమ పథకాల ద్వారా వారిని ముందుకు తీసుకువెళ్ళేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్కీములు ప్రతి ఒక్కరికి అందుతున్నాయో లేదో స్వయంగా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు ఎమ్మెల్యే శివకుమార్‌కు బ్రహ్మారథం పట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, 27వ వార్డు సమన్వయ కర్త రావి ప్రశాంతి, సచివాయలం ఉద్యోగులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భావి ఇంజినీరు మృతి బాధాకరం

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో** ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న భావి ఇంజినీరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాక రమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు, చియ్యేడు సింగిల్ విండో అధ్య క్షులు పూలకుట శివారెడ్డి కుమారుడు చరణ్‌రెడ్డి ఈ నెల 5న బెంగుళూరు నుంచి బైకులో వస్తూ బాగేపల్లి సమీపంలోరోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన చరణ్‌ను బెంగుళూరులోని కార్పోరేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, బెంగుళూరుకు వెళ్లి చరణ్‌రెడ్డిని పరామర్శించారు. పూలకుంట శివా రెడ్డితో మాట్లాడి ఓదార్చారు. వైద్యు లతో మాట్లాడారు. పరిస్థితి విష మించడంతో శనివారం ఉదయం చరణ్ ెడ్డి చనిపోయాడు. మరణవార్త విన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విచారం వ్యక్తం చేసారు.



మృతిచెందిన చరణ్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

# జీవన్ రక్షలో 52 మందిని రక్షించిన ఆర్‌పిఎఫ్

## 2022 సంవత్సరంలో ఆర్‌పిఎఫ్ దక్షిణ మధ్య రైల్వే యొక్క పనితీరు

**గుంతకల్లు రైల్వే, జనవరి 7 ప్రభాతవార్త** మిషనర్ జీవన్ రక్షక్‌లో భాగంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్), దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది 2022 సంవత్సరంలో 52 మందిని ( ఇందులో 23 మంది స్త్రీలు, 29 మంది పురుషులు) ప్రాణాలనుకాపాడారు. ఆర్‌పిఎఫ్ జవాన్లురైల్వే ఆస్తులను మాత్రమే కాకుండా కొన్ని సార్లు విధి నిర్వహణలో ఉన్న రైల్వే సిబ్బంది సహాయంతో ప్రయాణికులను రక్షించడానికి తమ జీవితాలను కూడా ఫణంగాపెడతారు. అలాగే అనుకోని విపత్కర పరిస్థితుల్లో కూడా రైల్వే సిబ్బంది ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారు. ఆర్‌పిఎఫ్ జవాన్లు ఒక వైపు ప్రయాణికుల రక్షణకు ఎంతో ప్రాధాన్యమిస్తూనే మరోవైపురైల్వే ఆస్తులపై, నేరం, తీవ్రవాద హింస, రైలు కదలికకు ఆటంకం, తప్పిపోయిన పిల్లలను రక్షించడం, రైళ్లలో, రైల్వే ప్రాంగణాల్లో నిషేదిత మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం, ప్రయాణికులు కోల్పోయిన లగేజీని తిరిగి పొందడం వంటి విభిన్న భద్రతా సవాళ్లను ఎదుర్కొంటారు. ఇన్ని సవాళ్ల మధ్య కూడా వారు ప్రయాణికుల భద్రతపై నిశితంగా గమనిస్తూ తమ విధులు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉంటూ చాలా సందర్భాలలో నడుస్తున్న రైళ్లను ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు నిర్లక్ష్యంగా లేదా ప్రమాదాన్ని ఎదుర్కొన్న ప్రయాణికుల యొక్క ప్రాణాలను కాపాడింది. కొందరు ఆత్మహత్యయత్నం చేసుకుంటున్న సమయంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది ద్వారా రక్షించంబడ్డారు. ఆపరేషన్ ఏఏ హెచ్‌టి కింద 8 మంది పిల్లల మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులను అరెస్టు చేయడం ద్వారా 46 మంది పిల్లలు మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తుల భారి నుంచి రక్షించబడ్డారు.

మానవ అక్రమ రవాణా : 46 (34 మంది అబ్బాయిలు+12 మంది బాలికలు) పిల్లలు 14 సందర్భాలలో ఈ అక్రమార్కుల నుంచి పిల్లలను రక్షించారు. 2022 సంవత్సరంలో 08 మంది మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులను ఆర్‌పిఎఫ్ సిబ్బంది అరెస్టు చేశారు.

సిసిటివి ఫుటేజీ ద్వారా గుర్తించిన కేసులు : 2022 సంవత్సరంలో సిసిటివి ఫుటేజీ ద్వారా 48 మంది వ్యక్తులను గుర్తించి, రూ.97,07, 130 విలువ గల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆపరేషన్ అమానత్ కింద రూ.4.99 కోట్ల విలువైన ప్రయాణికుల లగేజ్‌ని తిరిగి గుర్తించడం జరిగింది. ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను భద్ర పరచడంలో సహాయం అందించారు. అలాగే మర్చిపోయిన అసలు ప్రయాణికులను ఆర్‌పిఎఫ్ సిబ్బంది గుర్తించి తిరిగి వారికి అప్పగించారు. 2022 సంవత్సరంలో 4.99 కోట్ల కంటే ఎక్కువ విలువైన 2060 మంది ప్రయాణికుల వస్తువులను ఆర్‌పిఎఫ్ సిబ్బంది తిరిఇ రాబట్టగలిగింది. ఆపరేషన్ నార్కోస్ కింద 78 మంది వ్యక్తుల అరెస్టుతో ఆర్‌పిఎఫ్ సిబ్బంది రూ.8.26 కోట్ల కంటే ఎక్కువ విలువైన మాదక ద్రవ్యాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నార్కోస్ యాత్రి సురక్ష :

దొంగిలించబడిన సొత్తు రికవరీతో 448 మంది నేరస్తులను ఆర్‌పిఎఫ్ సిబ్బంది అరెస్టు చేశారు :

2022 సంవత్సరంలో, చోరీకి పాల్పడ్డ 448 మంది వ్యక్తుల నుంచి చోరీ సొత్తు రూ.4.43 కోట్లను రాబట్టగలిగారు.

2022 సంవత్సరంలో గుర్తింపు పొందిన మంచి పనులు :

21/02/2022న, డ్రగ్స్ సేవించిన సంఘటన గురించి సమాచారం అందుకున్నప్పుడు, ఆర్‌పిఎఫ్ రంగంలోకి దిగి తగిన చర్యలు చేపట్టింది. సిసిటివిలో నిక్షిప్తమైన సమాచారం (ఫీడ్) సహాయంతో చోరీ అయిన మొత్తం సొత్తు రూ.2.43 లక్షలను తిరిగిరాబట్టారు. ఈ ఘటనకు పాల్పడిన 05 మందిని ఆర్‌పిఎఫ్ సిబ్బంది అరెస్టు చేశారు. 31/08/2022న బంగారు ఆభరణాలు, మొబైల్ చోరీకి సంబంధించి రైల్ మదాద్‌కు ద్వారా ఫిర్యాదు అందగానే స్పందించిన ఆర్‌పిఎఫ్ సిబ్బంది తక్షణమే మానవ మేదస్సుతో ఈ కేసును ఛేదించి చోరీకి గురి అయిన మొత్తం సొత్తు విలువ దాదాపు రూ.1.44 లక్షలు తిరిగి రాబట్టడం జరిగింది. అలాగే నింధితుడిని పట్టుకోవడం జరిగింది.

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎల్‌సి.రమణారెడ్డి

### ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 7 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల శాసనమండలి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపిటిఎఫ్) 257తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలుపుతున్నట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టిఏ) రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ,కార్యదర్శి మాగంటి శ్రీనివాసులు తెలిపారు.శనివారం అంతర్జాలంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ రమణారెడ్డి అనే వ్యక్తి మొదటగా ఉపాధ్యాయ ఉద్యమ నేత అన్నారు.అలాగే ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండటమే కాకుండా,సమస్యల సాధనకు అహర్నిశలు శ్రమిస్తూ సామాన్య ఉపాధ్యాయుల గొంతుకను శాసనమండలిలో వినిపించగల సత్తా ఉన్న నేత కాబట్టే..ఈ మేరకు శనివారం అంతర్జాలంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.రమణారెడ్డి విజయానికి ఉపాధ్యాయులందరూ విశేష కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రామకృష్ణ,గౌరవ సలహాదారు బాలన్న,వేణుగోపాల్, మురళీధరమూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసుదేవయ్య ఈశ్వరయ్య,హరినాథ్, ధనుంజయరెడ్డి, రెడ్డిశేఖర్ ,ప్రేమనాథ్ రెడ్డి,ప్రభాకర్‌రావు,దొక్కు శ్రీనివాసరావు, రమేష్‌నాయక్, గిరిధర్,చంద్రకాంత్, గోవర్ధన్, శీనానాయక్,తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో కొనసాగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

### -ప్రముఖ నాదస్వర విద్వాంసురాలు మస్తాన్‌బీకి సత్కారం



తెనాలి, జనవరి 7, ప్రభాతవార్త : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రముఖ నాదస్వర విద్వాంసురాలు షేక్ మస్తాన్‌బిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దూళ్ళి పాళ్ళ గోపాలకృష్ణ, చిన్నం రవీంద్ర, డాక్టర్ అయి నాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ఎం. రాఘవరావు, డి.భాస్కర్, వి.ప్రసాద్, పి.ర వీంద్ర, ఫణిదపు దుర్గ, మల్లిఖార్జునరావు, నాగ భూష ణం, భ్రమరాంబ, మనీషా, అనురాధ, సీతా రత్నం, ఎం.శ్రీనివాసరావు, శాస్త్రి ు పాల్గొన్నారు.

## చలో కావలి విజయ వంతం చేయాలి మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 10న చలో కావలి పిలుపు ఇవ్వడం జరిగిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో చలో కావలి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన వర్గాలపై దాడులు జరుపుతుందని, దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని చలో కావలిని విజయ వంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో బి.ప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, శేషగిరిరావు, అత్తోట శరత్, కంచర్ల ఏడుకొండలు, సుద్దపల్లి కిరణ్, కోపల్లె శ్రీను, డేవిడ్, పి.రవీంద్ర, బి.రమేష్, సి.హెచ్. రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల చోరీకి పాల్పడ్డ వ్యక్తులు అరెస్టు

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** బైకులు చోరి చేస్తున్న 7గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 16బైకులు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ కె.స్రవంతిరాయ్ తెలిపారు. శనివారం నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లోల శోభన్‌బాబు, తూమాటి శ్యామ్‌కుమార్, అమిరే ఆనంద్‌కిషోర్, యార్లగడ్డ మహేష్, పిల్లి సుధీర్, మంద్రు రాజ్‌కుమార్, కంచర్ల అవినాష్ ఒకే గ్రామానికి చెందిన వారని, బైకు దొంగతనాలకు పాల్పడుతూ పట్టుబడ్డారని, వారు దొంగలించిన 16 బైకులను స్వాధీనం చేసుకున్నామని. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ కడప శ్రీనివాసరెడ్డి, కొల్లిపర ఎస్ఐ రవీంద్రరెడ్డి, సిబ్బంది పోతురాజు, డి.శ్యామ్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, బి.తాతారావు, ఎం.కూర్మారావు, వై.సాంబయ్య, వి.శివశంకర్, కె.అశోక్ పాల్గొన్నారు.

# పెద్దబొమ్మలాపురం ప్రాంతంలో జోరుగా గంజాయి సాగు

**పెద్ద దోర్నాల, జనవరి 7, ప్రభాతవార్త** పశ్చిమ ప్రకాశం సరిహద్దుల్లో ఉన్న నల్లమల అరణ్యం సమీప పెద్ద బొమ్మలాపురం గ్రామం కొండపొలాల సమీపంలో శనివారం ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా సాగు చేసుకుంటూ సుమారు 50 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ దాడులు మార్కాపురం ఎస్ఈబీ సీఐ రాగమయి ఆధ్వర్యంలో ఎస్ఈబీ ఎస్సై పద్మజ, కానిస్టేబుళ్లు జి.వెంకటేశ్వర్లు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు. మరికొన్ని మొక్కలను శాంపిల్ కోసం అధికారులు తీసుకెళ్ళినట్లు తెలిసింది. గత నెలలో కూడా ఇదే పెద్దబొమ్మలాపురం గ్రామం మిరప పంట పొలంలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను కనుగొని రైతులను అరెస్టు చేశారు. అది మరువక ముందే పెద్దబొమ్మలాపురంలో ఎస్ఈబీ అధికారులు మళ్లీ శనివారం దాడులు నిర్వహించి గంజాయి సాగును కనుగొన్నారు. పెద్దదోర్నాల మండలంలో సర్వే నెంబర్లు లేని అటవీ భూముల్లో, పోరంబోకు భూముల్లో అక్రమగా గంజాయి సాగు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎక్సైజ్ అధికారులు ఇబ్బడిముబ్బడిగా దాడులు నిర్వహించి గంజాయి పంటలను పికివేసి నివారించగలిగారు. ప్రస్తుతం అక్రమంగా గంజాయి సాగుకు తిరిగి తెరలేసింది. జూన్ జూలై మాసాల్లో సాగు చేసే ఈ పంట కాలం 8 నెలలు, నారు పోసిన తర్వాత రెండో వారంలో నాట్లు వేశారు. పల్లపు ప్రాంతంలో కాకుండా ఏటవాలు ప్రాంతాల్లో కొండవాలు ప్రాంతాల్లో సాగు చేస్తారు. పంట పొలాల్లో అయితే పత్తి, మిర్చి, ఆముదం పంటల మధ్య సాగు చేస్తారు. మొక్కలు 6నుంచి 8 అడుగుల ఎత్తు వరకు పెరుగుతాయి. జనవరిలో ఈ పంట కోతకు వస్తుంది. కోసిన గంజాయి ఆకును కోసిన ప్రాంతంలోనే రెండు మూడు రోజుల వరకు ఎండబెట్టి తర్వాత దానిని ఒక క్రమ పద్ధతిలో అచ్చులు వేస్తారు. ఈ అచ్చులను ప్లాస్టిక కవర్లలో యూరియా బస్తాల్లో ప్యాకేజీ చేసి పైన కరివేపాకు జానాకు దేవదారాకులు ఉంచి మూతి కట్టు వేస్తారు. వీటిని కప్పటం వలన లోపల ఉండే గంజాయి ఆకు వాసన బయటకు వ్యాప్తిచెందదు. గంజాయి వ్యాపారులు పట్టణ ప్రాంతాల్లో ఉండి దళారులతో బేరసారాలు కుదుర్చుకుంటారు. ప్యాకేజీ అయిన గంజాయిని చెన్నై, కర్నాటక, ఒరిస్సా, గోవా రాష్ట్రాలకు ఇక్కడి నుంచి గతంలో రవాణా చేసేవారు. ప్రస్తుతం ఎస్ఈబీ అధికారులు గతంలో గంజాయి నేరాలు చేసిన నేరగాళ్ల కేసులు గుర్తించి తదు అనుకూలంగా నల్లమల అటవీ ప్రాంత పొలాలను, ఇతర ప్రాంతాలను పరిశీలిస్తే గంజాయి సాగు గుట్టు రట్టవుతాది. గంజాయి పట్టణాల్లోకి తేవాలంటే సూట్ కేసులు, బ్యాగులలో కుక్కి వాసన రాకుండా సెంటు చల్లుతారు. గతంలో చెరువు గూడెం, చిలకచర్ల, అయ్యన్న కుంట, వై.చెర్లోపల్లి, నల్లగుంట్ల, పెద్దబొమ్మలాపురం చెరువు, పనుకుమడుగు, కడపరాజుపల్లి, బోడు గూడెం వంటి ప్రాంతాల్లో రహస్యంగా గంజాయి సాగు చేసేవారు. ప్రస్తుతం కూడా పెద్దబొమ్మలాపురంలో రెండు పర్యాయాలు గంజాయి సాగును ఎస్ఈబీ అధికారులు గుర్తించడంతో తిరిగి గతంలో నేరాలకు పాల్పడిన ప్రాంతాలను అధికారులు గుర్తించాల్సి ఉంది.

# అక్రమ ఆయుధాల తయారీపై విచారణ

## ముగిసిన నిందితుల ఏడు రోజుల కస్టడీ - విచారణలో నాలుగు పిస్టళ్లు, రెండు తూటాలు, రెండు కిలోల గంజాయి స్వాధీనం: ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప



**అనంతపురం క్రైం, జనవరి 7 ప్రభాతవార్త** అక్రమ ఆయుధాల కేసులో పట్టుబడిన నిందితులకు వారం రోజుల కస్టడీ ముగిసిందని అనంతపురం జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప తెలిపారు. శనివారం నగరంలోని జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....అక్రమ ఆయుధాల తయారీ ముఠాకి చెందిన ఆరు మందిపై గత ఎడాది డిసెంబర్ 25న డి.హీరేహాల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో నిందితులు అయిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన జంషీద్, ముబారక్, అమీర్ పాషా, గోవాకు చెందిన రియాజ్ షేక్, మధ్యప్రదేశ్‌కు చెందిన రాజ్‌పాల్ సింగ్ జునేజా అలియాస్ చోటు, చూన్నిలాల్ అలియాస్ నన్ను సుతార్ ఆదివాసిలను మొదటి అదనపు జిల్లా, స్పెషల్ జడ్జి గత ఎడాది డిసెంబర్ 31 నుండి ఈనెల 7వ తేదీ వరకు పోలీసు కట్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగా నిందితులను కస్టడీనికి తీసుకుని దర్యాప్తు కొనసాగించామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవా రాష్ట్రాలలో పలు ప్రదేశాలలో సందర్శించి సాక్ష్యాలు సేకరించామన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బర్వాణి జిల్లా, వర్ల తాహసీల్, ఉమర్టి గ్రామంలో అక్రమ ఆయుధాలు తయారు చేసే కేంద్రంపై దాడి చేసి నిందితులు తుపాకులు తయారు చేయడానికి ఉపయోగించే యంత్ర పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.అంతే కాకుండా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అక్రమంగా ఆయుధాలు తయారు చేసే 9 క్రేంద్రాలను కూడా అనంతపురం పోలీసులు గుర్తించడం జరిగిందన్నారు.కస్టడీలోని నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు నాలుగు పిస్తోల్స్, రెండు తూటాలు, రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు అయిన నిందితులు దేశంలోని చాలా రాష్ట్రాలకు అక్రమ ఆయుధాలు, తూటాలు తయారు చేసి అక్రమ రవాణా చేయడమే కాకుండా మాదకద్రవ్యములు కూడా విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.తదుపరి విచారణ ఇంకా కొనసాగుతుందన్నారు. అనంతపురం జిల్లా పోలీసు అత్యంత చాకచక్యంగా అంతరాష్ట్ర ఆయుధాల ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 22 తుపాకులు, 97 తుటాలు, 31 కేజీల గంజాయి, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నందుకు ఏపి రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించి రూ.25 వేలు నగదు రివార్డ్ ప్రకటించారన్నారు. ముఠా సభ్యులను అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సర్కిల్ సిఐ యుగంధర్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, డి.హీరేహాల్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి, బొమ్మనహాల్ ఎస్ఐ శివ, జిల్లా స్పెషల్ పార్టీ, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# 66కేజీల గంజాయి అక్రమ రవాణా పట్టివేత - ఆరుగురు వ్యక్తులు అరెస్టు

**సంతనూతలపాడు, జనవరి 7, ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాల మేరకు మద్దిపాడు మండలం ఎన్‌హెచ్ 16 హైవేపై గల రాచవారిపాలెం గ్రామానికి వెళ్లే క్రాస్ రోడ్డు నందు నాకాబందిలో భాగంగా పోలీసు శాఖ వారు



వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆరుగురు వ్యక్తులు వాహనాల్లో 66కేజీల గంజాయిను అక్రమంగా రవాణా చేస్తుండటంతో వెనువెంటనే వెనువెంటనే వారిపై దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరు స్త్రీలు, ఒక్క మగ వ్యక్తి ఏపీ 29బీకే 9479 కారులో 34కిలోల గంజాయిని మరొక ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ విక్టరి మోటారు సైకిల్‌పై 16 కేజీల గంజాయిని, ఒక వ్యక్తి 16కేజీల గంజాయిని వాహనంపై తరలిస్తూ ఒంగోలు వైపు వెళ్తుండగా ఈ మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. విశాఖ ఏజెన్సీ నుంచి చింతపల్లి గ్రామం నుంచి చిత్తూరు, కడప జిల్లాలకు కూలీలకు అమ్మడానికి తరలిస్తుండగా వీరి వద్ద గల వాహనాల్లో 66కేజీల గంజాయిను స్వాధీనపరుచుకున్నారు. వీరితో నిందితులు అయిన ఆవుల రాము, ఎం.కూనపరెడ్డి, పి.రేవతి, ఎం.అలివేలు, పి.నరసింహులు, కే.సంజీవరావులు కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామం అల్లూరి సీతారామ జిల్లా చింతపల్లి మండలం గొర్రెల దుర్గి చెందిన వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ ఆర్.రాంబాబు, మద్దిపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు ఎస్సైలు టి.శ్రీరామ్, ఆంజనేయులు, బి.శ్రీకాంత్, ఒంగోలు ఎస్ఈబీ ఆర్ఎస్ఐ ఎం.సునీల్‌బాబు, కానిస్టేబుల్స్ రామయ్య, తిరుపతిరావు, రామకృష్ణ, రాధాలక్ష్మీ, సాంబశివరావు, కమలాఖర్, ఓబయ్యలు ఈ దాడిలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మలికాగర్గ్ శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. గంజాయి స్మగ్లర్లును తప్పకుండా పట్టుకుంటామని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి రవాణాను పట్టుకున్న ఒంగోలు రూరల్ సీఐ రాంబాబు, మద్దిపాడు ఎస్సై శ్రీరామ్, చీమకుర్తి ఎస్సై ఆంజనేయులు, సంతనూతలపాడు ఎస్సై శ్రీకాంత్, ఒంగోలు ఎస్ఈబీ ఆర్ఎస్ఐ ఎం.సునీల్‌బాబు, కానిస్టేబుల్స్ రామయ్య, తిరుపతిరావు, రామకృష్ణ, రాధాకృష్ణ సాంబశివరావు, కమలాకర్, ఓబయ్యలను జిల్లా స్థాయి మలికాగర్గ్ ప్రత్యేకంగా అభినందించారు. వీరిపై మద్దిపాడు ఎస్సై టి.శ్రీరామ్ కేసు నమోదు చేశారు. ఒంగోలు రూరల్ సీఐ ఆర్.రాంబాబు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మద్దిపాడు ఎస్సై శ్రీరామ్ దీనిపై నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఒంగోలు డీఎస్పీ నాగరాజు, మద్దిపాడు డీటీ మీనా, ఒంగోలు ఎస్ఈబీ ఆర్ఎస్ఐ ఎం.సునీల్‌బాబు, వీఆర్వోలు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# అశ్మిత్‌రెడ్డి పర్యటనను అడ్డుకున్న పోలీసులు



**తాడిపత్రిఅర్బన్, జనవరి 7 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని 1వవార్డులో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి శనివారం పర్యటించడం జరిగింది. పోలీసులు అశ్మిత్‌రెడ్డి పర్యటనను అడ్డుకోవడంతో సంఘటనా స్థలానికి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హుటావుటిన అక్కడికి చేరుకుని ఎందుకు పర్యటించకూడదని పోలీసులను ప్రశ్నించారు. అక్కడున్న పోలీసులు ఇక్కడ పర్యటించడానికి అనుమతిలేదని చెప్పడంతో అలజడి నెలకొంది. దీంతో పోలీసులు, టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసుస్టేషన్ ఎదుట ధర్నాకు ప్రయత్నించారు. ప్రస్తుతం 30 యాక్ట్ అమలులో వున్నందున సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ పర్యటనను ఆపాలని పోలీసులు జె.సి ప్రభాకర్‌రెడ్డిని కోరారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో టిడిపి వారు ఎవరూ పర్యటించకూడదని రాజ్యాంగంలో వ్రాసి వుందా అని ప్రశ్నించారు. ఇలా చేసుకుంటూ పోతే వైసిపి ఓడిపోయే ప్రమాదంలో పడుతుందని జె.సి పేర్కొన్నారు.

# ఆరోగ్యకర, ప్రజాస్వామిక సమాజ నిర్మాణం కోసం సాగాలి

## ● సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాహిత్య పాఠశాల కార్యక్రమం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 7, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, ప్రజాస్వామిక సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే 23వ సాహిత్య పాఠశాల కార్యక్రమం శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమైంది. విరసం అధ్యక్షుడు అరసవెల్లి కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. సభలో ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, రత్నమాల, నల్లూరి రుక్మిణి, అరసవిల్లి కృష్ణ, రివేరా, హిమాంశు కుమార్ ఆకార్ పటేల్, సీమా ఆజాద్, భూపతి వెంకటేశ్వర్లు, రాపోలు సుదర్శన్, దివికుమార్, గాయనీ అరుణోదయ విమల, డాక్టర్ కాసుల లింగారెడ్డి, రమాసుందరి, ఎస్.ఎ.డేవిడ్, మెట్టు రవీందర్, బి.అనురాధ, ఎన్.వేణుగోపాల్, బిట్టు, యాకూబ్, స్కైబాబా, జిలుకర శ్రీనివాస్, ఎండ్లూరి మానస, సంగిశెట్టి శ్రీనివాస్, ఖాదర్ మొహియుద్దీన్, సాంబశివరావు, టి.రమేశ్, జి.కళ్యాణ్‌రావు, గత ఏడాది నుంచి ఈ ఏడాది వరక ముగురు ప్రముఖులను విరసం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఫాసిజం-సాంస్కృతిక ప్రతివ్యూహం, ప్రజాస్వామ్యాన్ని, పీడిత అస్థిత్వాల విముక్తిని, విప్లవాన్ని సాధిద్దాం నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. మనుధర్మశాస్త్రం రూపంలో ఈ దేశంలో ఫాసీజం వచ్చిందా అని చర్చ కోసమైనా మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్ని వైవిధ్యాలుననన భారత సమూజంలో ఫాసీజం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఫాసీజం ఎలా తన పగడను విస్తరిస్తుందో దాని వల్ల పీడితులైన సమూహాల రచనలు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. మహమూద్, ఇబ్రహీం,




సమావేశంలో పాల్గొన్న విరసం ప్రతినిధులు

నిర్గున్‌లు రెండు తెలుగురాష్ట్రాల నుంచి ఇద్దరు ముసినం కవులు రాస్తున్న పుస్తకాలు ఆవిష్కరించడం ఫాసిజానికి మా జవాబు అని అన్నారు. ఫాసీజాన్ని ఎదుర్కొనే సాంస్కృతిక వ్యూహాన్ని చర్చించుకోబోతున్నామన్నారు. ఆంధ్రప్రదేశంలో రెండు పార్టీలమధ్య ఆధిపతయపోరులో భాగంగా ఎక్కడా బహిరంగ సభలు జరగకూడదని ఎక్కుపాదం మోపారని, ఎలాంటి నిరసన కార్యక్రమం చేయకూడదని, ఆ జీవో ప్రతులను దగ్దం చేసినందుకు ప్రజాసంఘాలపై కేసులునమోదైనాయన్నారు. తెలంగాణలో కూడా ఇదే విధంగా ఉందని అన్నారు. దేశమంతా కూడాప్రజల ఆరాట పోరాటాలపై తమభావప్రకటనా స్వేచ్ఛపై నిర్బంధం అమలవుతోం దన్నారు. తొలిసారిగా ఫాసీజాన్ని ఓడిద్దామని దేశంలో నినాదం వచ్చిందని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతేవాడకు వెళ్లామో అక్కడి నుంచి ఆదివాసులపై హింస దాడులను ఖండించడం మొదలుపెట్టామో అప్పటి నుంచి ప్రభుత్వ వ్యతిరేకులమైనారన్నారు. సమాజంలో అసమానతలు శ్రమ పెట్టుబడి ప్రజల చేతిలో లేనంతకాలం ఉంటాయని, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉంటాయని, అందువల్ల సమాజంలో ప్రజలవైపు ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు.

# చార్జీల పెంపుతో భక్తులను స్వామి వారిని దూరంచేస్తున్న ప్రభుత్వం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు

**మంగళగిరి, జనవరి 7, ప్రభాతవార్త :** తిరుమలలో కొలువైఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి భక్తుల సౌకర్యం కోసం నిర్మించిన వసతి గృహాల రేట్లను భారీగా పెంచి భక్తులపై మరింత అధికభారం మోపడం దురుదేశ్యపూరితం.మొన్న లడ్డూ రేట్లు పెంచారు,నిన్న బస్‌చార్జీలు పెంచారు..నేడు వసతి రేట్లు పెంచి తిరుమల వెంకన్నను భక్తులకు దూరంచేసే ప్రయత్నం చేస్తున్నారని టిడిపిపొలిట్ బ్యూరో సభ్యులు కళావెంకట్రావు పేర్కొన్నారు.రూ.50నుంచి రూ.200ల వరకు ఉండే అద్దెగదుల రేట్లను రూ.750ల నుంచి రూ.2,300కు పైగా పెంచగం దుర్మార్గం అన్నారు.భగవంతుడ్ని భక్తులను దూరం చేయడానికి గత మూడేళ్ళుగా కొనసాగుతున్న చర్యల్లో భాగమే అద్దెగదుల రేట్లపెంపు అన్నారు.ఇలాంటి చర్యల వల్ల బాలాజిని దర్శించుకునే కోట్లాది భక్తుల మనసుల్లో అపోహలు,అనుమానాలు కలిగే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం తితిదేకు వేలాది కోట్ల ఆదాయం,ఆస్తులను కలిగిస్తున్న భక్తులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించాల్సిన తితిదే దానికి విరుద్ధంగా వసతి గృహాలను భక్తులకు అందుబాటులో లేని విధంగా చేయడం దుర్మార్గం అన్నారు.గత మూడున్నరేళ్ళుగా బాదుడేబాదుడు అంటూ పన్నులు పెంచి ప్రజలపై మోయలేని భారాలను మోపిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు తిరుమలను కూడా వ్యాపారసంస్థగా మార్చి భగవంతుడ్ని భక్తులకు దూరం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.పెంచిన అద్దెగదుల రేట్లను తిరుపతి తిరుమల దేవస్థానం వెంటనే విరమించుకోవాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తుందని కిమిడి కళావెంకట్రావు అన్నారు.

# నెమలిని దత్తత తీసుకున్న చరిష్మ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 7 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందలి నెమలిని తిరుపతికి చెందిన సి.చరిష్మ 21 వేల 900 రూ॥లు చెల్లించి ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకున్నారు.ఈ మేరకు శనివారం జూపార్కు క్యూరేటర్ సెల్వంను ఆయన కార్యాలయంలో ఆమె తన భర్త డి.హరినాథరెడ్డి, కుమారుడు పన్షుల్‌రెడ్డిలతో కలిసి ఆ నెమలి పోషణకు సంవత్సరానికి అయ్యే ఖర్చు 29 వేల 900 రూ॥ల రుసుమును చెల్లించారు.ఈ సందర్భంగా జూ క్యూరేటర్ సెల్వం మాట్లాడుతూ నెమలిని ఏడాది పాటు చరిష్మ దంపతులు దత్తత తీసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇదేవిధంగా జంతు ప్రేమికులందరూ వారి వారి శక్తి మేరకు వివిధ పక్షులు, జంతువులను దత్తత తీసుకుని సంరక్షించడానికి ముందుకొచ్చి,వారి జంతు ప్రేమను చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం దత్తతకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని చరిష్మ దంపతులకు క్యూరేటర్ సెల్వం అందచేశారు.






# హాస్టల్ విద్యార్థుల చార్జీలు పెంచాలి

## బిసిల పోరుయాత్రలో జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం సంక్షేమ హాస్టళ్ల ,గురుకులాల్లో ఉండి చదువుకుంటున్న నాలుగు లక్షలమంది పేద విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను, పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాలమూరు నుంచి పట్నం వరకు డిసెంబర్ 2న చేపట్టిన బిసిల పోరుయాత్ర శనివారం అంబర్‌పేట్ ఛేనంబర్, బతుకమ్మకుంట, కింగ్‌కోటి ట్రూప్‌బజార్‌లలో కొనసాగింది. ఈసందర్భంగా స్థానిక బిసి మహిళా కళాశాల వసతిగృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి అనంతరం అంబర్‌పేట్ హాస్టల్ విద్యార్థులతో కలిసి అక్కడే నిద్రించారు. ఈసందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ హాస్టళ్లలో ఉండి చదువు కుంటున్న విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నారని, ఆసరా ఫెన్షన్ దారులకు నెలకు రెండువేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం, చదువుతూ ఎదిగే విద్యార్థులకు మాత్రం పదిహేను వందలు ఇస్తుందని ఇది ఎంతవరకు సబబో సిఎం కెసిఆర్ ఆలోచించాలన్నారు. నిత్యావసర సరుకులు నింగినంటినా మెస్ ఛార్జీలు మాత్రం ఒక్కరూపాయి కూడా పెంచకపోవడం చాలా దారుణమన్నారు. రాష్ట్రంలో బిసి గురుకులాలు, కాలేజీ హాస్టళ్లు ,ప్రభుత్వ భవనాలు నిర్మించాలి కానీ సచివాలయాలు, కలెక్టరేట్‌లు కాదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు దొడ్డు బియ్యంతో నాసిరకం భోజనం పెడుతుంటే ప్రభుత్వం మాత్రం సన్నబియ్యం పెడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కుతుందని అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఉన్నత విద్య అభ్యసించే బిసి వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాల రాయితీలతో రాజీపడేది లేదని రాజకీయ అధికారమే అంతిమలక్ష్యంగా తమ పోరాటం సాగుతుందని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్, బడేసాబ్, గొడుగు మహేష్‌యాదవ్, జాజుల లింగంగౌడ్, ఇంద్రం రజక, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డపనేని ఇందిర జయంతి

**తెనాలి, జనవరి 7, ప్రభాత వార్త :** మాజీ జడ్పీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ దొడ్డపనేని ఇందిరా 86వ జయంతిని ఇందిరా కుమార్తె, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిరా బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఉమా, పలువురు స్వర్గీయ ఇందిర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థినులకు డాక్టర్ ఉమా నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెనాలి ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన స్వర్గీయ ఇందిర స్ఫూర్తితో అందరూ ముందుకు వెళ్ళాలన్నారు. పాఠశాలలో ప్రతి ఏటా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థినిలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాజ్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్, స్వర్ణలత, చెరుకూరి వెంకట రత్నం, శ్రీనివాసరావు, చిన్న, డి.రమాదేవి, నాగ బసవేశ్వరరావు, సాంబశివరావు, సుభాని, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు, సూచనలను వెంటనే అమలు చేయాలి

## టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దశరథ వాసు విజ్ఞప్తి

**నిండ్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ఎస్సీల అభివృద్ధికి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, సూచనలను సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దశరథవాసు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.7వేల కోట్లు ఎస్సీల అభివృద్ధికి ఒక రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా వైసీపీ ప్రభుత్వం ఎస్సీ నిధులను దారి మళ్ళించి ఎస్సీలకు ద్రోహం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీల అభివృద్ధికి 27 ప్రత్యేక పథకాలను అమలు చేస్తే వైసీపీ ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాలను ఆపేసి ఎస్సీలకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు చట్ట ప్రకారం అందాల్సిన వాటిని అమలు చేయకుండా ఎస్సీ కార్పొరేషన్‌ను నామమాత్రం చేసి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసాన్ని దళిత ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు.

# మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు

## ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** గ్రామగ్రామన మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరయ్యారు. మూడు నెలల్లో సమస్య పరిష్కారం కాకపోతే జిల్లాలో మంత్రి తిరగకుండా అడ్డుకుంటామని ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ హెచ్చరించారు. గ్రామగ్రామన మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు, జిల్లా మత్స్యకార అధికారులకు సమస్యలపై వినతిపత్రాల ఇవ్వనున్నట్లు తెలిపారు.

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మోస్ ఎవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'..ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గానటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలోదర్శకుడు కొల్లి బాబీతో ఇంటర్వ్యూ విశేషాలుఈ ఆదివారంమీకోసం..**

# ఇది నా అదృష్టం:

**సంక్రాంతికి భారీ పోటీ ఉంది కదా.. ఒత్తిడి అన్పిస్తుందా?**
అదేం లేదండి.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో.. ఒకే నిర్మాతలు కాబట్టి రెండు ఫలితాలు బావుండాలని పాజిటివ్‌గా ఎదురుచూస్తున్నాం.

**'వాల్తేరు వీరయ్య' బ్యాక్ స్టోరీ చెప్పండి?**
ఈచిత్రం బ్యాక్ స్టోరీచెప్పాలంటే ముందు నా బ్యాక్‌స్టోరీ చెప్పాలి.. చిరంజీవి గారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా జర్నీమొదలైంది.. చిరంజీవి గారి సినిమాలో పనిచేయాలనే ఒక కల ఉండేది.. ఇపుడు 2023లో ఆయనిన డైరెక్ట్ చేసినసినిమా విడుదలవుతోంది.. నా జీవితంలో మర్చిపోలేని స్పెషల్ మూమెంట్ ఇది..



**స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజ వంటి స్టార్లతో వర్క్‌చేయటం ఎంత కిక్ ఇచ్చింది?**
చిరంజీవి,రవితేజగార్లు ఎలా అయితే ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చారో.. నేను కూడ ఏ సపోర్ట్‌లేకుండా వచ్చాను.. వాళ్లిద్దరితో సినిమా చేయటం నాఅదృష్టం.. మాస్ ఆడియెన్స్‌కు ఏం కావాలో అనే దానిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి డిజైన్ చేయటం జరిగింది.

**చిరంజీవి సినిమాఅనే సరికి కచ్చితంగా హిట్టు కొట్టాలనే ఒత్తిడి ఉందా?**
లేదండీ.. మెగాస్టార్‌గారు ఎన్నో విజయాలు బ్లాక్‌బస్టర్లు అలాగే కొన్ని అపజయాలు కూడ చూసుంటారు. ఆయనకి ఉన్నంత బాలెన్స్ ఎవరికీ ఉండదని కూడ చెప్పొచ్చు.. అలాగే రవితేజగారు కూడ అంతే.. ఒక సినిమాకి చేయాల్సిన న్యాయం కష్టం సర్వస్వం పెడతారు.. ఫలితం మాత్రం ప్రేక్షకులచేతిలో ఉంటుందని బలంగా నమ్ముతారు.

**ఈచిత్రం కోసం అందరూ ఫ్యాన్స్‌లా పనిచేశాం అన్నారు. ఇలా ఫ్యాన్ సెంట్రిక్ అవటం వలన రెగ్యులర్ ఆడియెన్స్‌ను మర్చిపోతున్నామనే భావన కలుగుతుంది కదా.?**
నిజానికి ఈ కథ లాక్‌డౌన్‌కు ముందు ఒక ఫ్యాన్‌బాయ్‌గానే చెప్పాను.. అయితే లాక్‌డౌన్‌లో పరిస్థితులు మారిపోయాయి.. అన్నివర్గాల ప్రేక్షకులు ఓటిటికి అలవాటుపడ్డారు. డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటుపడ్డారు.. ఈ క్రమంలో అందరినీ అలరించే కథ చెప్పాలని దృష్టిపెట్టాం.. దాంట్లో నుంచి వచ్చిన క్యారెక్టరే రవితేజగారిది.. ఒక ఫ్యాన్ బాయ్‌గా మొదలుపెట్టి ఒక డైరెక్టర్‌గా ఇద్దరిపాత్రలను బ్యాలెన్స్ డిజైన్ చేశాను.. ఇందులోచివరి వరకూ కథే గొప్పగా కన్పిస్తుంది. బిసి సెంటర్‌ఆడియెన్స్‌తోపాటు మల్టీ ప్లెక్స్ ప్రేక్షకులనుకూడ అలరించే అన్ని గుణాలు వాల్తేరు వీరయ్యలో కన్పిస్తాయి.

**చిరంజీవి, రవితేజ కాంబినేషన్‌ఎలా ఉండబోతుంది? ఈచిత్రం కథ ఏంటి?**
ప్రతిసీన్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అలాగే అద్భుతమైన ఎమోషన్ ఉంటాయి.. పండక్కి రాబోతున్న కలర్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు బ్యూటిఫుల్‌ఎమోషన్స్ ఉన్నచిత్రమిది.

**'వాల్తేరు వీరయ్య' టైటిల్ పెట్టటానికి కారణం?**
వెంకీ మామ, షూటింగ్ సమయంలో యాగంటిలో జరుగుతుననపుడు నాజర్‌గారు ఒక పుస్తకం ఇచ్చారు.. అందులో వీరయ్య అనే పేరు ఆకుట్టకుంది. ఈ టైటిల్‌తో సినిమాచేయాలని అపుడే మా టీంకు చెప్పాను.. అలాగే చిరంజీవిగారు ఇండస్ట్రీకి రాకముందు బాపట్లలో ఉన్నపుడు చిరంజీవిగారి నాన్నగారు దగ్గర పనిచేస్తున్న ఓ హెడ్‌కానిస్టేబుల్ ఐదు పదులు ఇచ్చి ఫొటోషూట్ చేయించారు.. ఆ ఫొటోల వలనే మద్రాసు వచ్చానని చిరంజీవిగారు చెప్పారు.. ఆ కానిస్టేబుల్ పేరుకూడ వీరయ్య. ఇది చాలా నోస్టాలిజిక్‌గా అన్పించింది.. ఇందులో చిరంజీవి పాత్రకు వీరయ్యపేరు అయితే బాగుంటుందని అన్పించింది.. ఇది చిరంజీవిగారికి కూడ నచ్చింది. అలా వాల్తేరు వీరయ్యను లాక్ చేశాం..

**ఇందులో రవితేజది క్యామియో రోలా?**
అది ఇపుడు చెప్పను.. మీరు 13న చూడాలి.. రవితేజ లేకుండా వాల్తేరు వీరయ్య సినిమాలేదని మాత్రం చెప్పగలను.

**మీరు గోపీచంద్ మలినేని కలిసి పనిచేశారు కదా.. ఇపుడు ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎలా అన్పిస్తోంది?**
నేను రైటర్‌గా గోపీ డైరెక్టర్‌గా చాలా కాలం జర్నీచేశాం.. మేమిద్దం బ్రో అని పిలుచుకుంటాం.. ఒకే బ్యానర్‌లో ఇపుడు రెండు చిత్రాలతో రావటం చాలా ఆనందంగాఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌లోకలిశాం. ఆల్‌ది బెస్ట్‌చెప్పుకున్నాం.. ఇద్దరి సినిమాలు ప్రేక్షకులను బలంగా ఆకట్టుకుంటాయని నమ్మకగా ఉనానం.

**రవితేజ చాయిస్ ఎవరిది?**
రవితేజ గారి ఛాయిస్ నాదే.. రవితేజ గారిని తీసుకోవాలనే ఆలోచన రావటం, చిరంజీవిగారికిచెప్పటం. ఆయన మరో ఆలోచన లేకుండా ఒకే అనటం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమ అభిమానం, నాపై ఉన్న నమ్మక ంతో రవితేజగారు ఒప్పుకోవటం జరిగింది.

**ఈచిత్రంలో కామెడీ గురించి చెప్పండి?**
చిరంజీవిగారి డ్యాన్స్‌తో పాటు ఫన్ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటాం.. ఫన్ టైమింగ్‌లో ఆయన మాస్టర్.. మనం ఫన్ ఇవ్వగలిగితే దాన్ని స్కై లెవల్‌కి తీసుకెళ్లిపోతా రాయన... ఆ మ్యాజిక్ అంతాచూస్తూ పెరిగాను.. ఈఎనర్జీ అంతా ఆయన నుంచితీసుకోవటం జరిగింది.

**చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను..**

**పూనకాలు లోడింగ్ గురించిచెప్పండి?**
ఇపుడు ప్రతిసినిమాకు హ్యాష్‌ట్యాగ్‌లు పెడుతున్నారు. కొత్తగా ఉండాలి మాస్‌కి తెలిసుండాలి.. అలాంటి టాగ్ గురించి ఆలోచిస్తున్నపుడు పూనకాలు లోడింగ్‌అనే టాగ్‌అయితే బాగుంటుందని అనుకున్నాం.. ఈ టాగ్‌ను అందరూ రిఫరెన్స్‌గా తీసుకోవాలని అనుకున్నాం.. మేం అనుకున్నట్టే ఇపుడు అందరూ లోడింగ్ అనే మాటను పాజిటివ్ వైబ్‌గా వాడుతున్నారు. ఈ విషయంలో మేం సక్సెస్ అయినట్టే..

**'వాల్తేరు వీరయ్య' ఫస్ట్ కాపీ మీరు చూశారు.. ఎలా అన్పించింది?**
నేను చూడటం కంటే 153 సినిమాలు చేసిన చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను.. ఆయన నన్ను ఓ తమ్ముడిగా దగ్గరకు తీసుకున్న ఆత్మీయత నా జీవితంలో మర్చిపోలేను.. చిరంజీవి గారి లాంటి మాస్ మూలవిరాట్ నన్ను కౌగిలించుకుని ముద్దుపెట్టుకోవటం సర్రియల్ మూమెంట్ . ఆ ఫొటోని ఫ్రేమ్ కట్టించుకున్నా..

**దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ గురించి?**
చిరంజీవి గారిది దేవిశ్రీ ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వాల్తేరు వీరయ్య అల్బమ్ బ్లాక్‌బస్టర్ అయ్యింది.. సినిమా థియేటర్‌కి వచ్చే ముందు మొదట గెలిచేది ఆడియోపరంగా అలా మమ్మలిన గెలిపించిన దేవిశ్రీప్రసాద్ గారికి మా టీం అందరి తరపున కృతజ్ఞతలు

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**
మైత్రీ మూవీమేకర్స్‌తోకలిసి పనిచేయాలని ఎప్పటి నుంచో ఉండేది..ఇలాంటి సమయంలో నవీన్‌గారు సినిమాచేద్దామని అడిగారు. తర్వాత జర్నీ మైదలైంది.. అద్భుతమైన నిర్మాతలు.సినిమా అంటే ప్యాషన్ ..సినిమాకి ఏం కావాలో ఎక్కడా రాజీపడకుండా సమకూరుస్తారు.

**ఈచిత్రానికి సీక్వెల్ ఉంటుందా?**
ఇప్పటికైతే లేదండీ..సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకులు కోరిక బట్టి ఆ దిశగా ఆలోచిస్తాం.

**ఈచిత్రం హిందీ రిలీజ్ ఎపుడు?**
చిరంజీవిగారికి , రవితేజగారికి హిందీలోమంచి మార్కెట్ ఉంది. ఈ ఇద్దరు హీరోలు అక్కడి ఆడియెన్స్‌కి చాలా ఇష్టం.. వాల్తేరు వీరయ్య తెలుగుతోపాటు హిందీలో ఒకేసారి విడుదల చేస్తున్నారు నిర్మాతలు.



# ప్రీరిలీజ్ వేడుకకు సర్వం సిద్ధం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు బాబీ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం వాల్తేరు వీరయ్య.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్ విషయాలనుమేకర్స్ వెల్లడించారు.. ఈ వేడుక వైజాగ్‌లో జరగనుంది.. మొదట అక్కడి ఆర్కేబీచ్‌లోఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో పర్మిషన్ లభించింది.. ఈమేరకు శనివారం రాత్రి మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు.. ఇవాళ ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి జరగనున్న ప్రీరిలీజ్ వేడుకకు భారీస్థాయిలో ప్రేక్షకులు, అభిమానుల,పలువురుసినీ ప్రముఖులు హాజరుకానున్నారు.



# అందాల వడ్డన!

**కుర్రకారు కలల రాణి రకుల్‌ప్రీత్‌సింగ్.. సంచలనాలకు ఆమె మారుపేరుగానిలిచింది.. ఎప్పటి కపుడు హాట్‌హాట్ ఫొటో షూట్‌లతోఅభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుంది..తాజాగా ఈ భామ గ్రీన్ కలర్ డిజైన్డ్ దుస్తుల్లో మెరిసిపోతూ ఇచ్చిన ఘాటైన ఫోజులు ఇపుడు నెట్టింట హాట్‌టాపిక్‌గామారాయి.. ఈ భామ హాట్‌ఫొటోలకు కుర్రకారు పులకించిపోయింది.. కెరీర్ విషయానికొస్తే తాజాగా ఆమె బాలీవుడ్‌కు వెళ్లాక రకుల్ రేంజ్ ఒకింత మారింది.. అంతేకాదు వివిధ సందర్భాల్లో మీడియాల్లో ఇంటర్వ్యూల్లో కూడ ఎంతో బ్యాలెన్స్‌గా మాట్లాడుతూ వస్తోంది..**

# 'కళ్యాణం కమనీయం' లిరికల్ సాంగ్

యువ హీరోసంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయిలకగా నటిస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. పెళ్లి నేపథ్యంతోసాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.తాజాగా ఈచిత్రం నుంచి అయ్యో ఏంటోనాకు. .అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు ఈచిత్రంనుంచి ఒక్కొక్కటిగా వస్తున్న పాటలు మ్యూజిక్‌లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి..మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# ఆసక్తి రేపుతున్న జీ5 'ఏటీఎం'

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఓటిటిలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఉస్తాద్ భగత్‌సింగ్ డైరెక్టర్ . హరీష్ శంకర్ రాసిన కథతో తెరకెక్కింది ఏటిఎం వెబ్‌సిరీస్. బిగ్‌బాస్ తెలుగు 5 టైటిల్ విన్నర్ వీజే సన్నీ కూడ ఈసిరీస్‌తో ఓటిటిలోకి ప్రవేశిస్తున్నారు. ఏటిఎం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ఆవిష్కరించారు. సి. చంద్రమోహన్ దర్శకత ్వం వహిస్తున్న వెబ్‌సిరీస్ ఇది.. గబ్బర్‌సింగ్, డీజే చిత్రాల ఫేమ్ హరీశ్‌శంకర్ స్టార్



షోరన్నర్ జీ5 ఈ వెబ్‌సిరీస్‌ను తీసుకుంది.. దోపిడీ నేపథ్యంలోసాగే క్రైమ్ థ్రిల్లర్‌ఇది. జనవరి 20 నుంచి జీ5లో ప్రసారమవుతుంది.. ఈసందర్భంగా హరీశ్‌శంకర్ మాట్లాడారు.. దోపిడీ జోనర్‌లో రాసేకథలో చాలా పొటెన్షియల్ ఉంటుందన్నారు. సెట్టింగ్ రియలిస్టిక్‌గా ఉంటుందన్నారు. ఈసిరీస లోదొంగలు రొటీన్‌గా ఉండరని, వాళ్లల్లో ఓప్రత్యేకత ఉంటుందన్నారు. వీజే సన్నీ కీరోల్ చేశారని అన్నారు. స్లమ్ లైఫ్ మీద అతనికున్న ప్రస్టేషన్ కన్పిస్తుందన్నారు. నవాబ్ తరహాలో జీవితాన్ని కోరుకున్న అతను ఏంచేశాడనేది ఆసక్తికరం అన్నారు. సిరీస్ గురించి ఇంతకు మించి చెప్పదలచుకోలేదని అన్నారు. పిల్లీ , ఎలుకా గేమ్‌లా ఉంటుందన్నారు.ఓవైపు నవ్విస్తూనే ఉంటుందని చాలా కొత్తప్రయత్నం చేశామని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత హర్షత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# 'రైటర్ పద్మభూషణ్' రిలీజ్ డేట్

టాలీవుడ్‌లోని అత్యంత ప్రతిభావంతులైన నటుల్లో ఒకరైన సుహాస్ తనసినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు. హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న తన తాజా చిత్రం రైటర్ పద్మభూషణ్‌లో స్ట్రగులింగ్ రైటర్‌గా కన్పించనున్నారు. తాజాగా ఈచిత్రాన్ని చూసిన ప్రముఖ



నిర్మాత అల్లుఅరవింద్‌కు చెందిన గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్స్ సంస్థ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారరు.. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ తెలుగులో విడుదల చేసిన కాంతారా చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈచిత్రాన్ని ఈఏడాది ఫిబ్రవరి 3న థియేటర్ల లో విడుదల చేస్తున్నారు.. విజయవాడ నేపథ్యంలోసాగే ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. లహరి ఫిల్మ్స్‌తోకలిసి చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అనురాగ్, శరత్, చంద్రు మనోహర్ నిర్మి స్తున్న ఈచిత్రానికి మనోహర్ గోవిందస్వామి సమర్పిస్తున్నారు. శేఖర్‌చంద్ర సంగీతం అందిస్తున్నారు..

# 'అష్టదిగ్బంధనం' ఫస్ట్‌లుక్ పోస్టర్

ఎంకెఎం ఫిల్మ్స్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్‌కుమార్ అగర్వాల్‌నిర్మాతగా బాబా పిఆర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం అష్టదిగ్బంధనం.. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదల చేశారు.. ఈచిత్రం టైటిల్ చాలా బాగుందని, సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమా ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వబోతున్నామన్నారు. డైరెక్టర్ ఎనర్జిటిక్ అని



, తను సినిమా మీద ఫుల్‌ఫోకస్ పెట్టి, ఒక ప్యాషన్‌తోఈసినిమాను చేశారని అన్నారు.. మలయాళంలో బాస్లక్ బస్టర్ ట్రాన్స్ సినిమాకు సంగీతం అందించిన జాక్సన్ విజయన్ మాసినిమాలో భాగమయ్యారని అన్నారు. సైమా అవార్డు గ్రహీత సూర్యభరత్ చంద్ర ఈసినిమాలో నటిస్తున్నారని అన్నారు..దర్శకుడు బాబా పిఆర్ మాట్లాడుతూ ఈసినిమా హైదరాబాద్ నేపథ్యంగా సాగే హై ఓల్టేజ్ మూవీ అన్నారు. యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు.. లీడ్ రోల్ పోషించిన సూర్య భగత్ చంద్ర మాట్లాడుతూ సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఇప్పటికే 80శాతం కంప్లీట్ అయ్యిందన్నారు. మంచినటనకు స్కోప్ ఉన్న పాత్ర దక్కిందని, నాపై నమ్మకం ఉంచి సినిమాలో అవకాశం కల్పించిన మేకర్స్ ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రిషికా తదితరులు మాట్లాడారు.

# ఎఫ్‌ఎం 2 డబుల్ మస్తీ..

గుల్లు దాదా, తబర్, ప్రియ ప్రధానపాత్రల్లో నటించిన హైదరాబాద్ సినిమా ఎఫ్‌ఎం 2 డబుల్ మస్తీ.. షాన్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పైమహ్మాద్ మిను ఖాన్ దర్శకత్వంలో మహమ్మద్ షాహిద్ ఆలీ సిద్ధిక్ నిర్మించారు.. ఒలి మహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా ఈనెల6న రిలీజ్ అయి అన్ని కేంద్రాల్లో హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్మాత మహమ్మద్‌షాహిద్ ఆలీ సిద్ధిక్ మాట్లాడారు.. నూతన సంవత్సరం కానుకగాఈనెల6న విడుదలైన మాచిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హైదరాబాద్ సినిమాగా అన్ని ఏరియాల్లో రిలీజ్ అయిన ఈసినిమా మంచి హౌస్‌ఫుల్‌కలెక్షన్స్‌తో రన్ అవుతోందన్నారు. గుల్లు దాదా, తమర్ ప్రియల నటనకు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మ్యాజిక్ స్క్రీన్‌ప్లేతో అద్భుతంగా దర్శకుడు తెరకెక్కించారన్నారు.



# ముఖ్యమంత్రికే వీరు భద్రతా సిబ్బంది



చుట్టూ కోట్లమంది అభిమానులు.. వాళ్లు పంచే ప్రేమ! ప్రజానాయకులు ఎదురైనప్పుడు అదే చూస్తాం. గమనిస్తాం! ఆ అభిమానం మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని పసికట్టే డేగకళ్లు కూడా ఉంటాయి. అదే భద్రతావలయం. సాధారణంగా ఈ విధుల్లో మగవాళ్లే కనిపిస్తారు. కానీ 'మేమూ వాళ్లతో సమానమే' అని నిరూపించుకున్నారు తమిళనాడు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందిలో ఉన్న మహిళా అధికారిణులు..

ముఖ్యమంత్రికి వ్యక్తిగత భద్రత అంటే సాధారణ విషయం కాదు. చూపులు.. బుల్లెట్ కన్నా వేగంగా దూసుకుపోవాలి. ఆపదలను స్కానర్ల కన్నా ముందే పసిగట్టాలి. రెప్పపాటులో అప్రమత్తం కావాలి. ప్రాణాలివ్వడానికైనా సిద్ధపడాలి. అంతటి తెగువ, సాహసం, గుండె ధైర్యం ఉన్న వాళ్లే ఈ పనికి అర్హులు 'ఇవన్నీ ఆడవాళ్ల చేయగలరా?' అని అంతా సంశయించిన సమయంలోనే వాళ్ల అనుమానాల్ని పటాపంచలు చేస్తూ విజయవంతంగా రాణిస్తున్నారీ మహిళలు. వారే.. ఎస్ఐ ధనుష్ కన్నగి, హెడ్‌కానిస్టేబుల్ దిల్షాన్ బేగం, కానిస్టేబుళ్లు పవిత్ర, మోనిషా, విద్య, కాళీశ్వరి, సుమతి, కౌసల్య, రామిలు. 10 నెలలుగా ముఖ్యమంత్రి భద్రతా విధులు నిర్వర్తిస్తూ శభాష్ అనిపించుకున్నారు.

**సామాన్యులకు చోటు...** ముఖ్యమంత్రి భద్రతలోనూ మహిళలకు స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఏడాది తమిళనాడు ప్రభుత్వం. మహిళా పోలీసుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా 80 మంది దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రికి రక్షణ కల్పించే సత్తా తమలో ఉందని, అందుకు మానసికంగా సిద్ధంగా ఉన్నామని, ఎలాంటి పరిస్థితులకైనా తట్టుకుంటామని ధ్రువపత్రాలు సమర్పించారు. అనేక వడపోతలు, కఠిన శిక్షణ తర్వాత వీరిల తొమ్మిది మందిని ఎంపిక చేశారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం రోజు నుంచీ వారికి సిఎం భద్రతా బృందంలో స్థానం కల్పించారు. ఏ స్థాయి భద్రతా విధులైనా నిర్వహించగలమని బలంగా నమ్మాం. సిఎం కోర్ ప్రొటెక్షన్ టీంలో అవకాశం రావడం మాకో పెద్ద సవాల్. పనితీరుతో నిరూపించుకుంటున్నాం' అని చెప్పారు ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న ధనుష్ కన్నగి. సిఎం కాన్వాయ్‌లో వీరికి ప్రత్యేక వాహనాన్నీ కేటాయించారు.

**కఠిన శిక్షణ....** కమాండో ఫోర్స్ ట్రైనింగ్ స్కూల్‌లో కఠినమైన శిక్షణ తీసుకున్న తర్వాతే వీరంతా ఈ స్థాయికి చేరుకున్నారు. 'తెల్లవారుజాము నుంచే మైదానంలో పరుగులు పెడుతూ, వేగంగా పుషప్స్ చేస్తూ దినచర్యను మొదలు పెట్టే వాళ్లం. అత్యాధునిక ఆయుధాల వాడకంలో తర్ఫీదు పొందాం. ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ ఇలా. పలు రకాల తుపాకుల ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచాం. బాంబుల్ని గుర్తించడం, రద్దీని చాకచక్యంగా నియంత్రించడం, కారు, మోటారుబైక్‌ల్ని వేగంగా నడపడం, చేతిలో ఆయుధం లేకున్నా ఏకకాలంలో కనీసం అయిదుగురితో పోరాడటం వంటివి మా శిక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలు. మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నాం. అన్నింటికీ మించి ఒత్తిడిని జయించడం, ప్రమాదాల్ని అత్యంత వేగంగా గుర్తించడంలోనూ శిక్షణ ఇచ్చార'ని అంటున్నారీ బృంద సభ్యులు.

**చేతుల్లో ఎక్స్-95........** ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రస్తుతం.. జెడ్‌ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్నారు. ఆయనకు దగ్గరగా ఉండే కీలక బృంద సభ్యులే వీరంతా. సిఎంను ఎవరు కలవాలన్నా వీరి అనుమతి పొందాల్సిందే. నిమిషానికి 750 నుంచి 950 రౌండ్లు కాల్చే ఎక్స్-95 సబ్‌మెషిన్ గన్లు వీరి చేతుల్లో ఉంటాయి. ఎకె-47, 9ఎంఎం పిస్టల్ లాంటి ప్రత్యేక ఆయుధాలూ ధరిస్తారు. సిఎం పర్యటనల్లో ఉన్నప్పుడు సఫారీ దుస్తుల్లో ఉంటూ రద్దీని చాకచాక్యంగా నియంత్రిస్తారు. వీరి పని తీరుకు మెచ్చిన ముఖ్యమంత్రి అన్ని షిఫ్టుల్లోనూ, అన్ని రకాల పర్యటనల్లోనూ వీరికి అవకాశం కల్పిస్తున్నారు. 'మహిళలమైనా ఈ విధులు మాకేమీ ఇబ్బందిగా అనిపించడంలేదు. మా స్ఫూర్తిని అందుకుని మరికొంతమంది యువతులు పోలీసు, రక్షణ రంగాల్లో సంక్లిష్ట బాధ్యతల్లోకి వస్తారని ఆశిస్తున్నాం' అంటన్నారీ మహిళలు. ❑

# 23వ పాశురం



మారి మలై ముళంగల్ మన్నిక్కిడ న్దుఱంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పుఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్రింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు, యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

## తిరుప్పావై

ఇరవై మూడవ పాట

కొండ గుహయందు నిదురించు కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహవిడిచి వెడలినట్లు
ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ

**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్టమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

# ఫోన్‌కు దూరంగా ..

కొద్దిసేపు అనుకుంటూ ఏదో వీడియో చూస్తూ కూర్చుంటాం. సమయం ఎలా గడిచిందో కూడా గమనించం. నిద్ర సరిగా లేక మరుసటి రోజు అలసిన ముఖం. పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచడానికి ఎన్ని తిప్పలు పడతాం. కనిపించకుండ ఎక్కడో దాస్తుంటాం కూడా. ఇలాంటప్పుడు కొన్ని ముఖ్యమైన కాల్స్ మిస్ అవుతుంటాయి. పిల్లల్ని కోప్పడి హోంవర్క్ చేయిస్తుంటాం. మనమేమో ఫోన్ చేతిలో పట్టుకొని ఉంటాం. వాళ్ల దృష్టి మాత్రం చేసే వర్క్ మీద ఎందుకుంటుంది? స్వీయ నియంత్రణ' ఉండట్లేదు అనుకున్నవాళ్ల కోసమే వచ్చాయి 'ఫోన్‌లాక్ బాక్స్'లు పెట్టెలాంటి దాంట్లో ఫోన్‌ను పెట్టి ఎంతసేపు దూరంగా ఉండాలనుకుంటున్నారో టైమ్ సెట్ చేసుకుంటే సరిపోతుంది. మరి ఫోన్ వస్తే ఎలగంటారా? ఫోన్ చేసు కోవడానికీ, వచ్చినదాన్ని మాట్లాడటానికీ వీలుగా తయారు చేశారు. 'సెల్ఫ్ కంట్రోల్ టైమర్ లాకర్'గానూ పిలిచే దీని అవసరం మీకూ ఉందనిపిస్తోందా? అయితే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑



# గర్భసంచి జారకుండా..

కొందరికి గర్భసంచి ఉండాల్సిన చోట ఉండకుండా కిందికి జారుతుంది. నడుము, పొత్తికడుపు కండరాలు బలహీనమవడం లాంటి కారణాలతో అలా జరిగే అవకాశముంది. సేతుబంధాసనం లేదా బ్రిడ్జిపోజ్‌తో ఆ సమస్యను నివారించవచ్చు.



**ఎలా చేయాలంటే..** ఈ భంగిమ వంతెనను తలపిస్తుంది. కనుక సేతుబంధాసనం అన్నారు. వెల్లకిలా పడుకుని చేతులను పక్కనే నిటారుగా జాపి ఉంచాలి మోకాళ్లను వంచి పాదాలను నేల మీద ఆనించాలి. వెన్ను భాగాన్ని లేపగలిగినంత పైకి లేపాలి. ఇప్పుడు చేతులతో కాలి మడమలను పట్టుకోవాలి. కాళ్లూ, చేతులూ, భుజాల సాయంతో మీ బరువును నిలపండి. నడుమును పైకి లేపే క్రమంలో శ్వాస తీసుకుంటూ పిరుదులను గట్టిగా బిగించాలి. శ్వాసను కొంతసేపు ఆపి ఉంచితే మంచిది. లేదంటే ఆపగలిగినన్ని క్షణాలు ఆపి, ఆనక మెల్లగా వదులుతూ నడుమును కిందికి దించాలి. ఇలా కనీసం ఒక పదిసార్లు చేయాలి. గర్భసంచి, పొత్తికడుపు కండరాలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి. దీనివల్ల కిందికి జారిన గర్భసంచి కాస్తపైకి జరుగుతుంది. భవిష్యత్తులో కూడా స్థిరంగా ఉంటుంది. ❑

# సంక్రాంతి జంతికల రుచులు





సంక్రాంతికి ముంగిట్లో ముగ్గులు వేస్తారు. కానీ మీరు మాత్రం కాస్త ప్రత్యేకంగా నూనెలో అందమైన మెలికల ముగ్గులు వేసుకోవాలనుకుంటున్నారా. అయితే ఈ రకరకాల జంతికలు మీ కోసమే. వెంటనే ప్రయత్నించి రుచులను ఆస్వాదించండి మరి...

## కొబ్బరిపాలతో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు, చిక్కని కొబ్బరిపాలు-కప్పు, మినప్పిండి-పావుకప్పు-నువ్వులు, జీలకర్ర-టీస్పూన్ చొప్పున, ఇంగువ-చిటికెడు, వెన్న-టేబుల్‌స్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో బియ్యప్పిండి, మినప్పిండి, వెన్న, మిగిలిన పదార్థాలన్నీ వేయాలి. దీంట్లో కొబ్బరిపాలు పోస్తూ బాగా కలపాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కూడా పోయాలి. కడాయిలో నూనె పోసి వేడిచేయాలి. జంతికల గొట్టంలో పిండి మిశ్రమాన్ని పెట్టి జంతికలను నూనెలోకి ఒత్తుకోవాలి. నేరుగా నూనెలోకి వేయడం ఇబ్బందిగా ఉంటే. గరిటె మీద వేసుకుని నూనెలోకి వదలొచ్చు. మధ్యస్థంగా ఉండే మంట మీద జంతికలను రెండు వైపులా వేయించి తీయాలి.

## అటుకులతో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం-టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూను, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** అటుకుల్లో నీళ్లు పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి. అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు.



## మిక్స్‌డ్‌దాల్‌తో..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు-మినపప్పు-రెండు టేబుల్‌స్పూన్లు, సెనగపప్పు, పెసరపప్పు, కందిపప్పు-టేబుల్‌స్పూన్ చొప్పున, కారం- టేబుల్‌స్పూన్, ఇంగువ- చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** మినప, సెనగ, పెసర, కందిపప్పులను వేయించి పొడి చేసుకోవాలి. వెడల్పాటి ప్లేటులో బియ్య ప్పిండి, ఈ పొడి వేయాలి. దీంట్లోనే మిగతా పదార్థాలు వేసి బాగా కలపాలి. కొంచెం కొంచెంగా నీళ్లు పోస్తూ పిండి ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనె రాసి కొంచెం పిండిని అందులో పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి.



## మసాలా జంతికలు..

**కావాల్సినవి :** బియ్యప్పిండి-రెండు కప్పులు, సెనగపిండి, ముప్పావు కప్పు, వెన్న-పావు కప్పువాము, నువ్వులపొడి-రంఎడు టీస్పూన్లు, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, కారం- టీస్పూన్, గరంమసాలా పొడి-టీస్పూన్,



చాట్‌మసాలా పొడి - అర టీస్పూన్.

**తయారీ :** వెడల్పాటి పాత్రలో బియ్యప్పిండి, సెనగపిండి మిగతా పదార్థాలన్నీ వేసుకోవలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనెరాసి కొంచెం మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి.

## మనోహారం....

**కావాల్సినవి:** సెనగపిండి-కప్పు, బియ్యప్పిండి-అరకప్పు, వెన్న-టేబుల్‌స్పూన్, ఉప్పు-చిటికెడు, బెల్లంపాకం కోసం. బెల్లం తురుము-ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి-అర టీస్పూన్.

**తయారీ :** పాత్రలో సెనగపిండి, బియ్యప్పిండి, మిగతా పదార్థాలు వేసుకోవాలి. కొంచెం నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టం లోపల కొద్దిగా నూనె రాయాలి. కడాయిలో నూనె పోసం వేడిచేసి జంతికలు వేయాలి. మద్యస్థంగా ఉండే మంట మీద వీటిని రెండు వైపులా వేయించాలి. వీటిని చల్లార్చి గాలి తగలకుండా భద్రపరచాలి. ఇప్పుడు వెడల్పాటి పాత్రలో బెల్లంపాకాన్ని వేసి దానితో ఉండచుట్టాలి. ఉండలా చుట్టుకుంటే పాకం సిద్ధమైనట్టే. దీంట్లో యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ పాకంలో ముందుగా చేసి పెట్టుకున్న మురుకులు వేసి కాసేపు ఉంచి తీసి ప్లేటులో వేసి బాగా చల్లారిన తర్వాత తీసి దాచాలి.



# వయసుకు మించి మాట్లాడుతుంటే..

**టివిలూ, సినిమాల ప్రభావం కొంత, ఇంట్లో పరిస్థితులు ఇంకొంత... కొందరు చిన్నారులు వయసుకు మించి మాట్లాడేస్తుంటారు. ఈ మాటలు మొదట్లో ముద్దుముద్దుగా అనిపించినా.. కొన్నాళ్ల తర్వాత అసహనం కలిగిస్తాయి. నలుగురిలో పిల్లల ప్రవర్తన ఇబ్బంది కలిగించవచ్చు. దీన్ని నియంత్రించాలంటే.. ఈ సూచనలు పాటించి చూడండి.**

పిల్లల్ని కూర్చో బెట్టి ఆటలు ఆడించడం, కథలు చెప్పడం తగ్గించేశాం. దాంతో కాస్త ఖాళీ దొరికినా టివికి అతుక్కుపోతున్నారు. టివిలో వినిపించే మాటలే వాళ్లు ఒంట పట్టించుకుంటున్నారు. దాంతో ఎక్కువగా మాట్లాడేస్తుంటారు. అతిగా ప్రవర్తిస్తుంటారు. పిల్లల ప్రవర్తనను గమనించాల్సి బాధ్యత పెద్దలదే నియమిత సమయంలోనే టివి చూసేలా కట్టడి చేయాలి. వారికి సరైన వ్యాపకం ఉండేలా చూసుకోవాలి. పుస్తకాలు చదివిండం, నీతి కథలు చెప్పడం, మెదడుకు పదును పెట్టే పిజిల్స్ చేయించడం.. ఇవన్నీ చిన్నా రుల్లో మార్పు నకు దోహదం చేస్తాయి. వయసుకిమించిన మాటలు పిల్లల్లో మేధస్సుకు గుర్తింపేడుకోవొచ్చు.



కానీ, అవి సున్ని తంగా, సానుకూలంగా ఉంటేనే మేలు. అన్నీ తెలుసు అన్నట్లుగా ప్రవర్తించినా, అనవసర మైన పేచీలకు దిగినా.. వారి చురుకుతనం దారి తప్పుతోందని గుర్తించండి. మొదటి నుంచే వాస్తవి కతకు, ఊహకు మధ్య తేడాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అప్పుడు వారి ప్రవర్తన వాస్తవికతకు దగ్గరకు ఉంటుంది. పిల్లలు మాట్లాడేటప్పుడు తప్పొప్పులను ఎప్పటికప్పుడు సరిచేయడం మంచిది. అలానే పెద్దల మాటలను పిల్లలు అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే వారి ముందు అనవసర పదప్రయోగాలు, వ్యాఖ్యలు చేయొద్దు. ❑


## చెలి చిట్కా

పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది.




# ముత్యాల ముగ్గు

15 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు





వసంత
సీతారంబాగ్
హైద్రాబాద్



జి.పద్మావతి
విశాఖపట్నం



17 చుక్కలు
1 వరకు
అటు ఇటు వదిలి

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# టి20 సిరీస్ భారత్ కైవసం



## సూర్యకుమార్ యాదవ్ సెంచరీ

## 91పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్

**రాజ్‌కోట్:** టి20 సిరీస్ నెగ్గాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మూడో టి20 మ్యాచ్‌లోభారత జట్టు అధ్భుతంగా రాణించింది. బ్యాటింగ్,బౌలింగ్ విభాగాల్లో మంచి ప్రదర్శనచేసిన టీమిండియా శ్రీలంకపై ఘనవిజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టి20 టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా శ్రీలంకకు 229 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అనంతరం లంక జట్టును 137 పరుగులకు ఆలౌట్‌చేసింది. 91 పరుగులతేడాతో ఘనవిజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌ను 2:1తేడాతో కైవసంచేసుకుంది. అద్భుత శతకంతో కదంతొక్కిన సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 112 పరుగులుచేసాడు. 51 బంతుల్లో తొమ్మిది సిక్స్‌లు, ఏడుఫోర్లుసాధించాడు. ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా వచ్చాడు. 360 డిగ్రీస్ ఆటతీరుతో మైదానం నలువైపులా బంతిని తరలించిన సూర్యకుమార్ టి20ల్లో మూడో సెంచరీ నమోదుచేసాడు. 2023లో తొలిసెంచరీచేసిన రికార్డుకూడా పట్టేసాడు.

ఈ మూడు శతకాలు వేగంగా చేసినవే కావడం విశేషం. కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యా తొలిసిరీస్‌ను గెలవడం మరోరికార్డు. రెండో టి20లో నోబాల్స్‌తో విమర్శలపాలయిన పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ ఈమ్యాచ్‌తో గాడినపడి మూడు వికెట్లు తీసాడు. శ్రీలంక జట్టులో కెప్టెన్ దాసున్ శనక 23పరుగులుచేసాడు. 17 బంతుల్లో రెండు సిక్స్‌లుసాధించాడు. కుశాల్ మెండిస్ 23 పరుగులుచేసాడు. 15 బంతుల్లో రెండు ఫోర్లు రెండు సిక్స్‌లుచేసినవే అత్యధిక పరుగులు కావడం గమనార్హం. భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో ఆదినుంచే భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నించిన లంకజట్టు క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. ధనుంజయ డిసిల్వా 22 చరిత్ అసలంక 19 నిస్సాంక 15 పరుగులుచేసాడు. మిగిలినవారంతా సింగిల్‌డిజిట్‌కేపరిమితం అయ్యారు.మధ్యలో కెప్టెన్ షనక మినహా ఇతర బ్యాటర్లు ఇన్నింగ్స్‌లో అంతాగా మెరుపులు ఏమీ చూపించలేకపోయారు. భారత పేసర్లు శ్రీలంక జట్టు ఓటమిని శాసించారు. అర్ష్‌దీప్‌సింగ్‌మూడు వికెట్లు తీయగా సారథి హార్థిక్‌పాండ్యా రెండువికెట్లు ఉమ్రాన్‌మాలిక్ రెండు వికెట్లు, యుజ్వేంద్ర చాహల్‌రెండు వికెట్లు తీసారు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు.

155 కిలోమీటర్ల స్పీడ్‌తో అబ్బురపరిచిన యువబౌలర్ జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్ మాలిక్ ఈమ్యాచ్‌లో 148 కిలోమీటర్ల స్పీడ్‌తో అద్భుతమైన యార్కర్ సంధించాడు. బుల్లెట్లలాంటి బంతులతో పేసర్లు శ్రీలంక బ్యాటర్లను ఇబ్బంది పెట్టగా అటు అక్షర్‌పటేల్, యుజువేంద్రచాహల్ కూడా కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసి ఆకట్టుకున్నారు.

## సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మళ్లీ చేతన్‌శర్మ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా చేతన్‌శర్మ మరో సారి నియమితుడయ్యాడు. బిసిసిఐ ఈ ఎంపికను శనివారం అధికారికంగా ప్రకటించింది. చేతన్‌తోపాటు కమిటీలో శివ్ సుందర్‌దాస్, సుబ్రతో బెనర్జీ, సలీల్ అంకోలా, శ్రీధరన్ శరత్‌కు చోటుదక్కింది కాగా టి20 ప్రపంచకప్ 2022లో రోహిత్‌సేన దారుణ వైఫల్యం నేపథ్యంలో సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉన్న కమిటీని రద్దుచేసి ఖాళీస్థానాల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదేక్రమంలో మరోసారి చేతన్‌వైపే మొగ్గుచూపించిన బిసిసిఐ ఆతడిని దరఖాస్తుచేసుకోవాల్సిందిగా సూచించారని గతంలో వార్తలువచ్చాయి ఈనేపథ్యంలో ఎంఎస్ సులక్షణనాయక్, అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతోకూడిన క్రికెట్ అడ్వయిజరీ కమిటీ ఆలిండియా మెన్‌సెలక్షన్‌కమిటీని ఖరారుచేసింది. నవంబరు 18న ఐదుపోస్టులకోసం దరఖాస్తులుకోరితే మొత్తం 600 మందివరకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడించింది .వీరిలో 11 మందిని షార్ట్‌లిస్ట్‌చేసి చివరిగా కావాల్సిన ఐదుగురిని ఎంపికచేసారు. ఈ కమిటీకి చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉంటాడని ప్రకటించింది.



## వుమన్ ఐపిఎల్ వేలానికి

# బిసిసిఐ కసరత్తులు

## రిజిస్ట్రేషన్‌కు ఈనెల 26 డెడ్‌లైన్

## ఐదు కేటగిరీల్లో క్రికెటర్ల ధరలు ఫిక్స్

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహిళల ఇండియన్ ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌కు రంగం సిద్ధం అయింది. ఈ ఏడాదే ఐదు ఫ్రాంఛైజీలతో మహిళల ఐపిఎల్‌నిర్వహిస్తామని ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. పురుషుల ఐపిఎల్‌ప్రారంభానికి ముందే ఈ లీగ్‌ను పూర్తిచేయాలని భావిస్తున్న బిసిసిఐ ఆదిశగా కసరత్తులుప్రారంభించింది. ఇప్పటికే మీడియా హక్కులకోసం టెండర్లను ఆహ్వానించిన బోర్డు జట్ల ఎంపిక ఆటగాళ్ల వేలం ప్రక్రియపై ఫోకస్‌పెట్టింది. పురుషుల మాదిరి వేలంద్వారానే ఆటగాళ్లను ఎంపికచేస్తామని ప్రకటించిన బిసిసిఐ ప్లేయర్ల రిజిస్ట్రేషన కోసం జనవరి 26ను తుదిగడువుగా విధించింది. ఆటగాళ్ల కనీస ధరలను ఐదు కేటగిరీలుగాచేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసిన అమ్మాయిలు, సెంట్రల్ కాంట్రాక్టుల్లో ఉన్నవారురూ.30, రూ.40, రూ.50 లక్షల కనీసధరల్లో పేర్లు నమోదుచేసుకోవచ్చు అరంగేట్రంచేయని క్రికెటర్లు రూ.10, రూ,.20 లక్షల విబాగాల్లో పేర్లునమోదుచేసుకోవాలి. మహిళల ఐపిఎల్‌లో స్థానిక క్రికెటర్లు ఎక్కువ పాల్గొనేలాచూడాలని రాష్ట్రసంఘాలను బిసిసిఐ ఆదేశించింది. విదేశీ క్రికెటర్లకు కూడా ఐదువిభాగాలే ఉంటాయని చెప్పింది., కనీసధరలగురించి బిసిసిఐ అధికారికప్రకటన రావాలి. క్రికెటర్ల వేలం తేదీలు ఇంకా ఖరారుకాలేదు. ఫిబ్రవరి 11న వేలం నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## భర్త సెంచరీని చూసి భార్య హార్షాతిరేకం!

## స్టేడియంలోనే ఏడ్చేసిన సర్ఫరాజ్ సతీమణి



**కరాచి:** సుదీర్ఘకాలం తర్వాత జట్టులోకి వచ్చినభర్త స్టేడియంలోసెంచరీ కొట్టి విజయసంకేతాలిస్తే ఆ దృశ్యం చూసిన ఆతడి భార్య సంతోషం పట్టలేక స్టేడియం లోనే ఏడ్చేసింది. ఆ క్రికెటర్ ఎవరోకాదు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ సెంచరీపై ఆతనిభార్య స్వయంగా గ్యాలరీలోకూర్చుని చూసి సంతోషంతో ఏడ్చేసింది. పాకిస్థాన్ న్యూజిలాండ్ జట్లమధ్యజరిగిన రెండోటెస్టులో మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్ సిరీస్‌లో అద్భుతంగారాణించాడు. నాలుగు ఇన్నింగ్స్‌లోమూడింట అర్థ సెంచరీ లతో ఆకట్టుకున్నాడు. ఇక కివీస్‌తోజరిగిన రెండో టెస్టు చివరి ఇన్నింగ్స్‌లో పాక్‌జట్టు కష్టాల్లో ఉండగా మైదానంలోకివచ్చాడు. బాబర్ విఫలమైనచోటే సర్ఫ రాజ్ అద్భుతమైన ఆటతీరుచూపించాడు. 118 పరుగులుచేసి పాక్‌జట్టును దాదాపుగా గెలిపించాడు. ఆతడు సెంచరీచేసినపుడు సర్ఫరాజ్‌భార్య స్టేడియంలోనే ఉంది. స్వదేశంలో ఎనిమిదేళ్లతర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లోసెంచరీచేయడంచూసి ఆమె సంతోషంతో కన్నీటిపర్యంతం అయింది. ఇపుడు గ్లాస్‌డోర్ వెనకనుంచి ఆమె ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఈసిరీస్‌లో సర్ఫరాజ్ మొత్తం 335 పరుగులతోరాణించాడు. రెండోటెస్టులో జట్టును ఒంటిచేత్తో విజయానికి చేరువచేసాడు. ఆతడు ఔట్ అయ్యాకా మిగిలిన క్రికెటర్లు గ్రౌండ్‌లో ఎక్కువసేపు నిలవలేదు. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌కు ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ దక్కినసంగతి తెలిసిందే.



## రిషబ్‌పంత్ మోకాలికి శస్త్రచికిత్స

**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ ప్రమాదంలో గాయపడి ముంబయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీచేసిన వైద్యులు ఇపుడు ముంబయి ఆసుపత్రిలో మోకాలికి శస్త్రచికిత్సచేసారు. ముంబయి లోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పంత్ చికిత్సపొందుతున్నాడు. ఈక్రమంలోనే పంత్‌కు శస్త్రచికిత్సచేసారు. మోకాలి లిగమెంట్లకు సర్జరీచేయించినట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి. పంత్ ఆరోగ్యం కుదుటపడ్డాక లండన్‌లో సర్జరీచేయించాలని తొలుత బిసిసిఐ భావించింది. కానీ ముంబయిలోనే చేయించారు. రిషబ్‌పంత్ మోకాలి లిగమెంట్లశస్త్రచికిత్స విజయవంతం అయింది. ప్రస్తుతం ఆతడు వైద్యులపరిశీలనలో ఉంచారు. తదుపరిగా ఏంచేయాలో పునరావాసానికి ఎప్పుడుపంపించాలో డాక్టర్ దిన్‌షా పారీధవాలా నేతృత్వంలోని వైద్యబృందం చెపుతుంది.

# వాణిజ్యం

## రూ.1500 కోట్ల హీరో విస్తరణ ప్రణాళిక

**ముంబై, జనవరి 7:** ఆటో కాంపోనెంట్స్ విభాగమైన హీరో మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అవసరమైన కాంపోనెంట్ల తయారీలో తన ఉనికిని విస్తరించాలని ప్లాన్ చేసింది.




రానున్న మూడేళ్ల విస్తరణ ప్రణాళిక కోసం రూ.1,500 కోట్లను పెట్టుబడిగా పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ ఇటీవలే ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జిఐఎఫ్ కేపిటల్ పార్టనర్స్, దాని పరిమిత భాగస్వాముల నుంచి 10 శాతం ఈక్విటీ వాటాలను కేటాయించి మూలధనాన్ని సేకరించింది. ఇందుకోసం ఇండియా, థాయ్‌లాండ్‌లో కొత్త సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సేకరించిన డబ్బును వినియోగించనుంది. ఈ ప్లాంట్లలో హై-ఎండ్ కార్ల కోసం ఫోర్జింగ్ సౌకర్యం, డిస్క్ బ్రేకల తయారీ ప్లాంట్, థాయ్‌లాండ్‌లో బిఎండబ్ల్యూ కోసం గేర్‌బాక్స్‌లను రోల్-అవుట్ చేయడానికి కొత్త సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ వాహన రంగం కోసం ప్రత్యేకంగా కంపెనీ తన ఆర్‌అండ్‌డి సామర్థ్యాలను పెంచుకోవాలని కూడా యోచిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వినియోగించే గేర్‌బాక్స్‌ల మార్కెట్ యేడాదికి రెండు బిలియన్ డాలర్లుగా ఉంటుందని హెచ్‌ఎంసి చైర్మన్ పంకజ్ ముంజాల్ అంచనా వేశారు. కంపెనీ ఇప్పటికే బిఎం డబ్ల్యూ, ఎంసిలారెన్, ఎఎంజి వంటి ప్రధాన వాహన తయారీ దారులకు గేర్‌బాక్స్‌లను సరఫరా చేయడం ప్రారంభించింది. ముఖ్యంగా పశ్చిమ ఐరోపా, ఉత్తరఅమెరికాలో ఇవి కాంపోనెంట్‌ల కోసం బలమైన డిమాండ్ అందిపుచ్చుకోవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. హెచ్‌ఎంసి గ్రూప్‌దాదాపు 60శాతం ఆదాయాన్ని ఈవీ విడిభాగాల నుంచి మిడ్-టర్మ్‌లో పొందాలని భావిస్తోంది. గ్రూప్ టర్నోవర్ మూడేళ్లలో రూ.5,500 కోట్ల నుంచి రెట్టింపుఅవుతుందని అంచనా. ఉత్పత్తి ఇంజినీరింగ్, ప్రాసెస్ ఇంజినీరింగ్‌లో సామర్థ్యాలను పొందడం ద్వారా కంపెనీ తన గేర్స్ అండ్ ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని ఎలక్ట్రిక్ వాహనాల వైపు చురుకుగా మారుస్తోంది.

## కెనరా బ్యాంకు వడ్డీరేట్ల పెంపు




**ముంబై, జనవరి 7:** ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు కస్టమర్లకు ఝలక్ ఇచ్చింది. రుణ రేట్లు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వారిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నెలవారీ లోన్ ఈఎంఐ పెరగనుంది. అలాగే కొత్తగా లోన్ తీసుకోవాలని అనుకునే వారికి అధిక రుణ రేట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది. కెనరా బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్‌ఆర్) 15 నుంచి 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ రుణ రేట్ల పెంపు నిర్ణయం జనవరి 7 నుంచి అమల్లోకి వచ్చింది. రేట్ల పెంపు తర్వాత చూస్తే, ఓవర్ నైట్, నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ రేటు 7.5శాతంగా ఉంది. మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 7.85శాతంగా ఉంది. ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్ అయితే 8.2శాతంగా ఉంది. ఇక యేడాది ఎంసిఎల్‌ఆర్ 8.36శాతానికి చేరింది. ఈ కొత్త రేట్లు కొత్తగా తీసుకునే రుణాలకు వర్తిస్తాయని బ్యాంకు తెలిపింది. అలాగే రెన్యూవల్, రీసెట్ డేట్ తర్వాత కూడా ఈ కొత్త రుణ రేట్లు అమల్లోకి వస్తాయని పేర్కొంది. మళ్లీ బ్యాంకు తదుపరి సమీక్ష జరిపేంత వరకు ఈ రుణరేట్లే అమల్లో ఉంటాయని కెనరా బ్యాంకు వెల్లడించింది. బ్యాంకులు సాధారణంగా యేడాది ఎంసిఎల్‌ఆర్ రేటును రుణాలకు ప్రామాణికంగా తీసుకుంటాయి. రేటును రిస్క్ ప్రీమియం, మార్జిన్ వంటివి కలుపుకొని రుణ రేట్లను నిర్ణయిస్తాయి.

## బెంగళూరులో శంకర్ మిశ్రా అరెస్ట్



**ముంబై, జనవరి 7:** ఎయిరిండియా విమానంలో వృద్ధ మహిళా ప్రయాణి కురాలిపై మూత్ర విసర్జన చేసిన ఘటన కేసులో శంకర్ మిశ్రాను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అధికారులు మిశ్రాను లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం విదితమే. దీంతో రంగంలోకి దిగిన ఢిల్లీపోలీసులు అతని కోసం దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే లుక్‌అవుట్ నోటీసులతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న మిశ్రా బెంగళూరులో ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు గురించారు. ప్రత్యేక బృందాల సాయంతో బెంగళూరుకు చెందిన ఓ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దేశ రాజధానికి తరలించారు. లుక్ అవుట్ నోటీసులతో బెంగళూరులో తలదాచుకున్న శంకర్ మిశ్రా పోలీసులకు దొరక్కుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. క్రెడిట్ కార్డులను వినియోగించుకున్నాడు. అయితే తన స్నేహితులతో కమ్యూనికేట్ అయ్యేందుకు సోషల్ మీడియాను వినియోగించడంతో అతనిఆచూకీ ఈజీగాలభ్యమైంది.సోషల్ మీడియా అకౌంట్స్ ఐపిఒ అడ్రస్‌లను ట్రేస్‌చేసిన పోలీసులు మిశ్రాను అరెస్ట్ చేశారు.

## వన్నె తగ్గుతున్న బులియన్ మార్కెట్



**ముంబై, జనవరి 7:** భారత దేశంలో ఏ చిన్న సందర్భమైన బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడానికి మక్కువ చూపిస్తారు. ఎంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తే అంత గొప్ప అని ఫీల్ అయ్యే వాళ్లు కూడా ఉన్నారు. పసిడి ప్రియులు ప్రస్తుతం పెరుగుతున్న బంగారం ధరలతో కాసింత నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అయితే కొద్దిరోజులుగా వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు శనివారం కాస్త శాంతించాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.400, 24 క్యారెట్ల బంగారంపై రూ.430 తగ్గింది. హైదరాబాద్‌లో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,680గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.50,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.5,530గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.50,900, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.51,900, 24 క్యారెట్లు రూ.56,620గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.55,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.50,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,580గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 50,900 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 55,530 రూపాయలుగా నమోదైంది. అదే విధంగా వెండి కూడా శనివారం రూ.1000 తగ్గింది. కొత్త ధరలతో ప్రస్తుతం కిలో వెండి హైదరాబాద్‌లో 73,500 రూపాయలుగా నమోదైంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, కేరళ, బెంగళూరు తదితర నగరాల్లోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కిలో వెండి 71వేల రూపాయలుగా నమోదైంది.

## ఫిన్‌టెక్ 'యాంట్'కు దూరం అవుతున్న జాక్‌మా



**చైనా, జనవరి 7:** బిలియనీర్ జాక్ మా ఇకపై చైనీస్ ఫిన్‌టెక్ దిగ్గజం యాంట్‌ను నియంత్రించలేరు. ఆయన తన ఓటింగ్ హక్కులను వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రూప్ శనివారం తెలిపింది. 2020 చివరలో యాంట్ 37 బిలియన్ల ఐపిఒని తీసుకురావడానికి ఇష్టపడలేదు. 'జాక్ మా స్థాపించిన యాంట్ నుంచి జాక్ మా నిష్క్రమణ, పెద్ద ప్రైవేట్ పెట్టుబడిదారుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. చైనా నాయకత్వం దృఢ సంకల్పాన్ని చూపిస్తుంది. ఈ ధోరణి చైనీస్ ఆర్థిక వ్యవస్థ అత్యంత ఉత్పాదక భాగాల కోతను కొనసాగిస్తుంది' అని ఓరియంట్ కేపిటల్ రీసెర్చ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆండ్రీ కొల్లియ్ తెలిపారు. యాంట్ ఆర్థిక వ్యవస్థకు తక్కువ ప్రమాదం కలిగించిందన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధాన డ్రైవర్లలో ఒకటైన చిన్న వ్యాపారాల కోసం రుణాలను ఏర్పాటు చేయడంలో ప్రభావవంతంగా ఉందని అన్నారు. అతను ఇకపై నియంత్రణలో ఉన్న వాటాదారు కానట్లయితే ఐపిఒకి మార్గం సుగమం చేస్తుంది అని బీజింగ్‌లోని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ సంస్థ బిడిఎ చైర్మన్ డంకన్ క్లార్క్ అన్నారు.

## మైక్రోఫైనాన్స్‌పైనే ప్రధాన దృష్టి: అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, జనవరి 7:** వీధి వ్యాపారుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తీసుకొచ్చిన 'సూక్ష్మ రుణ పథకం'పై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించినట్లు కేంద్ర ఐటి, టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రధానంగా 2023లో వీధి వ్యాపారులకు డిజిటల్ టెక్నాలజీ ద్వారా రూ.3000-5000 మధ్య సూక్ష్మ రుణాలను అందించడంపై ప్రణాళిక ఉన్నట్లు ఆయన అన్నారు. డిజిటల్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడిని డిజిటల్‌గా కనెక్ట్ చేయడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 4జి, 5జి సేవలను తీసుకురావడానికి ప్రభుత్వం సుమారు 52వేల కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. ప్రస్తుతం ఎలాక్ట్రానిక్ చిప్‌ల కొరత కొంత మేరకు తగ్గినప్పటికీ భవిష్యత్తు అవసరాలు, ఎగుమతుల దృష్ట్యా త్వరలో దేశంలో ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పిఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకం జూన్ 2020లో మైక్రో-క్రెడిట్ సదుపాయంగా ప్రారంభించారు. కరోనా మహమ్మారి కాలంలో వీధి వ్యాపారులకు ఏర్పడిన నష్టాలను పూడ్చడానికి వారికి ప్రోత్సహకాలను అందించే లక్ష్యంగా ఇది ఏర్పడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.